తెలుగు జాతీయ దినపత్రిక
# వార్త
WWW.VAARTHA.COM epaper.vaartha.com
24-11-2022 గురువారం సంపుటి : 28 సంచిక : 294, పేజీలు : 10+4 వెల : 6.50
ఖమ్మం : fb.com/vaartha
PUBLISHED FROM KHAMMAM, HYDERABAD, VIJAYAWADA, VISAKHAPATNAM, RAJAHMUNDRY, KADAPA, NIZAMABAD, ONGOLE, WARANGAL, TIRUPATHI, ANANTAPUR, KURNOOL, KARIMNAGAR, MAHABUBNAGAR, NELLORE, NALGONDA, GUNTUR, TADEPALLIGUDEM,SRIKAKULAM

ఇతర రాష్ట్రాలు, ప్రపంచ దేశాల ముఖ్యమైన పరిణామాలు
సామాజిక, ఆర్థిక, రాజకీయ పుస్తక సమీక్షలు
ప్రతి ఆదివారం 'వార్త' మెయిన్‌లో ఒక పూర్తి పేజీ

ప్రధానికి తలూపేవారే

# ఎన్నికల చీఫ్‌లా?



## ఫిర్యాదులు వస్తే ప్రధానిపై చర్యలు తీసుకోగలరా?

**ఇసి స్వతంత్ర వ్యవస్థగా ఉన్నదా?**

**శేషన్ తరహా సిఇసిలు అవసరం**

**గోయల్‌ను ఇసిగా నియమించడంలో ఆంతర్యం ఏమిటి?.. నియామక ఫైళ్లు సమర్పించండి**

**కొరడా ఝుళిపించిన 'సుప్రీం'**

**న్యూఢిల్లీ, నవంబరు 23:** భారత ఎన్నికల సంఘంలో కమిషనర్ల నియామకాలకుసంబంధించి అనుసరించిన విధానాలపై సుప్రీంకోర్టు తీవ్ర అసహనం వ్యక్తంచేసింది. అంతేకాకుండా ఈనెల 19వ తేదీ అరుణ్‌గోయల్‌ను కేంద్ర ఎన్నికల కమిషనర్‌గా నియామకం చేసిన సందర్భానికి సంబంధించిన ఫైళ్లు మొత్తం ≫7

# జగ్గుస్వామి, తుషార్‌ల అరెస్టుకు ప్రత్యేక బృందాలు

## మరో ఇద్దరికి సిట్ తాఖీదులు

## ఫాంహౌస్ కుట్ర కేసులో కీలక పరిణామాలు

**బిజెపి నాయకుడు సంతోష్‌కు మళ్లీ నోటీసులు ఇవ్వాలని హైకోర్టు ఆదేశం**

**హైదరాబాద్, నవంబర్ 23, ప్రభాతవార్త:** రాష్ట్రంలో రాజకీయంగా దుమారం రేపిన ఫాం హౌస్ కుట్ర కేసుకు సంబంధించి సిట్ విచారణలో బుధవారం మరిన్ని కీలక పరిణామాలు చోటుచేసుకున్నాయి. ఈ కేసులో సిట్ నుంచి తాఖీదులు అందుకున్న బిజెపి జాతీయ నాయకుడు బిఎల్ సంతోష్ విచారణకు రానందున ఆయన అరెస్టుపై వున్న స్టేను తొలగించాలని సిట్ అధికారులు హైకోర్టును కోరారు. అయితే ఇందుకు తిరస్కరించిన కోర్టు సంతోష్‌కు మరోసారి ఈ మెయిల్ ద్వారా నోటీసులు పంపాలని, ఇందులో విచారణకు రావాల్సిన తేదీ వివరాలను పొందుపరచాలని ఆదేశించింది, మరో వైపు ఈ కేసులో కొత్తగా మరో ఇద్దరికి సిట్ తాఖీదులు జారీ చేసింది. దీంతో ఈ కేసులో ఇప్పటి వరకు ఆరుగురికి తాఖీదులు అందినట్లయ్యింది. ఇంకో వైపు ఈ కేసులో అరెస్టయిన రామచంద్ర భారతి, సింహయాజులు, నందకుమార్‌లను వారం ≫7

# ₹8.80 కోట్లు స్వాధీనం

## మంత్రి మల్లారెడ్డి సంస్థల్లో భారీగా అక్రమాలు కనుగొన్న ఐటి అధికారులు



**నా కుమారుడిని సిఆర్‌పిఎఫ్ దళాలతో**

### రాత్రంతా కొట్టించారు

-మంత్రి మల్లారెడ్డి

**హైదరాబాద్ (కంటోన్మెంట్), నవంబర్ 23 ప్రభాతవార్త:** నీతి నిజాయితీతో కష్టపడి సంపాదించుకున్న తమ అస్థులపై ఐటీదాడులు నిర్వహించడం సరైందికాదని, రాజకీయ కక్షసాధింపులతో ≫2

**రెండో రోజున విస్తృతంగా సోదాలు, నేడు కూడా కొనసాగింపు**

**మర్రి రాజశేఖర్‌రెడ్డి ఇంట్లో రూ.2 కోట్లు లభ్యం, బ్యాంకుల్లో లాకర్ల తనిఖీలు**

టర్కీ టూర్‌లో ఉన్న రాజశేఖర్‌రెడ్డి.. నేడు హైదరాబాద్ రాక

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్,నవంబర్23:** తెలంగాణ రాష్ట్ర మంత్రి చామకూర మల్లారెడ్డి, ఆయన బంధువుల ఇళ్లు, కార్యాలయాల్లో రెండు రోజులుగా కొనసాగుతున్న ఐటీ దాడులకు సంబంధించి అధికారులు కీలక వివరాలు వెల్లడించారు. ఇప్పటి వరకు మొత్తం రూ.8.80 కోట్లు స్వాధీనం చేసుకున్నట్లు చెప్పారు. మంగళవారం జరిపిన సోదాల్లో రూ. 4.80 కోట్లు స్వాధీనం చేసుకున్నామని తెలిపారు. కాగా దొరికిన మొత్తంలో త్రిశూల్‌రెడ్డి ఇంట్లో రూ.2.80 కోట్లు,మర్రి రాజశేఖర్‌రెడ్డి ఇంట్లో రూ.2 కోట్లు,మల్లారెడ్డి బావమరిది కొడుకు సంతోష్‌రెడ్డి ఇంట్లో రూ.4 కోట్లు స్వాధీనం చేసుకున్నట్లు వివరించారు. కాగా, బుధవారం మల్లారెడ్డి కోడలు,కూతురిని అధికారులు బ్యాంక్‌కు తీసుకెళ్లారు.బాలానగర్ క్రాంతి బ్యాంక్‌లో లాకర్‌ను అధికారులు ఓపెన్ చేయించారు. హైదరాబాద్ రీజియన్ పరిధిలోని ఐటీ అధికారులతో పాటు ఒడిశా, కర్ణాటక నుంచి ≫2



స్వాధీనం చేసుకున్న కోట్లు



మల్లారెడ్డి ఇంటి వద్ద ఎమ్మెల్యే వివేకానంద్, ఎమ్మెల్సీ శంభీపూర్ రాజు

## రేపు నడ్డా సమక్షంలో బిజెపిలోకి మర్రి

**హైదరాబాద్, నవంబరు 23 ప్రభాతవార్త:** తెలంగాణ బిజెపి నేతలు గురువారం ఢిల్లీకి వెళ్లనున్నారు. బిజెపి రాష్ట్ర అధ్యక్షులు బండి సంజయ్ కుమార్, జాతీయ ఉపాధ్యక్షురాలు డికె అరుణ, కార్యవర్గ సభ్యులు వివేక్ వెంకటస్వామి, ఎమ్మెల్యే ఈటల రాజేందర్‌లు ఢిల్లీకి వెళ్లనున్నారు. వీరితో పాటు కాంగ్రెస్ పార్టీకి రాజీనామా చేసిన మర్రిశశిధర్‌రెడ్డి సైతం వెళ్లనున్నారు. ఈనెల 25న బిజెపి జాతీయ అధ్యక్షులు జెపి నడ్డా సమక్షంలో మర్రి శశిధర్‌రెడ్డి బిజెపిలో చేరనున్నారు. అంతేకాకుండా బిజెపి నేషనల్ ఆర్గనైజింగ్‌సెక్రటరీ బిఎల్ సంతోష్‌కు సిట్ నోటీసులు,తాజా రాజకీయ పరిస్థితులపై చర్చించే అవకాశం ఉంది.

## రామచంద్ర భారతిపై మరో కేసు నమోదు

**హైదరాబాద్, నవంబర్ 23, ప్రభాతవార్త:** టిఆర్‌ఎస్ ఎంఎల్‌ఎలను ప్రలోభ పెట్టేందుకు యత్నించిన ఘటనలో అడ్డంగా దొరికిపోయి చంచల్‌గూడా జైల్లో రిమాండు ఖై దీగా వున్న రామచంద్ర భారతి అలియాస్ సతీష్ శర్మపై తాజాగా బంజారాహిల్స్ పోలీసు స్టేషన్‌లో మరో కేసు నమోదయ్యింది. తప్పుడు పేరుతో పాటు తప్పుడు చిరు నామాతో పాస్‌పోర్టు కలిగి వున్నందుకు సిట్ బృందంలో సభ్యుడుగా వున్న రాజేంద్రనగర్ ఎసిపి గంగాధర్ ఇచ్చిన ఫిర్యాదు మేరకు రామచంద్ర భారతిపై కేసు నమోదయ్యింది. ఎంఎల్‌ఎలను ప్రలోభ పెట్టేందుకు యత్నించిన ఘటనలో మొయినాబాద్ పోలీసు స్టేషన్‌లో రామచంద్ర భారతి సహా సింహయాజులు, నందకుమార్‌లపై ≫2

# రేంజర్‌కు కన్నీటి వీడ్కోలు

**తండోపతండాలుగా తరలివచ్చిన ప్రజలు, ప్రజాప్రతినిధులు**

**ప్రభుత్వ లాంఛనాలతో శ్రీనివాసరావు అంత్యక్రియలు**

**అంతిమ యాత్రలో పాడె మోసిన మంత్రులు పువ్వాడ, ఇంద్రకరణ్**

**నిందితులను అరెస్టు చేసిన పోలీసులు**



బుధవారం ఈర్లపూడిలో రేంజర్ శ్రీనివాసరావు అంతిమయాత్రలో పాడె మోస్తున్న మంత్రులు ఇంద్రకరణ్, పువ్వాడ


**రఘునాథపాలెం / కొత్తగూడెం క్రైం, ప్రభాతవార్త :** గుత్తికోయల దాడిలో మరణించిన ఎఫ్‌ఆర్‌వో శ్రీనివాసరావు అంత్యక్రియలు అధికారిక లాంఛనాలతో బుధవారం పూర్తయ్యాయి. శ్రీనివాసరావు స్వగ్రామమైన రఘునాథపాలెం మండలం ఈర్లపుడిలో అంత్యక్రియలు నిర్వహించారు. ప్రజలు, ప్రజాప్రతినిధులు వేలాది మంది అంతిమ యాత్రలో పాల్గొని కన్నీటి విడ్కోలు పలికారు.సీఎం కేసీఆర్ ఆదేశాల మేరకు అంత్యక్రియల కార్యక్రమానికి మంత్రులు పువ్వాడ అజయ్ కుమార్, ఇంద్రకరణ్‌రెడ్డిలు హాజరై శ్రీనివాసరావు భౌతిక కాయానికి నివాళులు అర్పించడంతో పాటు అంతిమ యాత్రలో పాడె పట్టారు.బాధిత కుటుంబానికి ప్రభుత్వం అన్ని విధాలుగా అండగా ఉంటుందని వారు భరోసా ఇచ్చారు.అదలా ఉండగా ఎఫ్ఆర్‌వో శ్రీనివాసరావు హత్యను ప్రభుత్వం సీరియస్‌గా పరిగణిస్తుందని మంత్రులు స్పష్టం చేశారు.ఓ వైపు చెట్లను నరుకుతు అడ్డుకున్న అధికారులనుకూడా నరుకుతామంటే ప్రభుత్వం చూస్తూ ఊరుకోదని హెచ్చరించారు. పోడు భూముల సమస్య పరిష్కారానికి ≫2



## వాల్‌మార్ట్‌లో మేనేజర్ కాల్పులు

**14 మంది మృతి.. అమెరికాలో మరో దారుణం**

**వాషింగ్టన్, నవంబరు 23:** అగ్రరాజ్యం అమెరికాలో గన్‌కల్చర్ దడపుట్టిస్తోంది. తాజాగా అమెరికాలోని వర్జీనియాలోని చీసాపీక్‌లో కాల్పులు కలకలం రేపాయి. వాల్‌మార్ట్ స్టోర్‌లో పనిచేస్తున్న మేనేజర్ తోటి ఉద్యోగులపై కాల్పులతో ≫2






నారాయణ ఆసుపత్రి వద్ద కేంద్రబలగాల బందోబస్తు



చికిత్స పొందుతున్న మల్లారెడ్డి కుమారుడు మహేందర్‌రెడ్డి

# 8.80 కోట్లు స్వాధీనం

≫ దాదాపు 400 మంది అధికారులు 65 బృందాలుగా విడిపోయి ఈ సోదాల్లో పాల్గొన్నారు. కొన్ని చోట్ల సోదాలు ముగిశాయి. మరికొన్ని చోట్ల ఈ రాత్రికి ముగియనుండగా,ఇంకొన్ని చోట్ల గురువారం కూడా తనిఖీలు కొనసాగే అవకాశం ఉందని తెలుస్తోంది. ఈ సందర్భంగా ఐటీ అధికారులు మాట్లాడుతూ... మల్లారెడ్డి విద్యా సంస్థల్లో భారీగా అక్రమాలు జరిగినట్లు ప్రాథమికంగా గుర్తించామన్నారు. ప్రభుత్వ రాయితీలతో సొసైటి కింద నడుస్తున్న మల్లారెడ్డి విద్యా సంస్థల్లో నిర్దేశించిన ఫీజు కంటే ఎక్కువ మొత్తాన్ని వసూలు చేసినట్లు గుర్తించినట్లు చెప్పారు. అదనంగా వసూలు చేసిన మొత్తాలను నగదు రూపంలో తీసుకున్నట్లు ఆధారాలు సేకరించినట్లు ఐటీ వర్గాలు తెలిపాయి. అనధికారికంగా, లెక్కల్లో చూపకుండా నగదు రూపంలో వసూలు చేసిన మొత్తాలను స్థిరాస్థి వ్యాపారంలో పెట్టుబడులు పెట్టడంతో పాటు మల్లారెడ్డి-నారాయణ ఆసుపత్రి కోసం వెచ్చిస్తున్నట్లు ఆధారాలు సేకరించామన్నారు. స్థిరాస్తులను కూడా వాస్తవ విలువకు తక్కువగా చూపించారని అన్నారు. మంత్రి వియ్యంకుడు వర్ధమాన్ కాలేజీలో డైరెక్టర్‌గా ఉండటంతో అక్కడ కూడా సోదాలు చేసినట్లు తెలిపారు. మంత్రి మల్లారెడ్డికి సంబంధించిన ఆస్తులపై ఆదాయ పన్ను (ఐటీ) శాఖ అధికారులు సోదాలు నిర్వహిస్తున్నట్లు,మల్లారెడ్డితో పాటు ఆయన కుటుంబ సభ్యులు ఇళ్లు, సంస్థలపై మెరుపుదాడులు చేశారు.మల్లారెడ్డి కుమారులు మహేందర్‌రెడ్డి, భద్రారెడ్డి,అల్లుడు మర్రి రాజశేఖర్‌రెడ్డితో పాటు సోదరులు,బంధువులు,సన్నిహితుల నివాసాల్లో ఏకకాలంలో సోదాలు నిర్వహించారు. ఏకంగా 50 బృందాలుగా విడిపోయి మల్లారెడ్డికి చెందిన 14 విద్యాసంస్థల్లో మంగళవారం తెల్లవారుజాము నుంచే తనిఖీలు చేపట్టారు. ఇంజనీరింగ్,మెడికల్ కాలేజీల బ్యాంకు లావాదేవీలను పరిశీలించారు. మల్లారెడ్డి ఇంట్లో 40 గంటలకు పైగా ఐటీ తనిఖీలు కొనసాగాయి. గురువారం ఉదయం వరకు కూడా దాడులు కొనసాగే అవకాశం ఉంది. కాగా,మల్లారెడ్డికి 38 ఇంజనీరింగ్ కాలేజీలు, నాలుగు మెడికల్ కాలేజీలు,యూనివర్సిటీతో పాటు పెద్ద ఎత్తున ఆస్తులు ఉన్న నేపథ్యంలో..వాటి కొనుగోలుకు సంబంధించిన వివరాలపై ఐటీ అధికారులు ఆరా తీస్తున్నట్లు తెలుస్తోంది,ప్రధానంగా మల్లారెడ్డి, ఆయన కుటుంబ సభ్యులు,బంధువులు గత మూడేళ్లలో కొనుగోలు చేసిన భూములు, ఆస్తులు,వాటికి డబ్బును ఎక్కడెక్కడి నుంచి చెల్లించారు? అన్న విషయాలను పరిశీలిస్తున్నట్లు సమాచారం. దేవరయంజాల్, శామీర్‌పేట, జవహర్‌నగర్, మేడ్చల్, ఘట్‌కేసర్,కీసరలో మల్లారెడ్డి కుటుంబానికి లెక్కకు మించిన ఆస్తులు ఉన్నట్లు చెబుతుంటారు. ఇక మల్లారెడ్డి మెడికల్ కాలేజీల్లో సీట్ల కేటాయింపులోనూ అవకతవకలు చోటు చేసుకున్నట్లు,చాలా సీట్లను ప్రైవేటు వ్యక్తులను అమ్ముకున్నట్లు ఆరోపణలు ఉన్నాయి. ఈ నేపథ్యంలో మెడికల్ కాలేజీల బ్యాంకు లావాదేవీలను ఐటీ అధికారులు పరిశీలిస్తున్నట్లు తెలుస్తోంది.

తన ఆస్తులపై జరుగుతున్న ఐటీ దాడులపై మంత్రి మల్లారెడ్డి స్పందించారు. తమపై కేంద్ర ప్రభుత్వం కక్ష పూరితంగా దాడులు చేయిస్తోందని ఆరోపించారు. హవాలా,బ్లాక్ మనీ దందాలు చేయడం లేదని, న్యాయబద్ధంగా కాలేజీలు నడుపుతున్నామని తెలిపారు. సూరారంలోని మల్లారెడ్డి నారాయణ ఆసుపత్రికి తమ సమీప బంధువు ప్రవీణ్‌రెడ్డిని తీసుకుని ఆయన వెళ్లారు. ఈ సందర్భంగా మల్లారెడ్డి మీడియాతో మాట్లాడారు. ఆసుపత్రుల్లో ఉచితంగా చికిత్స అందిస్తూ సేవా కార్యక్రమాలు చేపడుతున్నామని వివరించారు. మా కుటుంబంపై బీభత్సం చేస్తున్నారని, రాజకీయ కక్షతో దాడులు చేస్తూ దుర్మార్గంగా వ్యవహరిస్తున్నారని, నా కుమారుడు ఇప్పటికే భయంతో వణికిపోతున్నారన్నారు. తన ఆస్తులు,వ్యాపారాలకు సంబంధించిన అన్ని లెక్కలు,ధృవపత్రాలు సరిగ్గానే ఉన్నాయని ఆయన తెలిపారు. కాలేజీలు,ఆసుపత్రులు,ఆస్తుల వివరాలను ఐటీ అధికారులకు తెలియజేశామన్నారు. అన్ని అనుమతులతోనే ఆసుపత్రులు,కాలేజీలు నిర్వహిస్తున్నట్లు చెప్పారు. వాటి ఆస్తుల వివరాలను అధికారులకు అందజేశామని, వారికి సహకరిస్తున్నామని అన్నారు. ఐటీ దాడుల వల్ల తనకు గానీ,తన కుమారులకు ఎలాంటి ఇబ్బంది లేదన్నారు. అధికారులు ఇంకా సోదాలు నిర్వహిస్తున్నారని, గురువారం ఉదయానికల్లా సోదాలు ముగిసే అవకాశం ఉందని మంత్రి మల్లారెడ్డి తెలిపారు.

**మల్లారెడ్డి ఇంట్లో పనిచేసే మహిళకు ఫిట్స్**

మరో వైపు మంత్రి మల్లారెడ్డి ఇంట్లో పనిచేసే మహిళకు ఫిట్స్ రావడంతో వెంటనే స్పందించిన ఐటీ అధికారులు హుటాహుటిన ఆసుపత్రికి తరలించారు. మరోవైపు మంత్రి పెద్దకుమారుడు మహేందర్‌రెడ్డి ఛాతీ నొప్పితో అస్వస్థతకు గురయ్యారు. సూరారంలోని ఆసుపత్రికి తరలించారు. విషయం తెలుసుకున్న మంత్రి ఆసుపత్రికి చేరుకుని వైద్యులతో మాట్లాడారు. నా కుమారుడిని సిఆర్‌పిఎఫ్ దళాలతో రాత్రంతా కొట్టించారని, అందుకు ఛాతీలో నొప్పి వచ్చినట్లు మంత్రి పేర్కొన్నారు. ఈ నేపథ్యంలో మల్లారెడ్డి ఇంటికి పలువురు నేతలు కార్యకర్తలు తరలివచ్చి పరామర్శించారు. మంత్రికి చెందిన సంస్థలు,ఇళ్లపై ఐటీ దాడులను నిరసిస్తూ కీసరలో టిఆర్ఎస్ కార్యకర్తలు ఆందోళన చేపట్టారు.

**నేడు నగరానికి చేరుకోనున్న మర్రి రాజశేఖర్‌రెడ్డి**

మరోవైపు మంత్రి మల్లారెడ్డి అల్లుడు,టిఆర్ఎస్ నేత మర్రి రాజశేఖర్‌రెడ్డి గురువారం హైదరాబాద్ చేరుకోనున్నారు. గత నాలుగు రోజులుగా తుర్కియేలో ఉన్న ఆయన గురువారం నగరానికి రానున్నట్లు టిఆర్ఎస్ వర్గాలు తెలిపాయి. మల్లారెడ్డితో పాటు ఆయన అల్లుడు ఇంట్లోనూ ఐటీ అధికారులు సోదాలు నిర్వహించారు. ఈ నేపథ్యంలోనే రాజశేఖర్‌రెడ్డి హైదరాబాద్‌కు తిరిగి రానున్నారు. మర్రి రాజశేఖర్‌రెడ్డి కుమార్తె శ్రేయను బాలానగర్‌లోని క్రాంతి బ్యాంకుకు తీసుకెళ్లారు. ఆ బ్యాంకులోని లాకర్లను ఐటీ శాఖ అధికారులు ఆమెతో ఓపెన్ చేయించారని సమాచారం, ఈ లాకర్‌లోనే మరో 8 బ్యాంకులకు చెందిన ఆర్థిక లావాదేవీల వివరాలు,12 బ్యాంకు లాకర్లను ఐటీ అధికారులు గుర్తించినట్లు తెలుస్తోంది.

SINGAM KUIL RED WEDNESDAY
DrawDate on:23/11/22

DAY - SINGAM SERIES Dr No:162
1st Prize Rs.100000/- 248735
2nd Prize Rs.7000/- 88662
3rd Prize Rs.3500/-
13189 17855 19327 35709 36190
73000 73266 78592 88477 92311
4th Prize Rs.200/-
0256 0357 2275 2383 3258 3271 4461
6285 6828 7803
5th Prize Rs.100/-
0147 0312 1615 1898 3283 4981 5104
6133 9481 9889
6th Prize Rs.50/-
0014 0701 2154 3402 5025 6539 8817
0044 0834 2170 3410 5111 6617 9052
0065 0862 2202 3463 5161 6635 9064
0082 0964 2302 3484 5226 6830 9206
0129 0984 2404 3492 5249 6935 9587
0219 0997 2512 3533 5383 6979 9648
0331 1071 2518 3585 5385 7320 9781
0374 1128 2667 3689 5417 7360 9847
0389 1318 2820 3690 5439 7385 9967
0433 1355 2845 3758 5615 7724 9971
0478 1367 2881 3927 5905 7824
0568 1368 2915 4260 5973 7868
0577 1446 2947 4809 6251 8217
0641 1799 2964 4970 6325 8263
0677 1936 3100 4986 6467 8457

DAY - KUIL SERIES Dr No:162
1st Prize Rs.100000/- 546589
2nd Prize Rs.7000/- 49191
3rd Prize Rs.3500/-
25584 26534 42348 53307 63138
69277 72747 80069 86133 98888
4th Prize Rs.200/-
0102 0674 1072 1766 3426 3767 5915
8166 8308 8630
5th Prize Rs.100/-
0750 1371 2147 4074 4126 4594 5129
6720 7045 9940
6th Prize Rs.50/-
0020 1888 4403 5599 6588 8269 9090
0486 2083 4480 5616 6595 8274 9142
0489 2121 4670 5689 6719 8293 9143
0553 2655 4689 5776 7034 8347 9184
0796 2725 4702 5804 7276 8413 9613
0815 2823 4746 6088 7341 8482 9681
1041 3177 4769 6103 7388 8538 9725
1094 3235 4988 6170 7431 8548 9761
1096 3358 5004 6208 7609 8549 9856
1388 3481 5183 6270 7676 8627 9926
1453 3728 5224 6286 7769 8715
1463 3764 5320 6308 7812 8775
1627 3782 5532 6314 7841 8781
1727 3933 5579 6455 7910 8798
1750 4251 5593 6461 8151 8944

ROSA DEER PEARL WEDNESDAY
DrawDate on:23/11/22

DAY - ROSA SERIES Dr No:162
1st Prize Rs.100000/- 827652
2nd Prize Rs.7000/- 29324
3rd Prize Rs.3500/-
12956 13862 16080 22260 26311
46171 51232 66800 76816 88332
4th Prize Rs.200/-
0475 1460 2314 2970 4092 4479 5346
7171 7759 7944
5th Prize Rs.100/-
1816 1969 2444 2568 2697 3191 3766
7959 8551 9329
6th Prize Rs.50/-
0260 1402 3003 4127 5477 6941 8764
0262 1442 3122 4425 5505 7073 9049
0289 1466 3178 4461 5534 7139 9085
0400 1530 3214 4471 5699 7169 9162
0401 1744 3294 4476 5788 7376 9178
0607 1745 3301 4514 5970 7408 9401
0911 1924 3329 4543 6098 7651 9562
0952 1956 3362 4567 6146 7761 9739
0956 2169 3409 4720 6347 7762 9956
0992 2353 3510 4729 6436 7876 9968
1160 2631 3763 5086 6660 7981
1164 2734 3787 5092 6699 8016
1202 2744 3795 5114 6714 8154
1336 2773 3989 5395 6830 8368
1396 2889 4118 5405 6851 8442

DAY - DEER SERIES Dr No:162
1st Prize Rs.100000/- 954673
2nd Prize Rs.7000/- 88526
3rd Prize Rs.3500/-
22481 22659 30963 47458 53612
67246 70089 77269 81167 97980
4th Prize Rs.200/-
0656 1569 2948 5030 6936 7626 7846
9232 9330 9641
5th Prize Rs.100/-
0018 1264 1791 3633 4135 5854 6462
6470 6686 9280
6th Prize Rs.50/-
0010 1945 3487 4513 5798 7517 9037
0023 1997 3542 4654 5894 7551 9045
0057 2028 3559 4682 5932 7832 9090
0343 2165 3589 4954 6127 8017 9391
0389 2265 3606 4966 6201 8033 9625
0716 2693 3710 4999 6204 8070 9631
0790 2724 3852 5201 6344 8156 9893
1121 2848 4051 5231 6601 8423 9897
1153 2882 4103 5246 6725 8512 9904
1221 2898 4104 5525 6830 8692 9906
1540 2928 4127 5528 7172 8713
1581 2931 4235 5584 7192 8770
1642 3100 4303 5616 7273 8823
1754 3111 4401 5708 7399 8937
1930 3148 4479 5763 7472 9006

THANGAM VAIRAM FORTUNE WEDNESDAY
DrawDate on:23/11/22

DAY - THANGAM SERIES Dr No:162
1st Prize Rs.100000/- 147896
2nd Prize Rs.7000/- 57393
3rd Prize Rs.3500/-
09036 11745 16107 19675 29271
38517 41744 44482 73987 82239
4th Prize Rs.200/-
0279 0701 1420 2582 2608 4809 6734
6941 6978 9105
5th Prize Rs.100/-
0557 1262 1619 1685 2173 2200 3406
3508 7468 8147
6th Prize Rs.50/-
0051 1840 3342 5034 6265 7713 8976
0330 1874 3574 5047 6704 7737 9192
0411 2047 3610 5136 6709 7773 9200
0514 2165 3691 5204 6837 7961 9343
0561 2285 3885 5270 6864 7993 9390
0762 2363 3938 5322 6930 8185 9474
0766 2503 4003 5527 6991 8189 9611
1109 2640 4048 5585 7201 8490 9759
1224 2770 4197 5741 7220 8674 9809
1284 2842 4237 5752 7233 8759 9878
1342 2959 4339 5777 7362 8779
1416 2999 4524 5985 7413 8790
1584 3042 4651 5995 7487 8794
1654 3077 4862 6056 7526 8803
1758 3139 4886 6227 7706 8960

DAY - VAIRAM SERIES Dr No:21
1st Prize Rs.50000/- 876724
2nd Prize Rs.7000/- 53446
3rd Prize Rs.3500/-
05416 20220 23032 35092 44252
58537 58956 74470 79690 91111
4th Prize Rs.200/-
0083 1915 2272 4927 5615 6634 6932
7883 8163 9596
5th Prize Rs.100/-
1832 2857 4496 4838 6873 7602 7890
7944 8263 9800
6th Prize Rs.50/-
0049 1694 2822 5000 6478 7357 8621
0147 1702 2871 5066 6498 7423 8727
0193 1790 2912 5123 6518 7477 8913
0520 2018 3081 5234 6591 7540 8926
0552 2044 3351 5338 6675 7562 9345
0639 2046 3614 5372 6691 7740 9439
0763 2068 4053 5574 6860 7852 9464
0816 2290 4253 5608 6950 7927 9497
0948 2436 4422 5763 6995 8011 9626
0988 2453 4424 5797 7071 8160 9663
1033 2490 4575 6068 7116 8168
1339 2548 4576 6194 7192 8227
1358 2663 4644 6199 7243 8306
1486 2716 4818 6249 7259 8526
1495 2766 4949 6258 7288 8569

NALLANERAM MANI FORTUNE WEDNESDAY
DrawDate on:23/11/22

DAY - NALLANERAM SERIES Dr No:162
1st Prize Rs.50000/- 268147
2nd Prize Rs.7000/- 64409
3rd Prize Rs.3500/-
00263 01701 07264 09187 11414
34424 41885 80614 82035 85109
4th Prize Rs.200/-
1049 1087 1386 2248 6361 7511 8830
9179 9629 9653
5th Prize Rs.100/-
0024 0806 2385 4079 6446 6584 8159
8370 8657 8944
6th Prize Rs.50/-
0195 1531 2895 4295 6146 7477 9266
0204 1641 2896 4405 6206 7510 9310
0305 1677 2912 4453 6411 7603 9336
0387 1764 3025 4898 6468 7664 9355
0447 1811 3131 5071 6554 7794 9381
0486 1971 3303 5185 6723 8028 9520
0491 2096 3643 5215 6862 8058 9526
0531 2107 3749 5233 6904 8088 9532
0818 2209 3950 5499 6920 8168 9778
0869 2381 3979 5507 6989 8324 9821
1029 2394 4061 5728 6990 8399
1124 2497 4089 5736 7021 8543
1127 2570 4157 5752 7066 8820
1137 2693 4237 5988 7384 8867
1340 2892 4288 6056 7446 8979

DAY - MANI SERIES Dr No:21
1st Prize Rs.50000/- 645729
2nd Prize Rs.7000/- 97442
3rd Prize Rs.3500/-
03323 07587 24253 37316 40476
56912 59591 72932 77817 96515
4th Prize Rs.200/-
0047 1496 2066 3041 3073 4357 4857
6447 7623 7926
5th Prize Rs.100/-
0142 2597 2865 3743 4132 6120 7769
8918 8922 9454
6th Prize Rs.50/-
0123 1368 2857 4080 5271 6526 8596
0273 1637 2859 4220 5295 6748 8734
0294 1685 2953 4291 5477 7108 8930
0295 1758 3057 4335 5605 7179 8933
0341 1782 3089 4627 5754 7188 9337
0345 1790 3268 4700 5928 7292 9409
0368 1839 3314 4726 6044 7413 9592
0445 2119 3462 4781 6076 7431 9682
0684 2326 3480 4863 6087 7482 9826
0802 2413 3665 4951 6215 7650 9854
1006 2453 3706 4993 6235 7833
1018 2502 3831 5060 6293 7915
1160 2548 3840 5141 6352 8061
1199 2612 3953 5164 6380 8064
1286 2810 4062 5207 6411 8553

KUMARAN VISHNU STAR WEDNESDAY
DrawDate on:23/11/22

DAY - KUMARAN SERIES Dr No:162
1st Prize Rs.50000/- 524136
2nd Prize Rs.7000/- 34875
3rd Prize Rs.3500/-
00669 09514 16658 23433 40724
69174 74104 85885 90664 93473
4th Prize Rs.200/-
1163 3413 3563 5162 7040 7548 7995
9465 9543 9854
5th Prize Rs.100/-
0031 1353 1707 2989 3194 3229 4807
6281 8468 9105
6th Prize Rs.50/-
0032 1762 3256 4867 5852 7234 9220
0058 1837 3259 4968 5948 7336 9254
0206 1931 3268 5012 6048 7377 9317
0315 2029 3343 5195 6065 7620 9336
0325 2101 3411 5328 6184 7671 9669
0525 2503 3494 5394 6229 7919 9679
0559 2506 3505 5401 6240 7940 9700
0651 2547 3698 5413 6311 8034 9786
0846 2560 4134 5439 6314 8078 9842
1062 2868 4187 5459 6326 8448 9850
1076 2906 4632 5462 6484 8461
1197 2975 4647 5473 6682 8528
1245 3013 4692 5706 7056 8766
1412 3027 4699 5762 7068 9160
1623 3200 4822 5835 7229 9164

DAY - VISHNU SERIES Dr No:162
1st Prize Rs.50000/- 635547
2nd Prize Rs.7000/- 53392
3rd Prize Rs.3500/-
00222 08916 16543 17673 21109
36044 44543 65971 73365 95497
4th Prize Rs.200/-
0001 1633 2898 3170 3282 3824 6055
8172 8841 9144
5th Prize Rs.100/-
1425 2762 3196 3258 3493 4681 7209
8630 9432 9548
6th Prize Rs.50/-
0012 1801 2705 4539 6302 7368 9501
0561 1829 2895 4659 6412 7432 9539
0670 1834 2967 4951 6471 7463 9622
0697 1900 2974 5149 6480 7700 9791
0808 1924 2987 5249 6531 7825 9796
0948 2004 3075 5263 6581 7932 9801
1149 2006 3100 5366 6601 8107 9806
1153 2149 3270 5405 6629 8369 9843
1172 2222 3835 5597 6901 8429 9861
1445 2246 3913 5845 6989 8567 9909
1492 2259 3954 5855 6994 8710
1610 2353 4037 5895 7014 8936
1624 2450 4087 5943 7028 9222
1684 2667 4489 5947 7035 9362
1727 2669 4537 6224 7307 9376

SWARNALAXMI LION EMERALD WEDNESDAY
DrawDate on:23/11/22

SWARNALAXMI SERIES Dr No:162
1st Prize Rs.50000/- 187536
2nd Prize Rs.7000/- 76259
3rd Prize Rs.3500/-
19360 21202 32549 32948 43787
54302 65407 76894 87113 98249
4th Prize Rs.200/-
0504 1832 2798 2881 4108 5706 6934
7809 7999 9424
5th Prize Rs.100/-
0195 0237 0853 1222 1531 1881 3751
6896 7151 7798
6th Prize Rs.50/-
0083 1024 2780 4048 5431 7778 8912
0108 1156 2813 4122 5513 7847 8924
0191 1267 2951 4230 5547 8013 9074
0247 1470 2965 4382 5698 8051 9100
0344 1523 3073 4459 5760 8057 9108
0370 2019 3142 4461 6191 8094 9155
0442 2021 3300 4548 6348 8141 9279
0666 2164 3401 4610 6449 8216 9303
0672 2260 3455 4685 6566 8239 9668
0739 2339 3593 4689 6607 8265 9901
0767 2417 3624 4910 6744 8463
0841 2585 3739 5003 7046 8560
0869 2588 3757 5200 7533 8584
0918 2613 3878 5214 7596 8636
0930 2701 4016 5276 7636 8885

DAY - LION SERIES Dr No:21
1st Prize Rs.50000/- 153128
2nd Prize Rs.7000/- 29746
3rd Prize Rs.3500/-
18573 29314 31627 42258 53462
64954 75212 75368 86906 97572
4th Prize Rs.200/-
1246 1498 2090 3586 3887 5383 6439
7638 8230 9733
5th Prize Rs.100/-
0356 1811 1852 2630 4189 4332 5021
5820 7087 9980
6th Prize Rs.50/-
0090 1931 3104 4501 5798 7988 8963
0106 1940 3204 4566 6308 8109 9155
0130 1944 3255 4574 6657 8140 9161
0386 2011 3401 4589 6717 8156 9389
0402 2118 3526 4742 6744 8383 9477
0454 2120 3530 4833 6792 8406 9642
0721 2255 3675 4963 6839 8427 9723
0833 2295 3718 4990 6866 8458 9786
0937 2357 3769 4998 6929 8506 9918
1261 2383 3895 5373 7079 8528 9943
1447 2410 3920 5509 7307 8574
1488 2435 4188 5541 7657 8752
1734 2699 4277 5544 7682 8793
1848 2880 4286 5693 7705 8816
1907 3045 4395 5740 7717 8912

# వాల్‌మార్ట్‌లో మేనేజర్ కాల్పులు

≫ తెగబడ్డాడు. ఈ కాల్పుల్లో 14 మంది చనిపోయినట్లు తెలుస్తోంది. ఈ ఘటనలో పలువురు మృతిచెందగా, పదుల సంఖ్యలో గాయపడ్డారు. కాల్పుల అనంతరం అతను కూడా కాల్చుకుని ఆత్మహత్య చేసుకున్నాడని పోలీసులు తెలిపారు. సమాచారం అందుకున్న పోలీసులు హుటాహుటీనా ఘటనా స్థలానికి చేరుకున్నారు. సామ్ సర్కిల్‌లోని వాల్‌మార్ట్ దగ్గర భయానక పరిస్థితులు నెలకొన్నాయి. కాల్పులు ఘటన జరిగిన సమయంలో వాల్‌మార్ట్ తెరిచే ఉందని యుఎస్ పోలీసులు తెలిపారు. చీస్‌పీక్ ప్రాంతంలో ఈ ఘటన జరిగినట్లు తెలిపారు. వాల్‌మార్ట్ స్టోర్ దగ్గరకు భారీ సంఖ్యలో అంబులెన్స్‌లు, పోలీసులు చేరుకున్నారు. మృతులను గుర్తించే పనిలో నిమగ్నమయ్యారు. మృతుల సంఖ్య పెరిగే అవకాశముందని చీస్ పిక్ పోలీసులు తెలిపారు.

అమెరికా కాలమానం ప్రకారం మంగళవారం రాత్రి స్టోర్ మేనేజర్ బ్రేక్ రూంలోకి వెళ్లి అక్కడున్న వారిపై విచక్షణారహితంగా కాల్పులు జరిపినట్లు పోలీసులు తెలిపారు. దాదాపు 35 నుంచి 40 నిమిషాల పాటు జరిపిన కాల్పుల్లో పలువురు ప్రాణాలు కోల్పోయారన్నారు. అక్కడికి చేరుకునే లోపే నిందితుడు ఆత్మహత్య చేసుకున్నాడని వెల్లడించారు. వాల్‌మార్ట్ స్టోర్‌లో కాల్పులు సమయంలో చాలా మంది వినియోగదారులు అక్కడే ఉన్నారు. బుల్లెట్ల వర్షం కురియడంతో వాళ్లు ప్రాణాలు కాపాడుకోవడానికి పరుగులు తీశారు. అమెరికాలో ఎన్ని చట్టాలు తీసుకొచ్చినప్పటికీ గన్ కల్చర్‌కు అడ్డుకట్టవేయలేకపోతున్నారు. రెండు రోజుల క్రితం నైట్‌క్లబ్‌లో కాల్పులు జరిగాయి. కొలరాడో నైట్‌క్లబ్‌లో జరిగిన కాల్పుల్లో ఐదుగురు చనిపోయారు. 16 మందికి గాయాలయ్యాయి. వర్జీనియాలోనే కొద్ది రోజుల క్రితం ఫుట్‌బాల్ టీమ్‌పై మాజీ ప్లేయర్ కాల్పులు జరిగిన ఘటన తీవ్ర కలకలం రేపింది.కాల్పుల్లో ముగ్గురు ఆటగాళ్లు చనిపోయారు. ఇది జరిగిన కొద్ది రోజులకే వాల్‌మార్ట్ స్టోర్‌లో కాల్పులు తీవ్ర కలకలం రేపాయి.

# సిఆర్‌పిఎఫ్ దళాలతో రాత్రంతా కొట్టించారు

≫ తనపై,తన కుటుంబ సభ్యులపై ఐటీ దాడులు నిర్వహించడం సరైందికాదని రాష్ట్ర కార్మిక మంత్రి చామకూర మల్లారెడ్డి ఆవేదన వ్యక్తం చేశారు. 2వ రోజు బుధవారం బోయిన్‌పల్లిలోని మల్లారెడ్డి నివాసంలో ఐటీ దాడులు కొనసాగుతుండగా కొంపల్లిలో ఉన్న ఆయన పెద్ద కుమారుడు మహేందర్ రెడ్డి అస్వస్థతకు గురైయ్యారన్న సమాచారం రావడంతో మల్లారెడ్డి ఆసుపత్రికి వెళ్తున్న సందర్భంగా ఆయన మీడియాతో మాట్లాడుతూ ఐటీ అధికారుల తీరుపై అయన మండిపడ్డారు. రాజకీయ కుట్రలో భాగంగా తనపై ఐటీ దాడులకు పాల్పడుతున్నారన్నారు.

నేనే అవాలా చేయలేదని, పాల వ్యాపారం మొదలు కొని విద్యా సంస్థలను స్థాపించానన్నారు. తనపై జరుగుతున్న దుర్మర్గపై చర్య ఆవేదన వ్యక్తం చేశారు. తన ఇంటి వద్ద సిఆర్.పి.ఎఫ్ బలగాలతో తనను, తన కుటుంబ సభ్యులను భయభ్రాంతులకు గురి చేసేస్తున్నారన్నారు. తన పెద్ద కుమారుడు మహేందర్ రెడ్డి ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నాడని ఆవేదన వ్యక్తం చేశారు.

# రామచంద్ర భారతిపై మరో కేసు నమోదు

≫ కేసు వుండడం తెలిసిందే. ఈ కేసులో రామచంద్ర భారతితో పాటు మిగతా ఇద్దరు ప్రస్తుతం చంచల్‌గూడ జైల్లో రిమాండులో వున్నారు. ఇందులో రామచంద్ర భారతి నకిలీ ఆధార్ కార్డు, పాన్ కార్డు, డ్రైవింగ్ లైసెన్స్‌లు మూడేసి కలిగివున్నాడని ఈ నెల ఐదవ తేదీన తాండూరు ఎంఎల్ఎ పైలట్ రోహిత్ రెడ్డి బంజారాహిల్స్ పోలీసులకు ఫి ర్యాదు చేయడం తెలిసిందే. ఈ ఫిర్యాదు మేరకు బంజారాహిల్స్ పోలీసులు రామచంద్ర భారతిపై పలు సెక్షన్ల కింద కేసు నమోదు చేశారు. ఈ కేసుకు సంబంధించిన విచారణ జరుగుతుండగానే తాజాగా నకిలీ పాస్‌పోర్టుపై పూర్తి వివరాలతో ఎసిపి గంగాధర్ ఇచ్చిన ఫిర్యాదుపై రామంద్ర భారతిపై మరో కేసు నమోదు చేశారు. ఈ కేసు పై ఐపిసి 467,468, 471, ఐపిసి 12 (3) పాస్‌పోర్టు యాక్ట్ కింద విచారణ చేబట్టారు. నకిలీ పాస్‌పోర్టు వ్యవహారంలో రామచంద్ర భారతి కర్నాటకలోని పుత్తూరు గ్రామంలో భరత్‌కుమార్ శర్మ పేరిట పాస్‌పోర్టు కలిగివున్నట్లు తేలింది. టి9633092 నంబర్ పేరిట ఈ పాస్‌పోర్టు వుంది. రామచంద్ర భారతి ఐఫోన్, లాప్‌టాప్‌ను పరిశీలిస్తుండగా నకిలీ పాస్‌పోర్టు వ్యవహారం వెలుగు చూసినట్లు ఎసిపి గంగాధర్ తన ఫిర్యాదులో తెలిపారు. కాగా ఈ కేసుకు సంబంధించి మరిన్ని ఆధారాలను పోలీ సులు సేకరించసాగారు. రామంద్ర భారతిపై నమోదైన కేసుల్లో నేరం రుజువైతే కనీసం 15 ఏళ్ల జైలు శిక్ష పడే వీలుంది.

## వారం - వర్జ్యం

24-11-2022 గురువారం
శ్రీ శుభకృత్ నామ సంవత్సరం, దక్షిణాయనం, మార్గశిర మాసం, శుక్ల పక్షం, కార్తె అనూరాధ
పాడ్యమి రా.02-44; అనూరాధ రా.09-04
వర్జ్యం రా.02-22 ల 03-53
రా.కా.మ.1-30 ల 3-00 వ
యమగండం ఉ.6-00 ల 7-30 వ
దుర్ముహూర్తం ఉ.10-00 ల 10-48 వ
మ.2-48 ల 3-36 వ

## వార్తాఫలం

**మేషం:** ఆకస్మిక ధన యోగం. స్త్రీలకు ఆరోగ్య సమస్యలుంటాయి.

**వృషభం:** ప్రభుత్వ సంబంధమైన పనులు పూర్తవుతాయి. ప్రయాణం లాభిస్తుంది.

**మిథునం:** వ్యాపారులకు సామాన్యం. వృత్తి విద్యా కోర్సుల్లో చేరతారు.

**కర్కాటకం:** ఉద్యోగులకు పదోన్నతి సూచన. విద్యార్థులకు శుభ యోగం.

**సింహం:** కుటుంబ బాధ్యతలు తీరుతాయి. తీర్థ యాత్రలు చేస్తారు. చర్చలు వాయిదా.

**కన్య:** కుటుంబంలో కలతలకు ఆస్కారం. సంయమనం పాటించండి. గృహ ప్రాప్తి.

**తుల:** పాప కార్య చింతన మంచిది కాదని తెలుసుకుంటారు. ఆలోచనలు ఫలిస్తాయి.

**వృశ్చికం:** అనూహ్యంగా మొండి బకాయిలు వసూలు. ఉద్యోగులకు స్థాన చలనం.

**ధనుస్సు:** సేవా కార్యక్రమాలు నిర్వహిస్తారు. వృత్తి విద్యల పట్ల ఆసక్తి ఏర్పడుతుంది.

**మకరం:** ఉన్నత విద్యావకాశాలు లభిస్తాయి. ఆచి తూచి వ్యవహరిస్తారు.

**కుంభం:** వివాదాలు తీరుతాయి. అకారణంగా సంఘర్షణకు లోనవుతారు.

**మీనం:** ఓర్పుతో వ్యవహరిస్తారు. మీ మంచి తనమే మీకు శ్రీరామ రక్ష. గృహ యోగం.

- పాలకుర్తి సంతోష శర్మ, విజయపురి కాలనీ, హైదరాబాద్

# ఇడి విచారణకు హాజరైన మాజీ ఎంపి అంజన్‌కుమార్‌యాదవ్

**హైదరాబాద్, నవంబరు 23 ప్రభాతవార్త:** నేషనల్ హెరాల్డ్ కేసులో ఢిల్లీలో ఈడి ఎదుట మాజీఎంపి అంజన్‌కుమార్ కుమార్ హాజరు అయ్యారు. ఈ కేసులో ఇప్పటికే దేశ వ్యాప్తంగా కాంగ్రెస్‌కు సంబంధించిన పలువురు నేతలను విచారించిన సంగతి తెలిసిందే. యంగ్ ఇండియా లిమిటెడ్‌కు ఇచ్చిన విరాళాలపై అంజన్‌కుమార్ యాదవ్ స్టేట్‌మెంట్‌ను ఈడి అధికారులు రికార్డు చేశారు. పిఎంఎల్‌ఏ చట్టం సెక్షన్ 50ఏ ప్రకారం ప్రశ్నించారు. గత నెల 3వ తేదినే అంజన్‌కుమార్‌యాదవ్‌కు విచారణ రావాల్సి ఉండగా, అనారోగ్య కారణంగా ఆయన హాజరుకాలేదన్నారు. ఐదుగురు కాంగ్రెస్ నేతలకు నోటీసులు జారీ చేయగా, అందులో అంజన్‌కుమార్‌యాదవ్, షబ్బీర్ అలీ, గీతారెడ్డి, సుదర్శన్‌రెడ్డి, గాలివినోద్‌లను విచారించారు. అయితే నలుగురు నేతలు విరాళాలు అచ్చినట్లు ఒప్పుకున్నట్లు సమాచారం. ర



శ్రీనివాసరావు పిల్లలను ఓదార్చుతున్న మంత్రులు ఇంద్రకరణ్, పువ్వాడ



అంత్యక్రియల్లో పోలీసుల గౌరవ వందనం దృశ్యం

# కన్నీటి వీడ్కోలు

≫ ముఖ్యమంత్రి కేసీఆర్ ఓ వైపు కృషి చేస్తున్న సమయంలో ఇటువంటి దాడులు జరగడం శోచనీయమని అన్నారు. అటవీశాఖ అధికారులకు ప్రభుత్వం పూర్తిగా అండగా ఉటుందని మనోధైర్యం కోల్పోవద్దని భరోసా ఇచ్చారు. మృతుని శ్రీనివాసరావు కుటుంబానికి ప్రభుత్వం ప్రకటించిన ఎక్స్‌గ్రేషియాతో పాటు రాజ్యసభ సభ్యులు వద్దిరాజు రవిచంద్ర 2లక్షల రూపాయల నగదును అందజేశారు. శ్రీనివాసరావు అంత్యక్రియల కార్యక్రమంలో ప్రజాప్రతినిదులు రేగా కాంతరావు, తాతామధు సుదన్, రాములు నాయక్, మెచ్చా నాగేశ్వర్‌రావు, లింగాల కమల్‌రాజు, కోరం కనకయ్య, ముఖ్యమంత్రి కార్యాలయ కార్యదర్శి స్మితా సబర్వాల్, రాష్ట్ర ప్రిన్సిపల్ సెక్రటరీ, ఛీఫ్ కన్సర్వేటర్ డోబ్రియల్, సెక్రటరీ శాంతకుమారి, ఉమ్మడి జిల్లా కలెక్టర్లు, ఎస్పీలు, ఐటీడీఎ పీవో తదితరులు పాల్గొన్నారు.

**సీఎం స్పష్టమైన హామీ ఇస్తేనే విధులకు హాజరవుతాం...**

శ్రీనివాసరావు అంత్యక్రియలకు హాజరైన ఫారెస్ట్‌ఉద్యోగులు తమకు ఆయుధాలు ఇస్తేనే విధులకు హాజరవుతామని అన్నారు. అంతకు ముందు శ్రీనివాసరావుకు కన్నీటి వీడ్కోలు పలికారు. ఇదే విషయాన్ని అంత్యక్రియలకు రాష్ట్ర ప్రభుత్వం తరపున హాజరైన ఇంద్రకరణ్‌రెడ్డి పువ్వాడ అజయ్‌లకు స్పష్టం చేశారు. మంత్రులు కూడా మీడియాతో మాట్లాడుతూ..ఫారెస్ట్ ఉద్యోగులకు రక్షణ కల్పించేందుకు అవసరమైన అన్ని చర్యలు తీసుకుంటామని అన్నారు. ఇది చాలా దురదృష్టకర ఘటన అని సీఎం కేసీఆర్ కూడా దీనిపై చాలా సీరియస్‌గా ఉన్నారని వారు అన్నారు. ఉద్యోగుల ఆందోళన కూడా న్యాయ సమ్మితమైనదని మంత్రి అజయ్ కుమార్ అన్నారు.

**ఎఫ్ఆర్‌వో శ్రీనివాసరావు హత్యకేసులో నింధితుల అరెస్టు**

ఫారెస్టు రేంజ్ ఆఫీసర్ చలమల శ్రీనివాసరావు హత్య ఘటనలో ఇద్దరు నింధితులను పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. హత్య చేసిన ఇద్దరు గొత్తికోయలను పట్టుకొని విచారించారు. ఇందుకు సంబంధించి జిల్లా ఎస్పీ కార్యాలయంలో బుధవారం ఏర్పాటు చేసిన విలేఖరుల సమావేశంలో జిల్లా ఎస్పీ వినీత్ వివరాలు వెల్లడించారు. జిల్లాలోని చంద్రుగొండ మండలం పోకలగూడెం ఫారెస్టు బీట్‌లోని ప్లాంటేషన్ పనులను సందర్శించడానికి ఫారెస్టు రేంజ్ ఆఫీసర్ చలమల శ్రీనివాసరావు, ఫారెస్టు సెక్షన్ ఆఫీసర్ తేజావత్ రామారావు కలిసి వెళ్లారు. అక్కడ ప్లాంటేషన్ పనులను పరిశీలిస్తుండగా బెండాలపాడు గ్రామ పంచయాతీ పరిధిలోని ఎర్రబోడు గొత్తికోయ గుంపునకు దగ్గరలో ఉన్న ప్లాంటేషన్‌లో పశువులను మేపుతున్నట్లు ఫోన్ ద్వారా సమాచారం అందుకున్న వెంటనే ఫారెస్టు రేంజ్ ఆఫీసర్ శ్రీనివాసరావు, ఫారెస్టు సెక్షన్ ఆఫీసర్ రామారావులు కలిసి బైక్‌పై సుమారుగా మద్యాహ్నం 12.30 గంటల సమయానికి అక్కడికి చేరుకున్నారు. ఎర్రబోడు గొత్తికోయ గుంపునకు చెందిన మడకం తులా, పోడియం నంగా అను ఇద్దరు అదే సమయంలో అక్కడ పశువులు మేపుతుంగా వారి వద్దకు వెళ్లి మొక్కలు నాశనం అవుతున్నాయని, పక్కకు వెళ్లి పశువులను మేపుకోమని వారికి చెప్పారు. ఫారెస్టు రేంజర్ శ్రీనివాసరావు వారిని తన ఫోన్‌లో ఫోటోలు, వీడియోలు చిత్రీకరిస్తుండగా సేఎక్షన్ ఆఫీసర్ రామారావుపై మడకం తులా అను వ్యక్తి కర్రతో దాడి చేస్తుండగా వారిని అడ్డుకొని ఎందుకు కొడుతున్నారని అడుగుతుండగానే ఇద్దరు నింధితులు మడకం తులా, పోడియం నంగాలు మీ వీడియోలు తీస్తావా అంటూ ఇద్దరు తమ వద్ద ఉన్న వేట కొడవళ్లతో ఫారెస్టు రేంజర్‌పై దాడికి పాల్పడి విచక్షణా రహితంగా నరకడంతో ఫారెస్టు రేంజర్ శ్రీనివాసరావు తీవ్ర రక్తస్రావంతో కింద పడిపోయారు. ఆ దాడిని ప్రత్యేకంగా చూసిన సెక్షన్ ఆఫీసర్ రామారావు భయంతో అక్కడి నుంచి పారిపోయి వెంటనే తనపై అధికారులకు సమాచారం అందించడం జరిగింది. అధికారులు వెంటనే ఘటనా స్థలానికి కారును పంపగా తీవ్రంగా గాయపడిన శ్రీనివాసరావు ఆ కారులో చంద్రుగొండ పీహెచ్‌సీకి తరలించడం జరిగింది. అక్కడ ప్రథమ చికిత్స అందించి మెరుగైన వైద్యం కోసం ఖమ్మం కిమ్స్ ఆస్పత్రికి తరలించగా 4.10 గంటల సమయంలో వైద్యులు పరీక్షించి ఫారెస్టు రేంజర్ శ్రీనివాసరావు మరణించారని తెలిపారు. ఫారెస్టు సెక్షన్ ఆఫీసర్ రామారావు ఫిర్యాదు మేరకు చంద్రుగొండ పోలీస్ స్టేషన్‌లో కేసు నమోదు చేయడం జరిగిందని, అనంతరం జూలూరుపాడు సీఐ విచారణ చేపట్టి తన సిబ్బందితో బుధవారం ఎర్రబోడు గ్రామ శివారులో సీతారామ కాలువ కట్ట వద్ద నింధితులైన మడకం తులా, పోడియం నంగాలను అదుపులోకి తీసుకొని విచారించారు. వారిద్దరు నేరం ఒప్పుకున్నారు. హత్యానంతరం వారిరువురు అడవిలో పడుకొని ఛత్తీస్‌గఢ్ రాష్ట్రం సుక్మా జిల్లాలోని తన స్వగ్రామానికి పారిపోవడానికి డబ్బుల కోసం ఎర్రబోడులోని తమ గుంపునకు వెళ్తుండగా వీరిని అరెస్టు చేయడం జరిగింది. పట్టుబడిన వీరి వద్ద నుంచి హత్య సమయంలో వారు ధరించిన దుస్తులు, దాడికి ఉపయోగించిన వేట కొడవళ్లను స్వాధీనపర్చుకున్నట్లు చెప్పారు., జ్యూడీషియల్ రిమాండ్ నిమిత్తం వీరిరువురిని కోర్టునకు తరలించడం జరుగుతుందన్నారు. ఈ విలేఖరుల సమావేశంలో డీఎస్పీ వెంకటేశ్వరబాబు, సీఐ వసంత్‌కుమార్, ఎస్సై విజయలక్ష్మీలు పాల్గొన్నారు.

## ఎఫ్ఆర్‌వో మృతిపై పలు అనుమానాలు

**చంద్రుగొండ, ప్రభాతవార్త:** ఫారెస్టు రేంజర్‌గా విధులు నిర్వహిస్తున్న శ్రీనివాసరావు మండలంలో స్ట్రిక్ట్ ఆఫీసర్‌గా విధులు నిర్వహిస్తూ అడవులను కాపాడుతూ అడవులతో పాటు జంతువుల వేట ఆరికట్టడంలో తనకంటూ ఒక ముద్ర వేసుకున్నారు. అదే శాఖలో గతంలో పనిచేస్తున్న కొందరు అధికారులు పోడు కొట్టుకుంటున్న వారికి సహకరిస్తూ వారు ఇస్తున్న మామూళ్లకు అలవాటు పడి వారికి సహకరిస్తున్నట్లు విశ్వసనీయ సమాచారం. ఛత్తీస్‌గఢ్ నుంచి ఎర్రబోడు మీదుగా గంజాయి రవాణా జరుగుతున్నట్లు ఈ అక్రమ వ్యాపారానికి ఇదే శాఖలో కొందరు సహకరిస్తున్నట్లు సమాచారం. ఎఫ్ఆర్‌వో దృష్టికి చేరడంతో తమ పేర్లు బయట పడతాయి అనే భయంతో నింధితులకు సహకరించి ఉంటారని ఆరోపణలు వినపడుతున్నాయి.

# కొందరు మిల్లర్ల దోపిడీపై రోడ్డెక్కిన అన్నదాతలు

**హైదరాబాద్, నవంబరు 23, ప్రభాతవార్త:** ఆరుగాలం ఇంటిల్లిపాది కష్టించి పండించిన వరి ధాన్యాన్ని కొందరు మిల్లర్లు దోపిడీ చేస్తున్నారంటూ అన్నదాతలు రోడ్డెక్కారు. కరీంనగర్ జిల్లా మల్లాపూర్ మండలంలోని రైతులు ధాన్యం సేకరణలో కొందరు మిల్లర్ల దోపిడీని అరికట్టాలంటూ ముత్యంపేట్ రహదారిపై ఆందోళనకు దిగారు. రోడ్డుపై ధాన్యం పోసి బైఠాయించి ధర్నా, రాస్తారోకో నిర్వహించారు. వరి ధన్యాన్ని కొనుగోలు కేంద్రాలు ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘాలు, ఇందిరా క్రాంతి పథం వంటి వాటికి తరలిస్తే తూకంలో మిల్లర్ల దోపిడీని గమనించినట్లు పలువురు రైతులు ఆగ్రహాలు వ్యక్తం చేశారు. మిల్లర్ల దోపిడీని అరికట్టాలంటూ అన్నదాతలు పెద్ద ఎత్తున నినాదాలు చేశారు. 40 కిలోల ధాన్యం బస్తాకు 40 కిలోల 600 గ్రాముల వరకూ తూకం వేయాల్సి ఉంటుందని తెలిపారు. అయితే రైస్ మిల్లర్లు ఒక బస్తాకు 43 కిలోల ధాన్యం పంపించాలని ఒత్తిడి చేస్తున్నారని రైతులు ఆరోపించారు. మిల్లర్లు చేస్తున్న ఈ దోపిడీపై అధికారుల స్పందించి తగిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ రాస్తారోకోతో కిలోమీటర్ల పొడవుగా ఎక్కడి వాహనాలు అక్కడే నిలిచిపోవడంతో ప్రయాణీకులు, వాహనదారులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్నారు.

## ట్రాఫిక్ చలాన్లపై తప్పుడు ప్రచారం చేస్తే కఠిన చర్యలు

### సర్కారు ఆదేశాల మేరకే చలాన్ల జారీ: సిటీ ట్రాఫిక్ చీఫ్ వెల్లడి

**హైదరాబాద్, నవంబరు 23, ప్రభాతవార్త:** జంట నగరాలలో ట్రాఫిక్ చలాన్ల జారీ, జరిమానాల విధింపు పై సోషల్ మీడియాలో జరుగుతున్న ప్రచారంపై సిటీ ట్రాఫిక్ చీఫ్ రంగనాథ్ స్పందించారు. ఈ మేరకు బుధవారం ఆయన ఒక ప్రకటన విడుదల చేస్తూ ట్రాఫిక్ చలాన్ల జారీ, జరిమానాల విధింపు అంతా ఉమ్మడి ఎపి హయాంలో 2011 ఆగస్టు ఎనిమిదవ తేదీన ప్రభుత్వం జారీ చేసిన జిఓ ప్రకారమే జరుగు తుందని తెలిపారు. ఇందులో ఎలాంటి అవకతవకలకు తావులేదని ఆయన స్పష్టం చేశారు. ఇందులో అనేక చలాన్లకు సంబంధించి జరిమానాల విధింపు జిఓ కన్నా తక్కువగానే వుందని ఆయన తెలిపారు. ట్రిబుల్ రైడింగ్ విషయంలో గతంలో 1200 రూపాయల జరిమానా వుండగా ఇప్పుడు ఇదే విధంగా వుందని ఆయన తెలిపారు. రాంగ్‌సైడ్ డ్రైవింగ్‌కు సంబ ంధించి ద్విచక్ర వాహనాలకు జిఓ ప్రకారం 1100 రూపాయలు వుండగా 200 రూపాయల జరిమాన విధిస్తున్నామని, ఇదే సమయంలో కార్లు తదితర వాహనాలకు 1100 రూపాయలు వుండగా 700 రూపాయలే వసూలు చేస్తున్నామని ఆయన తెలిపారు. ఆరు నెలల వ్యవధిలో రెండవసారి రాంగ్‌సైడ్ డ్రైవింగ్‌కు పాల్పడ్డ ద్విచక్ర వా హనదారులు, త్రిచక్ర వాహనదారులకు 1100 రూపాయలకు బదులు 700 రూపాయలు, కార్లు తదితర వాహనాలకు 1100 రూపాయలు వుండగా దీనిని కొంతపెంచి 1700 రూపాయలువసూలు చేస్తున్నట్లు ఆయన తెలిపారు. అయితే ఈ విషయంలో సోషల్‌మీడియాలో జరుగుతున్న దుష్ప్రచారంపై విచారణ చేస్తున్నామని, ఇలా తప్పుడు ప్రచారం చేసే వారిపై చట్ట ప్రకారం చర్యలు తీసుకుంటామని ఆయన హెచ్చరించారు. ట్రాఫిక్ చలాన్ల జారీ, జరిమానాల విధింపుపై ఎవరికైనా వివరాలుకావాలంటే 8712660652 నంబర్‌కు ఫోన్ చేయాలన్నారు.

## సెక్యూరిటీ ఏజెన్సీల నిర్వాహకులతో కొత్వాల్ భేటీ

### నకిలీ లైసెన్స్‌లతో ఆయుధాలు పొందుతున్న గార్డులపై నిఘాకు ఆదేశం

**హైదరాబాద్, నవంబర్ 23, ప్రభాతవార్త:** జంట నగరాలలో 103 సెక్యూరిటీ ఏజెన్సీ నిర్వాహకులతో సిటీ కొత్వాల్ ఆనంద్ బుధవారం భేటీ అయ్యారు. బంజారాహిల్స్‌లోని కమాండ్ కంట్రోల్‌లో జరిగిన ఈ సమావేశంలో సిటీ టాస్క్‌ఫోర్స్ పోలీసులు ఇటీవల నకిలీ లైసెన్స్‌ల తో ఆయుధాలు కలిగిన అనేక మంది గార్డులను అరెస్టు చేసిన విషయమై ఆనంద్ వారికి వివరించారు. ఈ సందర్భంగా వారి వద్ద నుంచి స్వాధీనం చేసుకున్న ఆయుధాలను కూడా వారికి చూపారు. ఈ సందర్భంగా ఆనంద్ మాట్లాడుతూ సెక్యూరిటీ ఏజెన్సీలు గార్డులను ఎంపిక చేసే సమయంలో అనేక అంశాలను చూడాలని సూచించారు. వారి విద్యార్హతలతో పాటు నడవడిక, గతంలో పనిచేసిన ప్రాంతాలలో ఎలా నడుచుకుందనే వివరాలను పూర్తిగా తెలుసుకోవాలని ఆయన సూచించారు. దీంతో పాటు ఆయుధాలు కలిగివున్న గార్డుల విషయంలో మరింతగా పరిశీలన చేయాలని ఆయన కోరారు. ఆయుధాలు కలిగిన గార్డులు వీటిని నిజమైన లైసెన్స్ తోనే పొందారా? లేదా నకిలీ లైసెన్స్‌తో పొందారా? అనే విషయాలను పరిశీలన చేయాలని ఆయన సూచించారు. ఆయుధాలు కలిగి వుండి బ్యాంకులు, ఇతర కొన్ని సంస్థల వద్ద డ్యూటీలు నిర్వహించే గార్డుల విషయంలో అనేక అంశాలను పరిగణలోకి తీసుకోవాలని, ఇందులో ఎక్కడ తేడా వచ్చినా భారీ మూల్యం చెల్లించాల్సి వుంటుందని ఆయన హెచ్చరించారు. తమ వద్ద పనిచేసే గార్డులపై నిర్వాహకులు నిరంతరం నిఘా వుంచాలని, ముఖ్యంగా ఆయుధాలు కలగివున్న వారిపై కఠిన నిఘా వుండాలని కొత్వాల్ ఆదేశించారు. ఇటీవల వెలుగు చూసిన నకిలీ ఆయుధ లైసెన్స్ స్కాంలో దేశ వ్యాప్తంగా అనేక మంది గార్డులు నకిలీ ఆయుధ లైసెన్స్‌లతో తుపాకులు కొని, డ్యూటీలు చేస్తున్నట్లు తేలిందని, ఇది చాలా తీవ్రమైన నేరంగా ఆయన అభివర్ణించారు. సెక్యూరిటీ ఏజెన్సీలు ఇటువంటి ఘటనలకు తావులేకుండా చూడాలని కోరారు. ఈ సమావేశంలో శాంతి భద్రతల అదనపు సిపి విక్రం సింగ్ మాన్, జాయింట్ సిపి (పరిపాలన) రమేష్ రెడ్డి, డిఐజి తఫ్సీర్ ఇక్బాల్ తదితరులు పాల్గొనగా ఎసిపిలు, ఎస్‌హెచ్‌ఓలు వర్చువల్‌గా చూసేలా ఏర్పాటు చేశారు.

## ఏసిబికి చిక్కిన కమిషనర్, మేనేజర్

### ఇరువురిపై కేసు నమోదు, కోర్టుకు తరలింపు

**జహీరాబాద్, నవంబరు 23, ప్రభాతవార్త:** ఏసిబి వలలో జహీరాబాద్ మున్సిపల్ తిమింగిలాలు పట్టుబడ్డాయి. జహీరాబాద్ మున్సిపల్ కమిషనర్ లంచం తీసుకుంటూ ఏసిబి వలలో చిక్కుకుపోయిన సంఘటన సంగారెడ్డి జిల్లా నియోజకవర్గ కేంద్రమైన జహీరాబాద్‌లో బుధవారం సాయంత్రం చోటు చేసుకుంది. వివరాల్లోకివెళితే జహీరాబాద్ మున్సిపల్ కార్యాలయంపై ఏసిబి అధికారులు బుధవారం సాయంత్రం దాడిచేశారు. పట్టణానికి చెందిన నిసారుద్దీన్ తన ఇంటి మొటేషన్ కొరకు మున్సిపల్ కార్యాలయాన్ని సంప్రదిస్తే 2లక్షలు కావాలని మున్సిపల్ కమిషనర్, మున్సిపల్ మేనేజర్ మనోహర్‌లు డిమాండ్ చేయగా నిసారుద్దీన్ ఏసిబి అధికారులను సంప్రదించగా ఏసిబి సంగారెడ్డి డిఎస్‌పి ఏపీ ఆనంద్ కుమార్ ఆధ్వర్యంలో అధికారులు కార్యాలయంపై దాడి చేశారు. నిసారుద్దీన్‌నుంచి 2లక్షల రూపాయలను కార్యాలయంలో పని చేస్తున్న ఔట్ సోర్సింగ్ ఉద్యోగి రాకేష్ ద్వార కమిషనర్ పుచ్చుకున్నారు. పట్టుబడ్డ డబ్బును మున్సిపల్ కమిషనర్, మేనేజర్‌ల సమక్షంలో పంచనామా నిర్వహించారు. 2లక్షలు తీసుకుంటూ పట్టుబడ్డ మున్సిపల్ కమిషనర్ దేశ్‌ముఖ్ సుభాస్‌రావును, మున్సిపల్ మేనేజర్ మనోహర్‌లను అరెస్టు చేసి ఏసిబి కోర్టుకు తరలించినట్లు డిఎస్‌పి ఆనంద్‌కుమార్ స్థానిక విలేకరులకు వివరించారు.



ఏసిబికి చిక్కిన జహీరాబాద్ మున్సిపల్ కమిషనర్ సుభాష్‌రావు దేశ్‌ముఖ్

## స్టేషన్‌లోనే మహిళా కానిస్టేబుల్‌కు సీమంతం



**చెన్నై,నవంబరు 23:** నెలలునిండిన ఓ మహిళా కానిస్టేబుల్‌కు అన్నీ తామే అయి పోలీస్ స్టేషన్‌లో ఎస్ఐ సిబ్బంది సీమంతం జరిపించిన సంఘటన సోషల్‌మీడియాను కుదిపేసింది. చెన్నైలోని కె2ఆయనవరం పోలీస్‌స్టేషన్‌లో సౌమ్య అనే మహిళా కానిస్టేబుల్‌కు ఈ అరుదైన సాంప్రదాయం దక్కింది. గర్భిణీగా ఏడోనెల కావడంతో పుట్టింటివారునిర్వహించే సీమంతానికి సౌమ్య కారణాలవల్ల నోచుకోలేకోయింది. సౌమ్య బాధపడుతుండటంచూసిన తోటి మహిళా కానిస్టేబుళ్లు వాళ్లే సీమంతం చేయాలని నిర్ణయించుకన్నారు. ఎస్ఐ మురుగేశన్‌వద్ద ప్రస్తావించారు. ఆయన వెంటనే అంగీకరించడంతోపాటు అందుకు సంబంధించి సామగ్రి పూజాధికాలు మొత్తం అన్నీ ఏర్పాట్లుచేసాడు. సౌమ్యకోసం కొత్తచీరె, పసుపు, కుంకుమ, స్వీట్లు అన్నీ తెచ్చేసారు. స్టేషన్‌లోనే సౌమ్యకు సీమంతంచేసారు. సౌమ్య ఆమెభర్తను పక్కపక్కనే కూర్చోబెట్టి వేడుకనిర్వహించి ఆశీర్వదించారు. ఆరోజు స్టేషన్‌కు ఫిర్యాదు లుచేసేందుకు వచ్చినవారందరికీ స్టేషన్ పరిసరాల్లోనే భోజనాలుకూడా పెట్టారు.

# తెలంగాణలో వైఎస్సార్ పాలన రావాలి

**● కాళేశ్వరం ప్రాజెక్టుతో 70 వేల కోట్ల కమీషన్ ● భూపాలపల్లి నియోజక వర్గం కాదు, గండ్ర కాంప్లెక్స్ ●భూపాలపల్లి బహిరంగ సభలో వైఎస్ షర్మిల**



బుధవారం భూపాలపల్లి పట్టణంలో ప్రసంగిస్తున్న షర్మిల

**భూపాలపల్లి, నవంబరు 23, ప్రభాతవార్త:** కేసిఆర్ అంటే కల్వకుంట్ల కమీషన్‌రావు అని, అత్యంత ప్రతిష్టాత్మకం అని చెప్పే కాళేశ్వరం ప్రాజెక్టులో 70వేల కోట్లు కమీషన్ దండుకున్నారని వైఎస్సార్ టీపీ అధినేత్రి వైఎస్ షర్మిల అన్నారు. ప్రజా ప్రస్థానం పాదయాత్రలో భాగంగా బుధవారం సాయంత్రం జయశంకర్ భూపాలపల్లి పట్టణంలోని అంబేద్కర్ సెంటర్ వద్ద నిర్వహించిన బహిరంగ సభలో షర్మిల ప్రజలను ఉద్దేశించి మాట్లాడారు. షర్మిల ప్రసంగంలో తెలంగాణ సీఎం కేసిఆర్ పాలన, భూపాలపల్లి ఎంఎల్ఎపై ఆరోపణల పర్వం కొనసాగించారు. ఈ సందర్భంగా షర్మిల మాట్లాడుతూ కాళేశ్వరం ప్రాజెక్టును చేపట్టిన తెలంగాణ సీఎం 70 వేల కోట్లను కమీషన్‌ల రూపంతో దండుకున్నారని ఆరోపించారు. కమీషన్‌ల ప్రాజెక్టు కనుకనే మూడు నెలలో నిర్మాణ పనులు ముగిసాయని అన్నారు. సీఎం కేసిఆర్ ఎన్నికల సమయంలో బొందల గడ్డలుగా మార్చుతున్న ఓపెన్‌కాస్టులను రద్దుచేస్తామని ప్రకటించి సింగరేణి పరిశ్రమలో అండర్‌గ్రౌండ్ గనులను మూసివేసి ఓపెన్‌కాస్టులను చేపడుతున్నారని ఆరోపించారు. సింగరేణి సంస్థను సర్వనాశనం చేస్తూ కనీసం ఎన్నికలు సైతం నిర్వహించటం లేదని అన్నారు. సింగరేణిలో వైఎస్సార్ ఉన్నప్పుడు లక్షా 16 వేల మంది ఉద్యోగులు ఉండగా ఇప్పుడు 45 వేలకు కుదించారని, కాంట్రాక్ట్ కార్మికులను పర్మినెంట్ చేస్తామని హామీ ఇచ్చి నేటి వరకు అమలు చేయలేదని అన్నారు. సింగరేణి సిఎస్ఆర్ నిధులను కార్మికుల సంక్షేమం కోసం ఎందుకు ఖర్చు పెట్టడం లేదని ప్రశ్నించారు. సిఎస్ఆర్ నిధులను సిద్దిపేట, గజ్వేల్‌కి తరలిస్తున్నారని అన్నారు. వైస్సార్ హయాంలో కాళేశ్వరం కట్టాలనే సదుద్దేశ్యంతో పూర్తి అయి ఉంటే 30 వేల ఎకరాలకు నీరు అందేదని, చిన్న కాళేశ్వరం ప్రాజెక్టును సీఎం కేసిఆర్ నిర్వీర్యం చేశారని ఆరోపించారు. కాళేశ్వరం ప్రాజెక్టు చేపట్టిన టిఆర్ఎస్ సర్కార్ ఒక్క ఎకరాకు నీరును విడుదల చేయటం లేదని, భూపాలపల్లి నియోజక వర్గంకు రెండు లక్షల ఎకరాలకు నీరు అందిస్తామని హామీ ఇచ్చి ఎందుకు అమలు చేయటం లేదని అన్నారు. దేవాదుల డిజైన్ లోపభూయిష్టంగా ఉన్నందున డిజైన్ మార్చి రెండు లక్షల ఎకరాలకు నీరు అందించాలని డిమాండ్ చేశారు. కేసిఆర్ కట్టిన కాళేశ్వరం ప్రాజెక్టు కమీషన్‌ల మూలంగా ముగిగి పోతే వైఎస్సార్ కట్టిన దేవాదుల చెక్కు చెదరకుండా ఉందని అన్నారు. సీఎం కేసిఆర్ ఉద్యమకారుడు కాస్త కల్వకుంట్ల కమీషన్‌రావుగా మారాడని ఎద్దేవా చేశారు. కాంగ్రెస్ పార్టీతో గెలిచిన భూపాలపల్లి ఎంఎల్ఎ గండ్ర వెంకటరమణారెడ్డి టిఆర్ఎస్‌కు అమ్ముడు పోయారని, నమ్మి ఓట్లు వేసిన ప్రజల నమ్మకాన్ని వమ్ము చేశారని ఆరోపించారు. నియోజక వర్గంలో మంచినీటి కొరత, డ్రైనేజీ పనుల నిర్మాణం చేపట్టలేదని, భూపాలపల్లి నియోజక వర్గంను గండ్ర కాంప్లెక్స్‌గా మార్చారని, సొంత ఎస్టేట్‌లా చేసి కబ్జాల పాలన సాగిస్తున్నారని విమర్శించారు. సహజ వనరులు ఉన్న భూపాలపల్లి ప్రాంతంలో ఒక్క పరిశ్రమను ఏర్పాటు చేయటంలో ఎంఎల్ఎ విఫలం అయ్యారని అన్నారు. ఎంఎల్ఎ భార్య జిల్లా పరిషత్ చైర్ పర్సన్, కొడుకు ఆయిల్ ఫాం కాంట్రాక్టర్ గండ్రను మరో మారు గెలిపిస్తే నో కమీషన్, నో కలెక్షన్ అన్నాడు. ఇప్పుడు నియోజక వర్గం అంతా దోపిడినే, భూపాలపల్లిని విజన్‌గా మార్చుతామని చెప్పి ప్రజలను మోసం చేశారని ఆరోపించారు.

అభివృద్ధికోసం పార్టీ మారుతు న్నట్లు ప్రకటించి మైనింగ్, గ్రానైట్, ఇసుక మాఫీ యా సాగిస్తున్నారని ధ్వజమెత్తారు. అధికారం అడ్డుపెట్టు కొని ఎంఎల్ఎ మూడు వేల కోట్లు వెనకేసుకున్నాడని, ప్రశ్నించిన వారిపై కేసులు పెడుతున్నారని అన్నారు. బంగారు తెలంగాణ కాస్త బీర్ల తెలంగాణగా మారిందని, గుడిబడి కన్నా మద్యం షాపులు ఎక్కువగా కనిపిస్తున్నాయని, నాలుగు లక్షల కోట్లు అప్పులు చేశాడని ఆరోపిం చారు. భూపాలపల్లి నియోజక వర్గంకు వైఎస్సార్ కేటిపిపి, దేవాదుల ప్రాజెక్టు, ఎస్ఆర్ఎస్‌పి కాలువలు, కాలేజిలు, పోడు భూములకు పట్టాలు ఇచ్చారని అన్నారు. ఈ కార్యక్రమంలో పార్టీ జిల్లా అధ్యక్షుడు అప్పం కిషన్, రాష్ట్ర నాయకులు శాంతికుమార్ తదితరులు పాల్గొన్నారు. కాగా బుధవారం నిర్వహించిన పాదయాత్ర భూపాలపల్లి మండలంలో కొనసాగగా ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# తెలంగాణ పచ్చని భూముల్లో నెత్తురు పారుతోంది

**పోడు భూముల సమస్యలను పరిష్కరించడంలో మీ ప్రభుత్వం విఫలం**

**సిఎం కెసిఆర్‌కు టిపిసిసి అధ్యక్షుడు రేవంత్‌రెడ్డి బహిరంగ లేఖ**



**హైదరాబాద్, నవంబరు 23 ప్రభాతవార్త:** తెలంగాణలో పచ్చని భూమిలో నెత్తురు పారుతుందని, పోడు భూముల సమస్యను పరిష్కరించడంలో మీ ప్రభుత్వం విఫలమవుతున్న నేపథ్యంలో అటవీశాఖ అధికారులు, పోడు భూములు సాగు చేసుకుంటున్న గిరిజనుల మధ్య నిత్యం చిచ్చు రేగుతుందని టిపిసిసి అధ్యక్షులు రేవంత్‌రెడ్డి అన్నారు. బుధవారం అటవీ అధికారి శ్రీనివాసరావు హత్య, పోడు భూముల వివాదంపై సిఎం కెసిఆర్ రేవంత్‌రెడ్డి బహిరంగ లేఖ రాసారు. కొత్తగూడెం జిల్లా చంద్రుగొండ మండలంలోని పోకలగూడెంలో ఫారెస్టు రేంజ్ అధికారి చలమల శ్రీనివాసరావు గుత్తికోయల దాడిలో హత్యకు గురికావడం చాలా దారుణం అన్నారు. మీ ప్రభుత్వ చేతగానితనంలో నిజాయితీ పరుడైన ఒక అధికారి ప్రాణాలు కోల్పోవాల్సి రావడం చాలా బాధకరం అన్నారు. ఇది ముమ్మాటికి ప్రభుత్వం చేసినహత్యేనని దీనికి కెసిఆర్ బాధ్యత వహించాలన్నారు.

గడిచిన ఎనిమిది సంవత్సరాలుగా మీరు పోడు భూములపై హక్కులు కల్పిస్తామని అటు లబ్ధిదారులను ఊరిస్తూ, మరోవైపు అటవీ భూములను సేద్యం చేస్తున్నారని గిరిజనులపైకి అధికారులను ఎగదోస్తూ చోద్యం చూస్తున్నారన్నారు. మీ ప్రభుత్వ నిర్వాకం కారణంగా తెలంగాణ వచ్చినప్పటి నుంచి అటవీ అధికారులు, గిరిజనుల మధ్య నిత్యం ఘర్షణలు జరుగుతూనే ఉన్నాయన్నారు. గత రెండు,మూడు సంవత్సరాలుగా పోడు భూముల్లో ఫారెస్టు ఆఫీసర్లు మొక్కలు నాటేందుకు రావడం, గిరిజనులు అడ్డుకోవడం, ఈ క్రమంలోనే గొడవలు జరగడం పరిపాటిగామారిందన్నారు. ఈ క్రమంలో రాష్ట్రవ్యాప్తంగా వేలాది మంది గిరిజనులపై కేసులు పెట్టారన్నారు. అంతేకాకుండా కొంత మంది ప్రజాప్రతినిధులు సైతం అధికారులపై దాడులకు దిగారన్నారు. గతంలో కొమురం భీం ఆసిఫాబాద్ జిల్లా పరిషత్ వైస్ చైర్మన్ కోనేరు కృష్ణ అటవీశాఖ రేంజ్ అధికారి, సిబ్బందిపై దాడి చేశారు. అధికారి, సిబ్బందిపై దాడి చేశారు. గత యేడాది జూలై 2న నాగర్ కర్నూల్ జిల్లా అమ్రాబాద్ మండలం మాచారులో ఫారెస్టు సెక్షన్ అధికారి మధుసూధన్‌గౌడ్ బృందం, భూపాల్‌పల్లి రేంజి అధికారి కూడా దాడులకు గురయ్యారన్నారు. 2018లో గిరిజనుల ఓట్ల కోసం పోడు భూముల సమస్యను పరిష్కరిస్తామని ఆదిలాబాద్ నుంచి ఖమ్మం వరకు అన్ని ఎన్నికల ప్రచార సభల్లో హామి ఇచ్చారని, మేనిఫెస్టోలో కూడా చేర్చారన్నారు. ఎన్నికలు అయిపోగానే అన్ని హామీలు మాదిరిగానే ఈ అంశాన్ని కూడా అటకెక్కించారు. పోడు రైతులు ఎన్నో పోరాటాలు, ఉద్యమాలు చేసినా మీ ప్రభుత్వానికి చీమ కుట్టినట్లు కూడా లేదన్నారు. పేద ఆదివాసీలకు కూడా రైతుబంధు, రైతుభీమా రావాలి. వాళ్లు బతకాలి, వాళ్లూ మన బిడ్డలే ప్రజా దర్బార్లు పెట్టి, పోడు భూమికి పట్టాలు ఇస్తామని అని అసెంబ్లీలో ప్రకటన చేసిన మూడేళ్లు అయిందన్నారు. పోడు సమస్య పరిష్కారానికి గత యేడాది సెప్టెంబరు 16న సత్యవతి రాథోడ్ చైర్‌పర్సన్‌గా కమిటీ నియమించారన్నారు. కమిటీ నియమించి దాదాపు 14నెలలు అయినా ఇంత వరకు అతీగతీ లేదన్నారు. గుత్తి కోయలు చేసింది ముమ్మాటికి తప్పే అందుకు వారిని శిక్షించాల్సిందే. కానీ ప్రభుత్వం పోడు భూముల అంశంలో ఎనిమిది సంవత్సరాలుగా చూపిస్తున్న నిర్లక్ష్యం క్షమించరానిది అన్నారు. మీ నిర్వాక కారణంగా గిరిజనుల, ఆదివాసీలు, అధికారులు నిద్రలేని రాత్రులు గడపారన్నారు. అభద్రతా భావంతోన విధులు నిర్వహించాల్సిన దుస్థితి. ఇప్పటికైనా ప్రభుత్వం కళ్లు తెరవాలని, శ్రీనివాసరావు కుటుంబానికి రూ.5కోట్ల నష్టపరిహారం అందించి ఆదుకోవాలన్నారు. తక్షణమే పోడు భూములకు పట్టాలిచ్చే కార్యాచరణ ప్రకటించాలన్నారు. తక్షణమే మార్గదర్శకాలు విడుదల చేయాలని లేని పక్షంలో తెలంగాణ కాంగ్రెస్ పార్టీ తరుపున ఉద్యమ కార్యాచరణ ప్రకటిస్తామన్నారు.

## పౌల్ట్రీ ఇండస్ట్రీకి సిఎం కెసిఆర్ సహకారం మరువలేనిది: ఎంపి రంజిత్‌రెడ్డి

**హైదరాబాద్ (శేరిలింగంపల్లి), నవంబర్ 23 ప్రభాతవార్త:** పౌల్ట్రీ ఇండస్ట్రీకి రాష్ట్ర ముఖ్యమంత్రి కేసీఆర్ చేస్తున్న సేవలు,సహకారం మరువలేనిదని చేవెళ్ల పార్లమెంట్ సభ్యులు డాక్టర్ రంజిత్‌రెడ్డి అన్నారు. ఇండియన్ ఫౌల్ట్రి ఎక్విప్‌మెంట్ మానుఫ్యాక్చరర్స్




బుధవారం మాదాపూర్‌లో పౌల్ట్రి ఎక్స్‌ఫోను ప్రారంభించిన చేవెళ్ల ఎంపి డాక్టర్ రంజిత్‌రెడ్డి


అసోసియేషన్ ఆద్వర్యంలో మాదాపూర్ ఎక్స్‌ఫోను యంపీడాక్టర్ రంజిత్‌రెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి కేసీఆర్ నేతృత్వంలో తెలంగాణ ప్రభుత్వం ఫౌల్ట్రీ పరిశ్రమ అభివృద్ధి కొరకు సహాకరం అందిస్తూనే అన్ని రకాలుగా తమ వంతు కృషిచేస్తుందన్నారు. ఈ సందర్భంగా కేసీఆర్‌కు ఆయన దన్యవాదాలు తెలిపారు దేశంలో ప్రోటిన్ లోపం పోషకాహార లోపాన్ని అధిగమించాలంటే ఫౌల్ట్రి ఇండస్ట్రీస్‌తోనే సాద్యమవుతుందన్నారు. కరోనా, ఇతర సమస్యల వల్ల కోళ్ల పెంపకం, గుడ్ల ఉత్పత్తి లాంటి వాటిలో నష్టం ఎక్కువగా ఉందని, పౌల్ట్రి రైతులకు వ్యవసాయ హోదా కల్పించి సబ్సిడిలు ఇవ్వాలని పౌల్ట్రి పరిశ్రమల రైతుల పక్షాన కేంద్ర ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో పౌల్ట్రి పరిశ్రమకు చెందిన ప్రతినిదులు డాక్టర్ తిరుపతిరెడ్డి, హర్షరెడ్డి, రాంరెడ్డి,పౌల్ట్రీ రైతులు తదితరులు పాల్గొన్నారు.

## ముసారు వానకు కొండపై తగ్గని భక్తులు

**తిరుమల,నవంబరు 23 ప్రభాతవార్తప్రతినిధి:** పవిత్రమైన కార్తీకమాసంలో చిరుజల్లులతో కూడిన ముసారు వాన కురుస్తున్నా తిరుమలలో భక్తుల రద్దీ తగ్గడం లేదు. బుధవారం ఉదయానికి సామాన్యభక్తులు స్వామివారి దర్శనానికి 24గంటలుపాటు నిరీక్షించాల్సిన అవసరం ఏర్పడింది. తిరుమలకు చేరుకున్న భక్తులకు కంపార్టుమెంట్లకే పరిమితమయ్యారు. పవిత్రమైన మాసం కావడంతో కాలినడకన కూడా ఎక్కువగా వస్తున్నారు.

## జైల్లో సరైన ఆహారం లేదని కోర్టును ఆశ్రయించిన ఆప్ మంత్రి సత్యేందర్ జైన్

### జైలుగదిలో పండ్లు,సలాడ్లతో విడియో వైరల్



**న్యూఢిల్లీ, నవంబరు23:** జైల్లో ఉన్న ఆప్‌మంత్రి సత్యేందర్ జైన్‌ను వివాదాలు చుట్టుముడుతూనే ఉన్నాయి. అక్కడ ఆయనకు ప్రత్యేక వసతులు అందుతున్నాయంటూ మరో వీడియో వెలుగులోకి వచ్చింది. మతవిశ్వాసాలకు అనుగుణంగా తనకు తగిన ఆహారం అందించడం లేదంటూ జైన్ కోర్టును ఆశ్ర యించిన నేపథ్యంలో ఈ వీడియో బయటకు వచ్చింది. మంత్రి జైలు గది సిసి టివి దృశ్యాల్లో ఆయనకు సలాడ్లు,పండ్లు, ఇతర ఆహారం అందుతున్నట్లు కనిపి స్తోంది. ఈ ఫుటేజ్ జైన్ ఆరోపణలను నిర్ద్వంద్వంగా తోసిపుచ్చుతోందని జైలు వర్గాలు వ్యాఖ్యానించాయి. ఆయన చెపుతున్నట్లు 28 కేజీలు తగ్గలేదని, పైగా 8 కేజీలు పెరిగారని పేర్కొన్నాయి. తన విశ్వాసాలకు అనుగుణంగా తనకు ఆహారంఅందించేలా అధికారులకు ఆదేశాలు ఇవ్వాలనిఆయన కోర్టును ఆశ్రయించారు.తాను అరెస్టయిన దగ్గరి నుంచి జైలు అధికా రులు ఆహారం, ఔషధాలు నిరాకరిస్తున్నారంటూ మంత్రి పిటిషన్‌లో పేర్కొన్న సంగతి తెలిసిందే.

## సొనాలి ఫొగట్ హత్యకేసులో సిబిఐ 500 పేజీల ఛార్జిషీట్



**న్యూఢిల్లీ, నవంబరు 23:** బిజెపినేత టిక్‌టాక్ స్టార్ సోనాలి ఫొగట్ మరణానికి సంబంధించి 500 పేజీల ఛార్జిషీటును దర్యాప్తుసంస్థ సిబిఐ గోవాలోని మపూసాకోర్టుకు నివేదించింది. సుధీర్ సాంగ్వాన్;సుఖ్వీందర్‌సింగ్‌లకు ఈ హత్యలో ప్రమేయంఉందని నిర్ధారించారు. కోర్టు ఈ కేసు విచారణను డిసెంబరు ఐదవతేదీకి వాయిదా వేసింది. ఫొగట్ కుటుంబం హర్యానా లోని హిసార్‌లో నివసిస్తోంది. ఆమె మృతిపై సిబిఐ దర్యాప్తుచేయాలన్న డిమాండ్‌తో గోవా పోలీసులు ఈకేసును సిబిఐకి నివేదించారు. సిబిఐ టీమ్ వెంటనే ఫోరెన్సిక్ నిపుణులతో ఆప్రాంతానికి చేరి మొత్తం అధ్యయనంచేసింది. గ్రాంట్ లియోనీ రిసార్టును సందర్శించి ఫొగట్, ఆమె ఇద్దరు సహచరులు బసచేసిన ప్రాంతాన్ని కూడా పరిశీలించింది. అలాగే కర్లీస్ నైట్‌క్లబ్‌లో ఫొగట్ పార్టీలో పాల్గొన్న ప్రదేశాలను కూడా పరిశీలించారు. 43ఏళ్ల ఫొగట్ గత ఆగస్టు22వ తేదీ రాత్రి చనిపోయిన స్థితిలో తీసుకువచ్చారని వైద్యులునిర్ధారించారు. గోవాకు ఆమె సాంగ్వాన్, సుధీర్‌లతో ఒకరోజుముందే వచ్చారు. రెస్టారెంట్‌కు సంబంధించిన సిసిటివి ఫుటేజినిచూస్తే వారిద్దరే ఆమెకు ఎస్కార్టుగా రెస్టారెంట్‌నుంచి తీసుకువెళ్లడం కనిపించింది.

## మత్తుకు బానిసై కుటుంబాన్నే కడతేర్చాడు



**న్యూఢిల్లీ, నవంబరు 23:** మత్తుకు బానిసగా మారిన ఒక యువకుడు తన మొత్తం కుటుంబాన్ని హత్య చేసాడు. డ్రగ్స్‌కు బానిస అయి పునరా వాస కేంద్రం నుంచి తిరిగి వచ్చి ఈ ఘాతుకానికి పాల్పడ్డాడు. కేశవ్ అనే 25 ఏళ్లయువకుడు తన తల్లితండ్రులు, సోదరి, నాయనమ్మలతో గొడవపడి వారిని చంపేసినట్లు పోలీసులు తెలిపారు. ఇంట్లోనే మృతదేహాలు కనిపించడంతో పరిసరవాసుల ఫిర్యాదులతోపోలీసులు కేశవ్‌ను అరెస్టుచేసారు. వాయవ్య ఢిల్లీలోని పాలమ్‌లో ఈసంఘటన చోటుచేసుకుంది. ఇల్లుమొత్తం రక్తంతో తడిసిందని పోలీసులు చెప్పారు. పదునైన ఆయుధంతో వారి గొంతుకలను కోసి, అనేకసార్లు వారిని పొడిచినట్లు హత్యల తీరు స్పష్టంచేసింది. 75 ఏళ్ల దీవానాదవి, తండ్రి దినేష్, తల్లిదర్శన, సోదరి ఊర్వశిలు కూడాచనిపోయినవారిలో ఉన్నారు. వారి మృతదేహాలు వేరువేరు గదుల్లో ఉన్నాయి. బాత్‌రూమ్‌లో తల్లితండ్రుల శవాలు కనిపించాయి. సోదరి, నాయనమ్మ మృతదేహాలు వేరువేరు గదుల్లో పడేసాడు. నెలరోజులక్రితమే గుర్‌గావ్‌లో ఉద్యోగంచేస్తూ వదిలేసి కేశవ్ వచ్చాడు. దీపావళినుంచి నిరుద్యోగిగా కొనసాగుతున్నాడు. రానురాను డ్రగ్స్‌కు బానిసగా మారి కుటుంబంతో తరచూ గొడవలు పడి చివరికి వారిని అంతంచేసాడు. రాత్రిపదిన్నర గంటలప్రాంతంలో అరుపులు కేకలు రావడంతోపరిసరాల వాసు లు అప్రమత్తం అయ్యారు. అదేభవనంలో వారి బంధువులు కూడా ఉం డటంతో వారు పోలీసులను పిలిచారు. ఇంట్లోనే ఉన్న కేశవ్ తప్పిం చుకునేం దుకు యత్నించినా బంధువులు పట్టుకుని లోపలే ఉంచారు. పోలీసులు సంఘ టనాస్థలానికి చేరి మృతదేహాలను గుర్తించారు.

తెలంగాణ ప్రభుత్వం
అటవీ శాఖ
ఇ-ప్రొక్యూర్‌మెంట్ ప్రకటన

T.No.01/2022-23/S5, తేది: 21.11.2022

నల్గొండ డివిజన్, నల్గొండ రేంజ్, సెక్షన్ నల్గొండ బీట్ యొక్క గొల్లగూడ-I RF వద్ద, CAMPA-NPV-అటవీ సంరక్షణ కాంపోనెంట్ క్రింది 2022-23 సంవత్సరానికి ఫారెస్ట్ బీట్ ఆఫీసర్ క్వార్టర్ నిర్మాణం నిమిత్తం ఆన్‌లైన్ టెండర్ కోరబడుతున్నది. అంచనా కాంట్రాక్ట్ విలువ: రూ.29.608 లక్షలు. బిడ్ డాక్యుమెంట్ డౌన్‌లోడింగ్ 26.11.2022 నుండి చివరి తేది: 10.12.2022 మ.3.00 గం. టెక్నికల్ బిడ్ తెరుచుట: 10.12.2022 మ.3.30 గం. ప్రైస్ బిడ్ తెరుచుట: 10.12.2022 సా.4.00 గం. తదుపరి వివరాలు https://tender.telangana.gov.in వద్ద.

సం/- ఫారెస్ట్ డివిజనల్ ఆఫీసర్, నల్గొండ

DIPR.No.2384-DP/CL/Advt/1/2022-23, తేది: 23.11.2022

**GOVERNMENT OF INDIA : MINISTRY OF DEFENCE**
**EX-SERVICEMEN CONTRIBUTORY HEALTH SCHEME**
**STATION HQ (ECHS CELL), SECUNDERABAD**

**EMPLOYMENT NOTICE**

1. ECHS invites applications to engage following Non-Medical staff on contractual basis in 16 x ECHS Polyclinics under the AOR of HQ TASA, Secunderabad for a period of 12 Months for ESMs and Widows of ESM and 11 Months for Civilian candidates at various locations as given below:-

| Appointment | Minimum Qualification | Salary (Rs) | Vacancies | Location of Vacancies (ECHS Polyclinics) | Interview Date |
|---|---|---|---|---|---|
| Chowkidar | 8th Class or GD Trade for Armed Forces | 16,800/- | 04 | 01 x Anantapur, 01 x Guntur, 01 x Mahabubnagar & 01 x Secunderabad-II (Monda Market) | 19 Dec 22 |
| Driver | 8th Class/Class-I MT Driver (Armed Forces) | 19,700/- | 03 | 01 x Eluru, 01 x Giddalur & 01 x Guntur | |
| Safaiwala | Literate | 16,800/- | 10 | 01 x Anantapur, 01 x Eluru, 01 x Golconda, 01 x Gulbarga, 01 x Kadapa, 01 x Karimnagar, 01 x Khammam, 01 x Mahbubnagar, 01 x Secunderabad-I (Trimulgherry) & 01 x Secunderabad-II (Monda Market) | 20 Dec 22 |
| Female Attendant | Literate | 16,800/- | 01 | 01 x Gulbarga | |
| IT Network Technician | Diploma/Certificate/Equivalent in IT Networking & Computer Application. | 28,100/- | 01 | 01 x Regional Centre, Hyderabad | |
| DEO | Graduate/Class-I Clerical Trade (Armed Forces) | 28,100/- | 02 | 01 x Secunderabad-I (Trimulgherry) & 01 x Regional Centre Hyderabad | 21 Dec 22 |
| DEO | Graduate/Class-I Clerical Trade (Armed Forces) | 19,700/- | 03 | 01 x Golconda, 01 x Guntur & 01 x Vijayawada | |
| Clerk | Graduate/Class-I Clerical Trade (Armed Forces) | 16,800/- | 10 | 01 x Anantapur, 01 x Eluru, 01 x Golconda, 01 x Kadapa, 01 x Karimnagar, 01 x Kurnool 01 x Mahbubnagar, 01 x Nellore, 01 x Regional Centre, Hyderabad & 01 x Secunderabad-II (Monda Market) | |

2. **For Terms & Conditions, Application Form & Remuneration**. For detailed qualifications, work experience, age limits and other eligibility criteria, kindly see www.echs.gov.in>Polices>SOPs>General SOP/CO ECHS COMPENDIUM 2022. Application Form can be collected from nearest Station Headquarters or ECHS Polyclinic. For additional details, contact on Tele No 7382361574 & email ID : echsstnhqsecbad@gmail.com. Preference will be given to the Ex-Servicemen. **3. Submission of Applications. Station HQ ECHS Cell, c/o Bison URC Complex, Nag Mandir Road, Trimulgherry Post, Secunderabad 500015 Telangana State. 4. Last Date of Receipt of Applications. 07 December 2022.** No online applications will be accepted 5. **Interview Date, Timing & Venue**. Candidates must reach **Headquarters Telangana & Andhra Sub Area, Secunderabad at 08:00hrs** on the day of the interview. **6.** Only candidates meeting the Qualitative Requirements should apply. **7.** Attach photocopy of all documents alongwith the application form. **8.** Candidates must bring all the original certificates, marks sheets of 10th, 10+2 & graduation/post-graduation/ diploma/any other course, work experience, proof of identity (Aadhar, Passport etc) and discharge book, PPO, Service Records and two PP size colour photographs at the time of interview. **9.** No TA/DA is admissible. **10.** Knowledge in Computers is desirable. **11.** In the event of any posts falling vacant due to resignation/illness of present employees in any Polyclinic of HQ TASA between the date of publication of this notice and date of interview, the same will also be filled up through this interview of which the advertisement shall be given in all ECHS Polyclinics, Unit Run Canteens and Army Placement Node.

వార్త

ఎవరైనా చక్రవర్తిగా, రాజుగా, న్యాయమూర్తిగా జీవించవచ్చుగాని మనిషిగా అతను మరణించి తీరాలి.

-డేనియల్ వెబ్‌స్టర్

# నిరుద్యోగ భూతం!

యువతే జాతి పురోగతికి మూలాధారం. నేటి యువతీయువకులే రేపటి దేశ భవిత నిర్ణేతలు. యువజన శక్తియుక్తులే దేశాభివృద్ధికి బాటలు అంటూ దశాబ్దాల తరబడి పెద్దలు పదేపదే చెబుతూనే ఉన్నారు. దేశవ్యాప్తంగా యువజన అభ్యున్నతికి లక్షలాది కోట్ల రూపాయలు వెచ్చిస్తూనే ఉన్నారు. కానీ ఆశించిన ఫలితాలు కన్పించడం లేదు. యువజనుల్లో రోజురోజుకు నిరుత్సాహం పెరిగిపోతున్నది. దేశవ్యాప్తంగా నిరుద్యోగం ప్రబలిపోతున్నది. నిరక్షరాస్యులైన యువతీయువకులే కాదు ఉన్నత చదువులు అభ్యసించిన వారుకూడా నిరాశానిస్పృహలకు లోనవుతున్నారు. నగరాల్లో, పట్టణాల్లో ఉన్న యువతీయువకుల పరిస్థితి ఇందుకు మినహాయింపు కాకపోయినా దేశప్రగతికి పట్టుగొమ్మలైన గ్రామీణ ప్రాంతాల్లో ఉన్న యువతీయువకుల పరిస్థితి అత్యంత అగమ్యగోచరంగా మారిపోతున్నది. చదవిన చదువులకు తగ్గట్టుగా ఉపాధి దొరక్కపోయినా కనీసం జీవించడానికి అవసరమైన కనీస సంపాదనకు నోచుకొని దుర్భర పరిస్థితుల్లో దేశవ్యాప్తంగా కోట్లాదిమంది కొట్టుమిట్టాడుతున్నారు. డిగ్రీ, పోస్టుగ్రాడ్యుయేషన్ పూర్తిచేసి గ్రామాల్లో రోజువారీ వ్యవసాయ కూలీలకు వెళ్లలేక ఒకవేళ పరిస్థితుల ప్రభావంతో కూలికి వెళ్లినా అలవాటులేని కష్టం చేయలేక యువతీయువకులు పడుతున్న ఇబ్బందులు అన్నీఇన్నీ కావు. పనిచేసే శక్తి ఉంది. ఉన్నంతలో కొద్దోగొప్పో మేధాశక్తి ఉంది. కష్టపడి పనిచేయాలనే ఉత్సాహం ఉంది. సంఘంలో తమకు ఒక స్థానం సంపాదించుకోవాలనే తపన ఉంది. అయినా ఏ ఆధారం దొరక్క నిరుత్సాహంగా అర్థాకలితో అసంతృప్తితో అల్లాడిపోతున్నారు. ఇకపోతే ఇంజినీరింగ్, మెడికల్ చేసిన అత్యంత ప్రతిభావంతులైన యువతీయువకులు విదేశాలకు వెళ్లిపోతున్నారు. లక్షలాదిరూపాయలు ఇక్కడి ప్రజల ధనంతో తాము చదువుకున్నామన్నది వారికి కూడా తెలుసు. ఇక్కడ ప్రజల డబ్బుతో చదివి ఈ ప్రాంత ప్రజలకు సేవలు అందించాల్సిన యువతరం ఏదోరకంగా విదేశాలకు వెళ్లి తమ విజ్ఞానాన్ని మరింత పెంపొందించుకొని అక్కడే సేవలు అందించడానికి ఆరాటపడుతున్నారు. ఇలా విదేశాలకు వెళ్లుతున్నవారిలో ప్రపంచ వ్యాప్తంగా చూసినా మనదేశంలో అగ్రస్థానంలో ఉంది. అందులో తెలుగురాష్ట్రాలు అగ్రపీఠంలో ఉన్నాయి. వీరంతా ఎందుకు వెళ్తున్నారనేది ప్రత్యేకించి చెప్పాల్సిన అవసరం లేదు. ఒకవేళ వీరంతా ఇక్కడ సేవలు అందించాలనుకున్నా వారికి తగిన వసతులు, వేతనాలు చెల్లించడంలో కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు విఫలమవుతున్నాయనేది కాదనలేని వాస్తవం. స్వయం ఉపాధి పథకాల ద్వారా కొందరికి చేయూత లభిస్తున్నా ఆర్థిక, రాజకీయ అండదండలున్నవారే అధికశాతం దక్కించుకోగలుగుతున్నారు. రాజకీయ పార్టీలకు ఉద్యోగాల కల్పన అనేది ఒక ఎన్నికల నినాదంగా మిగిలిపోయింది.రాబోయే దశాబ్దంలో ఇరవైఐదు కోట్ల ఉద్యోగాలు సృష్టిస్తామన్న స్పష్టమైన హామీతో నరేంద్రమోడీ నాయకత్వంలోని బిజెపి 2014 అధికారంలోకి వచ్చింది. కానీ ఏమేరకు ఆ వాగ్దానాన్ని పూర్తి చేసిందో అర్థంకాదు. మొన్న మార్చి 2020 నాటికి దేశంలో వివిధ ప్రభుత్వవిభాగాల్లో దాదాపు తొమ్మిదిన్నర లక్షల ఉద్యోగాలు ఖాళీగా ఉన్నట్లు కేంద్రప్రభుత్వమే ప్రకటించింది. ఏ విభాగాన్ని తీసుకున్నా దేశవ్యాప్తంగా లక్షల సంఖ్యలో ఉద్యోగాలు ఖాళీగా ఉన్నట్లు స్పష్టం చేస్తున్నాయి. ఒకపక్క కనీస ఆరోగ్యవసతులు అందక దేశంలో లక్షలాది మంది మరణిస్తుంటే మరొకపక్క ఆరోగ్యరంగంలో దాదాపు నాలుగున్నర లక్షల వైద్యులు సహాయక సిబ్బంది ఉద్యోగాలు ఖాళీగా ఉన్నట్లు అధికార అంచనాలే వెల్లడిస్తున్నాయి. కొవిడ్ కష్టకాలంలో సామాన్యులు సైతం ఎంతటి ఇబ్బందులు ఎదుర్కొన్నారో ప్రత్యేకంగా చెప్పక్కర్లేదు. ఇక విద్యారంగంలో ఖాళీలకు అంతే లేకుండాపోతున్నది. పదవీవిరమణ చేసిన స్థానాల్లో భర్తీ జరగడంలేదు. ఇక నాణ్యమైన విద్యాబోధన ఎలా వస్తుందో అర్థంకాదు. పోలీసు, న్యాయవ్యవస్థ శాఖల్లోనూ ఖాళీల సమస్య తీవ్రంగానే ఉంది. ప్రతి లక్ష జనాభాకు 195 మంది పోలీసు సిబ్బంది ఉండాలని అధికార లెక్కలు స్పష్టం చేస్తుంటే వాస్తవంగా ఉన్నది 155 మంది మాత్రమే. ఆంధ్రప్రదేశ్‌లో లక్ష జనాభాకు 141 పోలీసు పోస్టులు మంజూరు చేసినా వాస్తవంగా 113కి మించి లేదు. ఇక తెలంగాణలో లక్ష జనాభాకు 209 పోస్టులు మంజూరు అయినా ప్రస్తుతం ఉన్నది 130మంది మాత్రమే. న్యాయవ్యవస్థ పరిస్థితి కూడా ఇందుకు భిన్నంగా లేదు. పెరుగుతున్న జనాభాకు, అవసరాలకు అనుగుణంగా పోస్టులు పెంచకపోతేపోయారు ఉన్నపోస్టులు భర్తీ చేయకుండా ఖాళీలు పెంచుకుంటూపోతున్నారు.భారత్‌లో ఆర్థిక సంస్కరణలు, ప్రైవేటీకరణ చేపట్టి మూడు దశాబ్దాలు గడిచిపోయినా నేటికీ నిరుద్యోగ భూతం దేశాన్ని పట్టిపీడిస్తూనే ఉంది. ప్రభుత్వ ఉద్యోగం సంపాదించడం అనేది నిరుద్యోగులకు తీరని కలగా మిగిలిపోతున్నది. ఏదిఏమైనా రానురాను నిరుద్యోగభూతం భారత్‌లో విజృంభించిపోతుండడం ఆందోళన కలిగించే అంశం. అందరికీ ప్రభుత్వ ఉద్యోగాలు కల్పించడం అనేది సాధ్యం కాదు. అందులో మరోవాదనకు తావులేదు. కానీ వారు జీవించడానికి ఏదోఒక ఉపాధి కల్పించాల్సిన బాధ్యత పాలకులపై ఉంది. ఇప్పటికైనా అటు కేంద్రం,ఇటు రాష్ట్ర ప్రభుత్వాలు కళ్లు తెరవాలి. యువజనుల్లో ఆత్మవిశ్వాసం పెంచాలి.ఇందులో ముఖ్యంగా ప్రభుత్వ వైఖరిలో మార్పు రావాలి. నవభారత నిర్మాణానికి ఉద్యమించి దేశకీర్తిప్రతిష్టలను ఇనుమడింపచేయాల్సిన పవిత్రబాధ్యతతో ముందుకు నడవాల్సిన యువతరం ఇలా నీరసించి, నిరుత్సాహంలో మునిగితేలడం దేశానికి ఏమాత్రం క్షేమంకాదు.



అపరిపక్వ మనస్సు ఒక జీవి నుండి మరొక జీవి వద్దకు గెంతుతూ పోతుంటే, పరిణతి చెందిన మనస్సు నింపాదిగా నిలబడుతుంది.

హారీ ఏ ఓవర్‌స్ట్రీట్



చిలుక పలుకుల్లాగా మనం ఎన్నో వల్లెవేస్తూ వాటిని ఆచరించకపోవడానికి శారీరక బలహీనత, బలహీనమైన మనస్సులే ప్రధానకారణం.

స్వామి వివేకానంద

# ప్రజావాక్కు

## గన్నీ బ్యాగ్‌ల కొరత

రాష్ట్రవ్యాప్తంగా ధాన్యం కొనుగోలు ప్రారంభం అయింది. కానీ గన్నీ బ్యాగులకొరత వల్లధాన్యం కాంట కోసం వ్యవసాయదారులు రోజుల తరబడి వేచి చూస్తూఉన్నారు. ఇప్పుడే వీని కొరత వుంటే రాబోయేరోజుల్లో సమస్య ఎక్కువగా ఉంటుంది. రాష్ట్రంలోఅక్టోబర్ నెలచివరి వారంనుండి వరి కోతలు మొదలు అయినాయి. పౌర సరఫరా అధికారులు కొనుగోళ్లకి తగ్గట్టుగా గన్నీ బ్యాంకులు సిద్ధం చేయడంలో విఫలమైనారు. గత ఖరీఫ్ సీజన్‌లో వీని కొరత కారణంగా ధాన్యం కొనుగోలు ఆలస్యమైంది. ఈసారి సుమారు 70 లక్షలకుపైగా ఎకరాలలో వరి సాగు అయింది. కోటి మెట్రిక్ టన్నులకు అధికంగా ధాన్యం దిగుబడి వస్తుంది అని భావిస్తూ ఉన్నారు. ఈ గన్నీ బ్యాగుల సమస్యను అధిగమించడానికి చర్యలు తీసుకోవాలి.

-కామిడి సతీష్‌రెడ్డి, భూపాలపల్లిజిల్లా

## కులం కార్డు వాడకండి!

మాజీమంత్రి వసంత నాగేశ్వరరావు రాష్ట్రమంత్రివర్గంలో కమ్మ సామాజిక వర్గానికి ప్రాతినిధ్యం లేదంటూ వ్యర్థప్రేలాపనలకు దిగారు. వీరికి కులం తరపున మాట్లాడే హక్కు ఎవరిచ్చారు. వీరేమైనా కమ్మకుల సంఘం అధ్యక్షులా? మరేదైనా ప్రత్యేక అర్హత కలిగి ఉన్నారా? గత మూడున్నర సంవత్సరాల నుంచి పాలక పక్షంనుంచి కమ్మకులస్తులు అనేక అవమానాలు ఎదుర్కొంటున్నారు.సాక్షాత్తు ముఖ్యమంత్రే కుల ప్రస్తావనతో రాష్ట్ర ఎన్నికల కమిషనర్,సుప్రీంకోర్టు న్యాయమూర్తిపై ఆధారరహిత ఆరోపణలు, అసంబద్ధ వ్యాఖ్యలు చేశారు. పాలకపక్షం వారు సామాజిక మాధ్యమాల్లో, ఇతరత్రా కులంపేరుపెట్టి వెకిలి వ్యాఖ్యలు చేస్తున్నారు.రాజకీయ లబ్ధికోసం కల్పిత వార్తలతో ఇతర కులాల వారిని కమ్మకులంపైకి ఉసిగొల్పుతున్నారు. పాలనలో లోపాలను మీడియాలో ప్రచురిస్తే తప్పులు సరిదిద్దుకోకుండా కులం బురద పూస్తున్నారు.

-జి.రామకృష్ణ, ముస్తాబాద, కృష్ణాజిల్లా

## సముద్రజలాల కాలుష్యం అరికట్టాలి

తీర ప్రాంతాల్లో ఇష్టానుసారం ఏర్పాటుచేస్తున్నపలు ఫార్మా కంపెనీలు రసాయన వ్యర్థాలను సముద్రంలోకి విడిచిపెడుతుండడంవల్ల మత్స్య సంపద నశించిపోతుంది. తద్వారా మత్స్యకారుల జీవనానికివిఘాతం ఏర్పడుతుంది. పట్టణాల్లో చెత్తాచెదారాన్ని,ప్లాస్టిక్ వ్యర్థాలను టన్నులకొద్దీ ట్రాక్టర్ల ద్వారాతెచ్చి నిత్యంసముద్రాలలో పడవేయడంతో సముద్ర జలాలుకాలుష్యం అవుతున్నాయి. సంబంధిత అధికారులు స్పందించి సముద్రజలాల కాలుష్యం అరికట్టగలరు.

-తూలుగు రమణారావు, విజయనగరం జిల్లా

## ర్యాగింగ్‌కు పాల్పడడం దురదృష్టకరం

రాష్ట్రంలోని విద్యాసంస్థల్లో ర్యాగింగ్ మళ్లీ వెలుగుచూడటం ఆందోళనకర విషయం. కళాశాలలు, విశ్వవిద్యాలయాల్లో కింది తరగతి వారిని శారీరకంగా,మానసికంగా పైతరగతి విద్యార్థులు వేధిస్తూ పైశాచిక ఆనందం పొందడం దురదృష్టకరం. ఇలాంటి ఘటనలు శంకర్ పల్లి రాజేంద్రనగర్, బాసర ఆర్జీయూకేటీలో ఈ నెలలోనే మూడు చోటు చేసుకోవడం ర్యాగింగ్ తీవ్రత ఎలాఉందోఅద్దంపడుతోంది.దీన్నికట్టుదిట్టం చేయడానికి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల మార్గదర్శకాలు కఠినంగా అమలు చేయాలి. ర్యాగింగ్‌కు పాల్పడిన విద్యార్థులను ఎక్కడా చదువుకోకుండా జీవితకాలం నిషేధం విధించాలి. ఏ విద్యాసంస్థల్లో చేర్చుకోకుండా ఆదేశాలివ్వాలి. అంతేకాకుండా విచారణ జరిపి జైలు శిక్ష, జరిమానా బేషరతుగా విధించాలి.

-తలారి గణేష్, వెల్లంకి, యాదాద్రిజిల్లా

## ప్రజాధనం వృధాకాదా?

రాష్ట్ర ప్రభుత్వం గత ప్రభుత్వం చేపట్టిన వివిధ దశల్లో ఉన్న ఏ ఒక్క ప్రాజెక్టును పూర్తిచేయకుండా ఏవేవో సాకులు చెబుతూ కాలయాపన చేయడంతో ఎంతో ప్రజాధనంవృధా అవుతున్నది. రాజధాని అమరావతిలో అన్నీపాడు పెట్టారు. వివిధ దశల్లో ఉన్న 30లక్షల గృహ నిర్మాణాలను పూర్తిచేయలేదు. పోలవరం ప్రాజెక్టు విషయంలో కూడా కుప్పిగంతులు వేస్తున్నారు. ఆయా నిర్మాణాలు రాష్ట్రప్రగతి కోసం, ప్రజల అవసరాల కోసం ప్రజల డబ్బుతో చేపట్టినవి.పాలకుల్లో విజ్ఞతలోపించివితండ, బాధ్యతారాహిత్య వాదనలతో తిరోగమన విధానాలతో రాష్ట్రాని భ్రష్టుపట్టించారు. ఈవిధంగా ప్రజావ్యతిరేక పాలన సాగుతు న్నా ఏ మేధావీ నోరువిప్పడంలేదు.వారి రహస్యఎజెండాఏమిటో మరి?

-జి.రామకృష్ణ, ఏలూరు, ఏలూరుజిల్లా

## మంచి సినిమాలు రావాలి

ఎంత కాదనుకున్నా సినిమా, క్రికెట్ మన జీవితంలో ఒక భాగం అయ్యాయి. సినీ పరిశ్రమపై ఆధారపడి వేలాది మంది ప్రత్యక్షంగా, లక్షలాదిమంది పరోక్షంగా ఉపాధి పొందుతున్నారు. మంచి సినిమాలు వస్తే జనం వాటిని ఆదరిస్తారు. మంచి కథ, కథనం లేకపోతే భారీ బడ్జెట్‌తో తీసిన చిత్రాలు అయినా పరాజయాన్ని మూటగట్టుకుంటాయి. సమాజంలో ఎన్నో సమస్యలు ఉన్నాయి. వీటిపైన సినిమాలు తీస్తే ప్రేక్షకులు తప్పకుండా ఆదరిస్తారు. ప్రేక్షకులకు ఒక మంచి మెసేజ్ ఇచ్చే సినిమాలు వస్తే యువత కూడా మంచిదారిలో పయనిస్తుంది.

-యం.రాంప్రదీప్, తిరువూరు

ఎడిట్ పేజీకి..


ఆర్థిక, సాంఘిక, రాజకీయ పరిణామాలకు సంబంధించిన విశ్లేషణాత్మక వ్యాసాలు పంపగోరేవారు ఈ కింది ఈ మెయిల్ చిరునామాకు పంపగలరు. e-mail : editpage@vaartha.com

# రిజర్వేషన్లలో 'వెనుకబాటు'ను సమీక్షించాలి

*గతంలో స్థానిక పరిపాలనాసంస్థల్లో ఓబిసిలకు రిజర్వేషన్లు,విద్యా,ఉద్యోగాలలో వ్యవసాయకులాలు, మతపరమైన మైనారిటీలకు రిజర్వేషన్లతోసహా వివిధ సామాజిక విధానాలను అమలుపరచడంలో మొత్తంకల్పించే రిజర్వేషన్లు 50 శాతం మించకూడదని గతంలోనే ఆయా రాష్ట్రాల హైకోర్టులు స్పష్టం చేశాయి. ఇప్పుడు సుప్రీంకోర్టు ఇచ్చినతీర్పు ఆ గరిష్ట పరిమితిని పట్టించుకోనట్లే కదా! ఇటువంటి పరిస్థితుల్లో అగ్రకుల పేదలకు, ఆర్థిక వెనుకబాటుతనం ప్రాతిపదికన రిజర్వేషన్లు కల్పించడం అణగారిన సామాజిక వర్గాల అభ్యున్నతికై అమలుపరుస్తున్న అనుకూల చర్యల పరిస్థితి విచ్ఛిన్నమవ్వడానికి దారితీసే ప్రమాదం ఎంతైనా ఉంది.*

చిమ్మె.జాన్‌బర్నబాస్

విద్యలో, ఉద్యోగాలలో పదిశాతం రిజర్వేషన్ అగ్రకుల పేదలకు ఇవ్వడం రాజ్యాంగబద్ధమేనంటూ 7నవంబర్ 2022న భారత సర్వోన్నత న్యాయస్థానం సుప్రీంకోర్టు రాజ్యాంగ ధర్మాసనం చారిత్రాత్మకమైన తీర్పునిచ్చింది. ఈ కోటా రాజ్యాంగ మౌలిక స్వరూపాన్ని ఏ విధంగానూ దెబ్బతీయదనీ, రాజ్యాంగ విలువలకు కట్టుబడే ఉందనే భావనతో ఐదుగురు సభ్యులతో కూడిన ధర్మాసనం తీర్పునిచ్చింది. జనహిత్ అభియాన్ వర్సెస్ యూనియన్ ఆఫ్ ఇండియా కేసులో సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పు భిన్నాభిప్రాయాలతో కూడుకొన్నది. ఐదుగురు జడ్జీలలో ఇద్దరు ఇచ్చే తీర్పులో తమ వ్యతిరేకతను కూడా తెలియచేశారు.మెజారిటీ నిర్ణయం మేరకు తీర్పును చీఫ్ జస్టిస్ ఆఫ్ ఇండియా జస్టిస్ యు.యు లలిత్ నేతృత్వంలో దినేశ్ మహేశ్వరి వెల్లడి చేశారు. ప్రధాన న్యాయమూర్తి ఎస్‌సి/ఎస్‌టి/ఒబిసి పేదలను విస్మరించడం సరికాదనే భావనతోనే ఉన్న ఇద్దరు సభ్యులలో ఒకరు. మరొకరు జస్టిస్ రవీంద్ర భట్. వీరు 103వ రాజ్యాంగ సవరణ రాజ్యాంగ మౌలిక స్వరూపాన్ని ఉల్లంఘిస్తోందని పేర్కొన్నారు. సమాన అవకాశాలు ప్రయోజనాలు కల్పించడానికి రిజర్వేషన్లను ఒక శక్తివంతమైన ఆయుధంగా రూపొందించారు. ఇప్పుడు కొత్తగా ఆర్థిక కొలమానాల ఆధారంగా రిజర్వేషన్లు ప్రవేశపెట్టడం ఆమోదయోగ్యమే. అయితే ఎస్‌సి/ఎస్‌టి/ఒబిసిలు ఇప్పటికే రిజర్వేషన్ ఫలాలు పొందుతున్నారన్న ఒకే కారణంతో వారిని ఈ రిజర్వేషన్ల నుంచి మినహాయించడం కొత్తగా అన్యాయం చేయడమే. వీరు సమాజంలో నిరుపేదలుగా ఉన్నప్పటికీ ఇతరుల పేరుతో ఈ రిజర్వేషన్ల పరిధి నుంచి మినహాయించారు. వాస్తవానికి కులం, తరగతితో సంబంధం లేకుండా అత్యంత నిరుపేదలను దీని పరిధిలోనికి తీసుకోవాల్సి ఉండగా, ఇప్పుడు కేవలం అగ్రకులాలకు మాత్రమే అవకాశం కల్పించినట్లయింది. రాజ్యాంగపరంగా వెనుకబడిన తరగతులుగా గుర్తింపు పొందిన ప్రజలను పూర్తిగా ఈ రిజర్వేషన్ల నుంచి విస్మరించడం వివక్ష తప్ప మరొకటి కాదు. ఇది సమానత్వ సిద్ధాంతాన్ని ధ్వంసం చేస్తోంది.అందువల్ల 103వ రాజ్యాంగ సవరణ ఏకపక్షంగా ఉంది అంటూ జస్టిస్ రవీంద్రభట్ తన భిన్నాభిప్రాయాన్ని తెలియచేశారు. దానికి చీఫ్ జస్టిస్ యుయు లలిత్ ఏకీభవించారు. మిగతా సభ్యులైన జస్టిస్ జె.బి. పార్ధీవాలా,జస్టిస్ దినేశ్ మహేశ్వరి, జస్టిస్ బేలా.ఎం.త్రివేదిలు అగ్రకులాలకు పది శాతం రిజర్వేషన్లు ఉండాలనే భావనతో ఉన్నప్పటికీ మొత్తం రిజర్వేషన్ల విధానం పట్ల తమతమఅభిప్రాయాలను తెలియచేశారు. 'సమాజంలో అసమానతలనేవి ఉన్నప్పుడు సమతుల్య సమాజాన్ని సాధించే లక్ష్యంతో అందరినీ కలుపుకొని పోవడానికి ప్రభుత్వపరంగా తీసుకున్న దృఢమైన చర్యే రిజర్వేషన్ అని జస్టిస్ దినేశ్ మహేశ్వరి అభిప్రాయం వ్యక్తం చేశారు.అది సామాజికంగా, విద్యాపరంగా, వెనుకబడిన వర్గాలను ముందుకు తీసుకొని రావడానికి ఉద్దేశించిన పరికరమొక్కటే కాదు, ప్రతికూల పరిస్థితుల్లో ఉన్న ఏతరగతినైనా, వర్గాన్ని అయినా చేర్చుకొని వారి బలహీనతకు పరిష్కారం చూపే మార్గం కూడా. ఈ నేపథ్యంలో కేవలం ఆర్థిక ప్రాతిపదికన రిజర్వేషన్లు కల్పించడం రాజ్యాంగంలోని ఏముఖ్యమైన లక్షణాన్నీ ఉల్లంఘించదు. ఇప్పుడున్న రిజర్వేషన్లకు అదనంగా ఆర్థికంగా బలహీనవర్గాలకు పదిశాతం రిజర్వేషన్లు కల్పించడం వలన 50శాతం రిజర్వేషన్ల పరిమితిని అధిగమించినప్పటికినీ అది రాజ్యాంగ సిద్ధాంతాలకు నష్టం చేకూర్చదు అని అన్నారు. ఇందుకు కారణం ఆ సీవింగ్ పరిధి మార్చడానికి వీలులేనిది కాకపోవడమే. ఆ సీవింగ్ కేవలం అధికరణం 15(4), 15(5), 16(4)ల కింద కల్పించిన రిజర్వేషన్లకు మాత్రమే వర్తిస్తుంది అని పేర్కొన్నారు.అలాగే జస్టిస్ జె.బి పార్ధీవాలా తమ అభిప్రాయాన్ని వ్యక్తం చేస్తూ రిజర్వేషన్లు అనేవి సామాజిక, ఆర్థిక న్యాయం చేయడానికి ఉన్నవి.అవి స్వార్థ ప్రయోజనంగా మారే అవకాశమివ్వకూడదు. వెనుకబడిన తరగతులకు చెప్పుకోదగ్గ స్థాయిలో





విద్య,ఉద్యోగాల్లో ఆమోదయోగ్యమైన ప్రమాణాలను అందుకున్నారు. అందువలన వారిని వెనుకబడిన తరగతుల జాబితాలోనుంచి తొలగించాలి. తద్వారా నిజంగా సాయం అవసరమైన వారిపై దృష్టి పెట్టడానికి వీలవుతుంది. ఇలాంటి పరిస్థితుల్లో వెనుకబడిన తరగతులను నిర్ధారించే మార్గాలను గుర్తించే విధానాలను సమీక్షించాల్సిన అవసరం చాలా ఉంది. స్వార్థ ప్రయోజనాలుగా మారేలా రిజర్వేషన్లు నిరవధికంగా కొనసాగకూడదు అంటూ పేర్కొన్నారు. అలాగే జస్టిస్ బేలా ఎం. త్రివేది అభిప్రాయం వ్యక్తం చేస్తూ పై ఇరువురి అభిప్రాయాలతో ఏకీభవించిన జస్టిస్ బేలా ఎం.త్రివేది రిజర్వేషన్లను పునఃపరిశీలించాల్సిన అవసరం ఉందని అన్నారు. 75ఏళ్ల స్వాతంత్య్రానంతరం సమాజ విస్తృత ప్రయోజనాలదృష్ట్యా మొత్తం రిజర్వేషన్లను పునఃపరిశీలించాలి. 2020లో 104వ రాజ్యాంగ సవరణ ద్వారా పార్లమెంట్,శాసనసభల్లో ఆంగ్లో ఇండియన్లకు రిజర్వేషన్లు రద్దుచేశారు. అదే తరహాలో రాజ్యాంగంలోని అధికరణ15,16 కింద కల్పించిన రిజర్వేషన్లు, ప్రాతినిధ్యాలకు నిర్దిష్ట గడువు విధిస్తే అది సమతుల్యమైన కుల,వర్గ రహితమైన సమాజానికి మార్గం సుగమమం చేస్తుంది అంటూ ఆమె తన అభిప్రాయాన్ని వ్యక్తపరిచారు. ఈ తీర్పు భారత సామాజిక, రాజకీయ పరిస్థితులకు అనుగుణంగా పాలకవర్గ దృక్పథానికి అనుకూలంగా కేంద్రంలో అధికారంలో ఉన్న రాజకీయ పార్టీ స్వభావానికి ప్రతిబింబించే విధంగా ఉన్నది. అందుకే భారతీయ జనతాపార్టీ పెద్దలు దీనిని స్వాగతించారు. భారత ఉన్నత న్యాయవ్యవస్థ చాలా కాలంగా అఫిర్మేటివ్ ఆక్షన్ లేదా కాంపెన్సేటరీ డిస్క్రిమినేషన్ భావనను సమర్థిస్తూ వచ్చింది. ముఖ్యంగాఎన్‌ఎమ్ థామస్ (1976), ఇంద్రసాహ్నీ (199జీ) కేసులలో వెలువరించిన తీర్పులు ఈ విషయంలో మైలురాళ్లుగానిలిచిపోయాయి. రాజ్యాంగ నిర్దేశిత సమానత్వసూత్రానికి అనుగుణంగా ఉన్నత న్యాయస్థానాలు ఆ తీర్పులు వెలువరించాయి. అయితే ఆ భావనను అమలు పరిచేందుకు కొన్ని కఠినషరతులు విధించాయి. అవి ఏమనగా లబ్ధిపొందే సామాజికబృందాన్ని తార్కింగా, నిర్ధాయకంగా నిర్వచించితీరాలి. ఆ సామాజిక సముదాయం ప్రతికూలతలు, అల్పప్రాతినిధ్యానికి గురవుతుందనడానికి గట్టిరుజువులు ఉండితీరాలి. రిజర్వేషన్ సదుపాయం కల్పించేందుకు ఇది తప్పనిసరి. రిజర్వేషన్ విధానంలో ఎటువంటి మార్పులు అయినాసరే వాటిపై మొత్తంగా విధించిన గరిష్ట పరిమితిని ఉల్లంఘించకూడదు. ఆమోదయోగ్యం కాని విధంగా అర్హత లేదా సమర్థతను కొత్తరిజర్వేషన్లు ప్రభావితం చేయకూడదు. ఈడబ్ల్యుఎస్ రిజర్వేషన్ల విషయంలో సుప్రీంకోర్టు రాజ్యాంగ ధర్మాసనం పైనాలుగు అంశాలను ఏమాత్రం పరిగణలోకి తీసుకోలేదనిపిస్తోంది.ఈడబ్ల్యుఎస్ కోటాలను సమకూర్చడంలోనూ,వాటివల్ల ఉత్పన్నమయ్యే సమస్యల గురించి అర్థం చేసుకోవడంలోనూ మెజారిటీ న్యాయమూర్తులు విఫలమైనట్లు అర్థం చేసుకోవచ్చు. వాస్తవంగా 2019లో ఈడబ్ల్యుఎస్ చట్టసవరణను తీసుకొచ్చిన తర్వాత ఒకసర్వే నిర్వహించారు. దేశవ్యాప్తంగా 445 ఉన్నత విద్యాసంస్థల విద్యార్థులలో 28 శాతానికిపైగా అగ్రకులాల పేదలే అని నిర్ధారణ అయింది. పూర్వనిబంధనల ప్రకారం కల్పించిన రిజర్వేషన్లకు నిర్దేశితగరిష్ట పరిమితి యధాతథంగా ఉంటుందనడం రాజ్యాంగ మౌలిక సూత్రాలకు విరుద్ధమైన విషయం. అది సమర్థనీయంకాదు. గతంలో స్థానిక పరిపాలనాసంస్థల్లో ఒబిసిలకు రిజర్వేషన్లు,విద్యా,ఉద్యోగాలలో వ్యవసాయకులాలు, మతపరమైన మైనారిటీలకు రిజర్వేషన్లతోసహా వివిధ సామాజిక విధానాలను అమలుపరచడంలో మొత్తంకల్పించే రిజర్వేషన్లు 50 శాతం మించకూడదని గతంలోనే ఆయా రాష్ట్రాల హైకోర్టులు స్పష్టం చేశాయి. ఇప్పుడు సుప్రీంకోర్టు ఇచ్చినతీర్పు ఆ గరిష్ట పరిమితిని పట్టించుకోనట్లే కదా! ఇటువంటి పరిస్థితుల్లో అగ్రకుల పేదలకు,ఆర్థిక వెనుకబాటుతనంప్రాతిపదికన రిజర్వేషన్లు కల్పించడం అణగారిన సామాజిక వర్గాల అభ్యున్నతికై అమలుపరుస్తున్న అనుకూల చర్యల పరిస్థితి విచ్ఛిన్నమవ్వడానికి దారితీసే ప్రమాదం ఎంతైనా ఉంది. కాబట్టి ఇప్పుడివ్వబడిన సుప్రీంకోర్టు తీర్పుపాలకవర్గ, హిందూ ఫాసిస్ట్ దృక్పథాన్ని ప్రతిబింబించే విధంగాఉన్నదని స్థూలంగా చెప్పవచ్చు.అయితే ప్రజాస్వామికవాదులు,ఆయాసామాజిక వర్గాలు ఈ తీర్పును తీవ్రంగా వ్యతిరేకిస్తున్నాయి. పేదల అభ్యున్నతికై కొత్త రిజర్వేషన్ సదుపాయాన్ని కల్పించామనే ఆర్థిక న్యాయాన్ని సుప్రీంకోర్టు వ్యక్తపరిచినప్పటికినీ, మొత్తం పేద ప్రజలలో 81.5 శాతంగా ఉన్న ఎస్సీ,ఎస్టీ, ఒబిసిలోని నిరుపేదలను ఆ రిజర్వేషన్ల నుంచి మినహాయించడం పేదలలోని నిరుపేదలకు సమాన అవకాశాలను, సామాజిక న్యాయాన్ని నిరాకరించడమే అవుతుంది. ఇదే అసలైన ప్రజాస్వామిక, రాజ్యాంగ బద్ధమైన సూత్రీకరణ. ●

(రచయిత:ఆంధ్రప్రదేశ్ హైకోర్టు అడ్వకేట్)

# సంపూర్ణ అక్షరాస్యత సాధన కోసం కృషి

మిద్దె సురేష్

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం పేద విద్యార్థుల సంక్షేమానికై నిరంతరం పరితపిస్తూ వారి బంగారు భవిష్యత్తుకై ప్రణాళికలు రూపొందిస్తూ విద్యాశాఖలో ఉన్నతమైన మార్పులు తీసుకువస్తుంది. పేద విద్యార్థుల కోసం కార్పొరేట్ స్థాయిలో ఇంగ్లీష్ మీడియంలో సకల వసతులతో గురుకులాల ద్వారా నాణ్యమైన విద్యను అందిస్తుంది తెలంగాణ సర్కారు. రాష్ట్రంలో వెనుకబడిన పేదవర్గాల వారికి ఉచిత విద్యను అందించాలని దృఢమైన సంకల్పంతో ముందుకుపోతూ రెసిడెన్షియల్ పాఠశాలలు వంటివి ప్రతియేటా పెంచుతూ ప్రభుత్వ పాఠశాలలో చదివే విద్యార్థులకు కూడా సకలవసతులు కల్పిస్తూ బడిపిల్లలు బడిలోనే ఉండే విధంగా కఠినమైన నిబంధనలు అమలు చేస్తుంది. తెలంగాణలో కొత్తగా సైనిక స్కూల్ కేంద్రీయ విద్యాలయాలు వ్యవసాయ కళాశాలలు హెల్త్ యూనివర్సిటీలు అందుబాటులోకి తీసుకువచ్చి తెలంగాణ విద్యారంగం దేశానికే ఆదర్శంగా ఉండాలని ఎస్సీ,ఎస్టీ విద్యార్థులకు అంబేద్కర్ ఓవర్సీస్ స్కాలర్ షిప్లు, బిసివిద్యార్థులు విదేశాలలో చదవడానికి మహాత్మాజ్యోతిరావు పూలే బిసిఓవర్సీస్ స్కాలర్‌షిప్లు, మైనారిటీ విద్యార్థులకు ఓవర్సీస్ స్కాలర్ షిప్లు అందిస్తూ విద్యార్థులకు ఫీజు రీయింబర్స్‌మెంట్ మెస్‌చార్జీల పెంపు వంటివి స్కూల్ విద్యార్థుల దగ్గరనుండి కాలేజ్ విద్యార్థుల దాకా వారి సంక్షేమానికి కృషిచేస్తూ మహాత్మాజ్యోతి రావుపూలే, అంబేద్కర్, గాంధీ ఆశయాలకు అనుగుణంగా అందరికి ఉచిత విద్య అందించాలని భావించి ప్రతియేటా నూతన గురుకులాలు, కళాశాలలు మంజూరు చేస్తూ ఈమధ్యన మెడికల్ కాలేజీలను ప్రారంభించి ఉన్నత విద్యతోపాటు విద్యార్థుల ఉద్యోగ, ఉపాధి అవకాశాలు కల్పిస్తూ రాష్ట్రంలో ఐటిహబ్ ఏర్పాటు ద్వారా ఎంతోమంది విద్యార్థులు ఉద్యోగ అవకాశాలు పొందుతున్నారు. పెరిగిన శాస్త్ర సాంకేతిక పరిజ్ఞానం అనుగుణంగా నూతన విద్య పద్ధతులను చేకూరుస్తూ సాంకేతిక పరిజ్ఞానాలు సాధ్యమైనంతవరకు అందించే ప్రయత్నం కూడా చేస్తుంది. ప్రైవేట్ పాఠశాలలు కళాశాలలో ఫీజుల నియంత్రణకు కొత్త చట్టం తీసుకురావాలని తీర్మానించింది. ఆర్థికంగా పలు కారణాల ద్వారా పై చదువులకు దూరమైన వారి కోసం దూర విద్యాకేంద్రాలను తీసుకువచ్చింది రాష్ట్రప్రభుత్వం. ఉన్నత



విద్యకు సంబంధించిన యూనివర్సిటీలను సర్వసుందరంగా తీర్చిదిద్ది నాణ్యమైన విద్యను అందిస్తుంది. గత ప్రభుత్వాలతో పోలిస్తే నేడు విద్యావ్యవస్థ మరింత పటిష్టం చేకూరిందని పలు నివేదికలు తెలుపుతున్నాయి. ప్రభుత్వ విద్యాసంస్థల్లో హాజరు శాతం కూడా గణనీయంగా పెరిగిందని అంటున్నారు. అదే విధంగా పోటీ పరీక్షలకు ప్రిపేర్ అవుతున్న విద్యార్థిని విద్యార్థులకు వేర్వేరుగా వసతి భోజన సౌకర్యంలో బిసి,ఎస్సీ,ఎస్టీ మైనారిటీ విద్యార్థులకు క్లాస్‌లు నిర్వహించడం, స్టడీ మెటీరియల్స్ అందిస్తూ స్టడీ సెంటర్‌ల ద్వారా నీట్ ఐఐటి వంటి ప్రవేశపరీక్షలకు కూడా శిక్షణ ఇవ్వడం జరుగుతుంది. ఇది పేద విద్యార్థులకు ఎంతో ఉపయోగకరంగా ఉంది. తెలంగాణలో ఉన్న లైబ్రరీలను అందుబాటులోకి తీసుకువచ్చి ప్రజలందరికి పుస్తకాలను అందుబాటులో ఉండే విధంగా చూస్తూ ప్రభుత్వ పాఠశాల, కళాశాలలో నూతన గ్రంథాలయాలను ఏర్పాటు చేశారు. కరోనా సమయంలో కూడా తగు జాగ్రత్తలు తీసుకుని సమర్థవంతంగా విద్యాసంస్థలను నిర్వహించి గడ్డుకాలం నుంచి బయటపడటం జరిగింది. ఆ సమయంలో విద్యార్థులు నష్టపోకుండా ఆన్‌లైన్ ద్వారా పాఠాలు నిర్వహిస్తూ గ్రామీణ ప్రాంత పిల్లలకు కూడా దూరదర్శన్ ద్వారా పాఠాలు ప్రసారం చేశారు. కేంద్ర ప్రభుత్వం నిర్వహించిన పలు నివేదికల్లో విద్యారంగానికి పలు అవార్డులు రావడంవిశేషం. మహిళ అభ్యున్నతికి నిరంతరం కృషిచేస్తున్న రాష్ట్రప్రభుత్వం ఈ మధ్యకాలంలో మహిళా యూనివర్సిటీని తీసుకురావడం జరిగింది. టిఆర్‌ఎస్ ప్రభుత్వం విద్యార్థులకు మరో తీపికబురు అందించింది.ప్రభుత్వ పాఠశాలల విద్యార్థినుల ఆరోగ్య, సంరక్షణ కోసం ఈ యేడాది నుంచే బడ్జెట్‌లో సిఎం కెసిఆర్ పాఠశాల, కళాశాలలో ఉచితంగా హెల్త్‌కిట్ల పంపిణీ ఏర్పాట్లు చేస్తున్నట్లు ఇందుకుగాను మొత్తం రూ.69.52 కోట్లతో హెల్త్‌కిట్ల కొనుగోలు పంపిణీ కోసం ప్రభుత్వ పరిపాలన అనుమతులు జారీ చేయడం జరిగింది. మహిళలు, వెనుకబడిన బలహీనవర్గాల వారి ఉన్నత విద్యకు రిజర్వేషన్ కల్పించింది తెలంగాణ సర్కార్. ప్రభుత్వ విద్యను అభ్యసిస్తున్న పదవ తరగతి ఇంటర్మీడియేట్ విద్యార్థుల ఉత్తీర్ణత పెరుగుదలకు ప్రత్యేక తరగతులు నిర్వహిస్తుంది. టిఆర్‌ఎస్ ప్రభుత్వం ఈ మధ్యన 'మన ఊరు మన బడి' కార్యక్రమం ద్వారా కూడా ప్రభుత్వబడుల బలోపేతానికి కృషి చేస్తుంది. రాష్ట్రంలో సంపూర్ణ అక్షరాస్యతకై తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం నిర్విరామంగా ప్రయత్నిస్తుంది. ●

# సహనం ద్వారానే సమస్యలు పరిష్కారం

రావుశ్రీ

మనం అంతా బలహీనులం, తప్పులు చేసేవారం. పరస్పర అవగాహనతో అర్థం చేసుకొని, తప్పులు మన్నించుకుని, శాంతియుతంగా జీవించే మార్గం ప్రకృతి న్యాయం అని ప్రఖ్యాత ఫ్రెంచ్ రచయిత ఒల్టేర్ తెలిపిన మాటలు వాస్తవమే కదా. ప్రతీ వ్యక్తి తన జీవితంలో ఏదో ఒక సమయంలో అసహనం ప్రదర్శించుట జగమెరిగిన సత్యం. కరెంట్‌పోయి, కంప్యూటర్ ఆగిపోతే అంతే ఎక్కడలేని కోపం చాలా మందికి వచ్చేస్తూ ఉంటుంది. ఇలా ప్రతీ చిన్న విషయానికి ఇటీవల కాలంలో చాలా మందికి అసహనం జీవితంలో భాగం అయిపోతుంది. దీనివలన కుటుంబ సభ్యుల మధ్య, స్నేహితుల మధ్య ఆగాదాలు పెరిగిపోతున్నాయి. ఇక ప్రపంచవ్యాప్తంగా మత, జాతి, ప్రాంతీయ, సాంస్కృతిక సంబంధమైన అసహనాలు ప్రపంచ యుద్ధాలకు కారణమై అనేక కోట్ల మంది ప్రాణాలు కోల్పోవడానికి, ఆస్తులు ధ్వంసం అవడానికి కారణం అయింది. మానవ చరిత్రలో రెండవ ప్రపంచ యుద్ధ ఘటనలు మాయని ముద్రలు వేశాయి. ప్రస్తుతం రష్యా-ఉక్రెయిన్ యుద్ధం తాజా ఉదాహరణ. మనదేశంలో హిట్‌స్పీచ్‌లతో తరచూ ఘర్షణ వాతావరణం నెలకొంటుంది. మనదేశంలో ఎమర్జెన్సీ రోజులు నేటికీ మన కళ్లముందు కదలాడుతూ ఉండుట గమనార్హం. ప్రపంచ మానవ సహజమే అనేక మతాలు, కులాలు, జాతులు, భాషలు, రంగులు, సంస్కృతి సంప్రదాయాలు సమ్మేళనం. ఒకరినొకరు అర్థం చేసుకుని, గౌరవించుకుంటూ కొనసాగితేనే ప్రపంచంలో శాంతికపోతం ఎగిరి, సమస్త మానవాళ మనుగడ ఆహ్లాదకరంగా అభివృద్ధి చెంది, మానవజాతి మహోత్సవం వెల్లివిరుస్తుంది. లేనిఎడల మారణహోమం భగ్గుమంటూ మహాప్రదవంలా ముంచెత్తుతుంది. మొదటి, రెండవ ప్రపంచ యుద్ధాలు, క్రుసేడ్లు, దక్షిణ ఆఫ్రికాలో జాతి వివక్షత, గోద్రా అల్లర్లు, దేశ విభజన, ప్రస్తుతం అఫ్ఘానిస్థాన్ పరిణామాలు, మయన్మార్, బంగ్లాదేశ్, సిరియాలో జరుగుతున్న మత సాంఘిక, రాజకీయ ఘర్షణలు, రువాండా, బోస్నియా అల్లర్లు, షాహీన్‌బాగ్ ఉదాతం ఇటీవల బంగ్లాదేశ్‌లో హిందువులపై దాడులు, పాలస్తీనా, ఇజ్రాయెల్, ఘర్షణలు, కరోనా కాలంలో ఏర్పడిన కుటుంబ సభ్యులు మధ్య వివిధ దేశాల మధ్యఏర్పడ్డ అసహనాలు, అమెరికాలో ఇటీవల జార్జ్ ఫ్లాయిడ్‌పైదాడి, యువత ఆత్మహత్యలు ఇటువంటి అంశాలు అన్నింటికీ కారణం అసహనమే. ఫేక్‌న్యూస్, గాసిప్స్, కార్టూన్లు, మత, ప్రాంతీయ, భాషా, లింగ, కుల సంబంధించిన అంశాలు కూడా మానవుని మధ్య, ప్రపంచవ్యాప్తంగా గొడవలు, అశాంతికి కారణం అవుతూ, ప్రాణ ఆస్తి నష్టాలు కలుగుతున్నాయి. అనేక ఉన్నతమైన చదువులు చదివి, ప్రపంచ జ్ఞానం కలిగిన నేటి సమాజంలో కూడా అనేక చోట్ల వివిధ ప్రాంతాల్లో అసహనం మూలంగా ఆస్తిప్రాణ నష్టాలు జరుగుతూ ఉండటం పట్ల పౌర సమాజం దిగ్భ్రాంతి చెందుతుంది. సహనం కన్నా సముద్రం చిన్నది అన్నారు పెద్దలు. మహాత్మాగాంధీ మనదేశానికి అహింస ద్వారానే స్వాతంత్య్రం సాధించారు. మార్టిన్‌లూథర్ కింగ్ తన మాటల ద్వారా సమస్యలు పరిష్కారం చేయడానికి ప్రయత్నాలు చేశారు. 1964లో పౌరహక్కులు సాధించుట జరిగింది. 1945లో ఐక్యరాజ్య సమితి చార్టర్‌లోనే సమస్యలు పరిష్కారానికి శాంతిఓర్పు అనే అంశాలకు పెద్దపీట వేసింది. 1995లో 185 దేశాలు చేసిన పారిస్ ఒప్పందం అనుసరించాలి అని కోరుతున్నారు. ప్రతీపౌరుడు, దేశం స్నేహానికి, శాంతికి ప్రథమ ప్రాధాన్యత ఇవ్వాలి. సమస్యలు చర్చల ద్వారానే పరిష్కారం చేసుకోవాలి. యువత నిజానిజాలు గ్రహించి, శాంతిగా, ఓర్పుతో నిర్ణయాలు తీసుకుని ప్రయాణించాలి. ఉద్రేకాలు పడరాదు. సామాజిక మాధ్యమాలు ఆచితూచి ప్రసారాలు చేయాలి. రేటింగ్ పెంచుకోవడంపై దృష్టి తగ్గించుకోవాలి. సెల్‌ఫోన్ వినియోగం, సీరియల్స్ ప్రభావం, డబ్బు, ర్యాంకులు, గ్రేడులు సాధన కోసం విపరీతంగా ఒత్తిడికి గురి అయి, అసహనం ప్రదర్శించుట జరు గుతుంది. మత్తులకు బానిసలు అగుట కూడా అశాంతికి కారణ మవుతుంది. సమస్యలు పెంచుకోవడం జరుగుతుంది. కుటుంబ సభ్యుల మధ్య కూడా గొడవలు, విడాకులు పర్వం కొనసాగుతోంది. ఇది సమాజానికి మంచి పరిణామం కాదు. కావున ప్రతీ సమస్యకు పరిష్కారం ఉంటుంది. శాంతియుతంగా స్నేహపూర్వకంగా చర్చలు జరిపి, సామరస్య వాతావరణం నెలకొల్పాలి. పరిష్కార మార్గాలు కనుగొనాలి. ఒత్తిడి, స్ట్రెస్ తగ్గించుకోవాలి. యోగా, ధ్యాన్యం ఆరోగ్య సూత్రాలు పాటించాలి. మితాహారం భుజించాలి. పరిశుభ్రమైన వాతావరణంలో జీవనం కొనసాగించాలి. జాతీయ, అంతర్జాతీయ న్యాయసూత్రాలు పాటించాలి. అహింస, సత్యం, శాంతి వంటి లక్షణాలు చిన్నారులు, యువత మెదళ్లకు ఎక్కించాలి. నైతిక విలువలు, మానవతా విలువలు నేర్పాలి. స్వీయనియంత్రణ పాటించే విధంగా తర్ఫీదు ఇవ్వాలి. తల్లిదండ్రులు, టీచర్లు, సామాజిక మాధ్యమాలు సరైన సూచనలు, సలహాలు ఇస్తూ ప్రజల మధ్యసత్సంబంధాలు మెరుగుపరుచుట ద్వారా వసుధైక కుటుంబంగా ఈ ప్రపంచం మారుతుందని ఆశిద్దాం. ●

# బెంగాల్ కొత్తగవర్నర్‌గా ఆనంద్‌బోస్ ప్రమాణం



**కోల్‌కత్తా, నవంబరు 23:** పశ్చిమబెంగాల్ నూతన గవర్నర్‌గా సివి ఆనంద్‌బోస్ పదవీబాధ్యతలు స్వీకరించారు. కోల్‌కత్తా హైకోర్టు చీఫ్.స్టిస్ ప్రకాశ్ శ్రీవాస్తవ ఆయన చేత రాజ్‌భవన్‌లోప్రమాణం చేయించారు. ముఖ్యమంత్రి మమతా బెనర్జీ, రాష్ర్టన టకేబినెట్, మాజీ గవర్నర్ గోపాలకృష్ణ గాంధీ, లెఫ్ట్‌ఫ్రంట్ ఛైర్మన్ బిమన్‌బోస్ తదితర ప్రముఖులు ఈకార్యక్రమంలో పాల్గొన్నారు. ప్రతిపక్ష నేత సువేందు అధికారి ఈకార్యక్రమానికి హాజరుకాలేదు. మణిపూర్ గవర్నర్ లా.గణేశన్‌నుంచి ఆనంద్‌బోస్ బాద్యతలు స్వీకరించారు. జగదీప్‌ధంకర్ ఉపరాష్ట్రపతిగా ఎన్నికవడంతో తాత్కాలికంగా మణిపూర్ గవర్నర్ బాధ్యతలునిర్వహించారు. 1977 బ్యాచ్‌ఐఎఎస్ అధికారి అయిన బోస్ కేంద్రంలో కార్యదర్శిగాను, యూనివర్సిటీ వైస్‌ఛాన్సలర్‌గాను, రాష్ట్ర ప్రభుత్వాల్లో ప్రధాన కార్యదర్శి హోదాలోకూడా పనిచేసారు. రాజ్‌భవన్, రాష్ట్రప్రభుత్వం మధ్య తీవ్రస్థాయిలో వివాదాలు నడుస్తున్న సమయంలో కొత్త గవర్నర్‌నియామకం చర్చనీయాంశం అయింది. ఇప్పటికే కేరళ, తమిళనాడు రాష్ట్రాల్లోకూడా ఇదే తరహా వివాదాలునడుస్తున్నాయి. ఇటీవలివరకూ పశ్చిమబెంగాల్‌లోకూడా ఇదే విధమైన ప్రతిష్టంభన రాజ్‌భవన్, రాష్ట్రప్రభుత్వాలమధ్యనడిచింది. ప్రమాణస్వీకారం కార్యక్రమానికి విపక్షనేత హాజరుకాకపోవడంపై సువేందు సోషల్‌మీడియాలో స్పందించారు. ఈ కార్యక్రమంలో సీటింగ్ ఏర్పాట్లపైనే ఆయన నిరసన ప్రకటించారు. ఇటీవల బిజెపినుంచి టిఎంసికి పార్టీ ఫిరాయించిన నేతల తర్వాత తనకు సీటును ఏర్పాటుచేసారని అందుకే తాను పాల్గొనలేదన్నారు.

# మోర్బి విషాద ఘటనలో సంచలన నిజాలు! తుప్పుబట్టిన కేబుళ్లు, వదులైన బోల్టులు



**గాంధీనగర్, నవంబరు 23:** 135 మంది అమాయకులు చనిపోయిన గుజరాత్ మోర్బి కేబుల్ బ్రిడ్జ్ విషాద ఘటనలో సంచలన విషయాలు వెలుగులోకి వచ్చాయి. ఈ ప్రమాదానికి కారణం బ్రిడ్జిని పునరుద్ధరించేందుకు నియమించిన కాంట్రాక్టర్లేనని ఫోరెన్సిక్ సైన్స్ లాబొరేటరీ (ఎఫ్ఎస్ఎల్) ప్రాథమిక దర్యాప్తులో తేలింది. స్థానిక కోర్టుకు సమర్పించిన ఈ నివేదిక కీలక విషయాలను వెల్లడించింది. బ్రిడ్జిని పునరుద్ధరించిన కాంట్రాక్టర్లు కేవలం మెటల్ ఫ్లోరింగ్‌ను మాత్రమే మార్చారని నివేదిక పేర్కొంది. తుప్పుపట్టిన కేబుళ్లు, వదులుగా ఉన్న బోల్టులు, విరిగిన యాంకర్ పిన్స్ వంటి కీలక సమస్యలను పట్టించుకోలేదని తెలిపింది. కొత్తగా వేసిన మెటల్ ఫ్లోరింగ్ వల్ల వంతెన బరువు పెరిగినట్లు వెల్లడించింది. అసలు వంతెన పునరుద్ధరించేందుకు నియమించిన రెండు సంస్థలను బ్రిడ్జిలకు మరమ్మతులు చేసే అర్హతే లేదనే షాకింగ్ విషయాన్ని నివేదిక బహిర్గతం చేసింది. ప్రజల కోసం బ్రిడ్జిని తిరిగి ఓపెన్ చేసే ముందు సామర్థ్యాన్ని అంచనా వేసేందుకు ఒరెవా గ్రూప్ ఎలాంటి నిపుణుడి సలహా తీసుకోలేదని నివేదిక స్పష్టం చేసింది. ఘటన జరిగిన అక్టోబరు 30న ఈ సంస్థ 3,615 టిక్కెట్లను విక్రయించిందని, బ్రిడ్జికి రెండువైపులా ఉన్న బుకింగ్ ఆఫీస్‌ల మధ్య సమన్వయం లేదని చెప్పింది. బ్రిడ్జి కూలినప్పుడు సామర్థ్యానికి మించి 2250-300 మంది దానిపై ఉన్నట్లు నివేదిక పేర్కొంది. ఈ బ్రిడ్జిని రినోవేట్ చేసేందుకు గుజరాత్‌లోని ధ్రాగధ్రాకు చెందిన దేవ్ ప్రకాశ్ సొల్యూషన్ సంస్థను నియమించింది ఒరెవా సంస్థ. ఈ బ్రిడ్జ్ నిర్వహణ బాధ్యతలను ఒరెవానే చూసుకుంటోంది. మరమ్మతులు చేసినప్పుడు బ్రిడ్జి మెటల్‌ను మాత్రమే మార్చామని దేవ్ ప్రకాశ్ సొల్యూషన్స్ కోర్టులో అంగీకరించినట్లు తెలుస్తోంది. ఈ ఘటనకు సంబంధించి మొత్తం 9 మందిని అరెస్టు చేశారు అధికారులు. వీరిలో ఒరెవా గ్రూప్ మేనేజర్లు దీపక్ పరేఖ్, దినేశ్ దావే సహా ఈ సంస్థకు చెందిన నలుగురు ఉద్యోగులు ఉన్నారు.

దేవ్ ప్రకాశ్ సొల్యూషన్ సంస్థ ఓనర్లు ప్రకాశ్ పర్మార్, దేవంగ్ పర్మార్ కూడా అరెస్టయ్యారు. వీరంతా బెయిల్ కోసం న్యాయస్థానాన్ని ఆశ్రయించారు.

# హింస విద్వేషాలకు వ్యతిరేకంగానే భారత్‌జోడో యాత్ర

## బిజెపిపై జోడోయాత్రలో రాహుల్ ధ్వజం



**బోదర్లి (ఎంపి), నవంబరు 23:** భారత్‌జోడో యాత్ర విద్వేషం, హింసకు వ్యతిరేకంగా కొనసాగిస్తున్న యాత్ర అని, విద్వేషం పునాదులపై దేశాన్ని విభజించి పాలిస్తున్నారని ఎఐసిసి మాజీ అధ్యక్షుడు రాహుల్ గాంధీపేర్కొన్నారు. ఇందులోభాగంగానే విద్వేషాన్ని సమాజంలో మరింతగా విషప్రచారంచేస్తున్నారని ఆయన ఆరోపించారు. భారత్ జోడోయాత్ర మహారాష్ట్రనుంచి మధ్యప్రదేశ్‌లోని బోర్దాలి గ్రామంలోకి ప్రవేశించిన సందర్భంగా ఆయన మాట్లాడుతూ హింస, విద్వేషాలనుంచి దేశాన్ని పరిరక్షించి సర్వమత సమానత్వంకోసమే జోడోయాత్రను కొనసాగించదలిచినట్లు చెప్పారు. వందలాదిమంది కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు బ్యానర్లు చేతబూని రాహుల్‌కు ఎదురేగి గ్రామంలోని స్వాగతం పలికారు. మహారాష్ట్ర కాంగ్రెస్ అధ్యక్షుడు నానాపాటోల్ మూడురంగుల కాంగ్రెస్ పతాకాన్ని మధ్యప్రదేశ్ పార్టీ చీఫ్ కమల్‌నాథ్‌కు అందచేసారు. రాష్ట్రంలో జోడోయాత్ర 12 రోజులపాటు కొనసాగుతుంది. ఒక్క మధ్యప్రదేశ్‌లోనే 380 కిలోమీటర్ల యాత్రకొనసాగుతుంది. ఆ తర్వాత రాజస్థాన్‌కు చేరుతుంది. ఆరువేల జనాభా ఉన్న బోదర్లి గ్రామం మొత్తం అరటి ఆకులతో అలంకరించారు. ఈప్రాంతంలో అరటి తోటల పెంపకం ప్రధాన వ్యవసాయంగా సాగవుతోంది. జానపద నృత్యాలతో కళాకారులు రాహుల్‌కు స్వాగతం పలికారు. శ్రీనగర్‌కు యాత్ర చేరుకునేవరకూ ఏశక్తి కూడా జోడోయాత్రను ఆపలేదని కమల్‌నాథ్‌పేర్కొన్నారు. ఈసందర్భంగా రాహుల్‌మాట్లాడుతూ దేశంలో నిరుద్యోగంపెరిగిపోయిందని, ద్రవ్యోల్బణం పెరిగిందని ఆరోపించారు. యువతలో భయం బీజాలను నాటుతోందని, యువత, రైతులు, కార్మికుల్లో విషబీజాలు నాటుతోందని ఆరోపించారు. ఫలితంగానే దేశంలో హింస ప్రజ్వరిల్లుతోందన్నారు. దేశంలో విద్యను ప్రైవేటీకరిస్తున్నారని, ఒక కార్మికుని కుమారుడు ఇపుడు ప్రైవేటు వైద్యకళాశాలల్లో వైద్యవిద్యను అభ్యసించలేని దుస్థితినెలకొందని అన్నారు. పరిశ్రమలు, ఎయిర్‌పోర్టులు, ఓడరేవులు అన్నీ కూడా దేశంలోని ఇద్దరుముగ్గురుపారిశ్రామిక వేత్తలచేతుల్లోనే నడుస్తున్నాయని, చివరకు రైల్వేలు కూడా వారి చేతుల్లోకి వెళ్లిపోతాయని ఆయన అన్నారు. ఇదే భారత్‌కు జరుగుతున్నఅన్యాయయమని ఈతీరును ఎంతమాత్రం సహించబోమన్నారు. సామాన్యమానవుడి జేబుల్లోంచి సొమ్ము ఇపుడు పెట్రోలు, వంటగ్యాస్ కొనుగోలుకే సరిపోతోందని, ఈసొమ్ముకూడా ఈ ముగ్గురు పారిశ్రామికవేత్తల చేతుల్లోకే వెళుతున్నదని ఆరోపించారు. ఎంపిసిసి చీఫ్ కమల్‌నాథ్ మాట్లాడుతూ తమ రాష్ట్రంలో జోడోయాత్ర అత్యంత విజయవంతంగా ముగుస్తుందన్నారు. సీనియర్ కాంగ్రెస్ నాయకులు మాజీ సిఎం దిగ్విజయ్‌సింగ్, ఎంపి అసెంబ్లీలో విపక్షనేత గోవింద్‌సింగ్, మాజీ కేంద్ర మంత్రులు సురేష్ పచౌరి, అరుణ్‌యాదవ్‌లు కూడా జోడోయాత్రలోపాల్గొన్నారు. కమల్‌నాథ్‌మాట్లాడుతూ రాహుల్‌సోదరి ప్రియాంక గాంధీ మధ్యప్రదేశ్‌లోని ఇండోర్, బుర్హన్‌పూర్‌లమధ్యలో రాహుల్‌తో కలిసి జోడోయాత్రలోపాల్గొంటారని ప్రకటించారు. యాత్రకు సంబంధించి విస్తృత ఏర్పాట్లుచేసామని అన్నారు. మధ్యప్రదేశ్ కూడా రాజస్థాన్‌తో కలిపి వచ్చే ఏడాది అసెంబ్లీఎన్నికలకు వస్తోంది. ఒక గ్రూపు ఎమ్మెల్యేలు పార్టీని వీడటంతో కాంగ్రెస్ అదికారాన్ని కోల్పోయింది.

రాష్ట్రంలో యచాత్ర మాల్వా నిర్మార్‌ప్రాంతం మీదుగా వెళుతుంది.

# రూ.8లక్షల ఆదాయం ఉన్న వారికి పన్ను మినహాయించాలా?: మద్రాస్ హైకోర్టులో పిటిషన్

**చెన్నై, నవంబరు 23:** ఆర్థికంగా వెనుకబడిన వర్గాల వారికి కేంద్ర ప్రభుత్వం 10శాతం రిజర్వేషన్లు కల్పించడాన్ని సవాలు చేస్తూ దాఖలైన పిటిషన్‌ను సుప్రీంకోర్టు ఇటీవలే కొట్టివేసింది. రిజర్వేషన్లను సమర్థించింది. అయితే ఆర్థిక వెనుకబాటు తనానికి కేంద్ర ప్రభుత్వం నిర్దేశించిన రూ.8 లక్షల ఆదాయపరిమితి ఇప్పుడు కీలక అంశంగా మారింది. ఒకవైపు రిజర్వేషన్ల కోసం రూ.8లక్షల వరకు ఆదాయం కలిగిన వారిని ఆర్థికంగా వెనుకబడిన వర్గాలని చెబుతూ, మరోవైపు రూ.2.5లక్షల ఆదాయం దాటిన వారిపై ఆదాయపన్ను ఎలా వేస్తారంటూ మద్రాస్ హైకోర్టులో ఓ పిటిషన్ దాఖలైంది. జస్టిస్ ఆర్ మహదేవన్, జస్టిస్ సత్యనారాయణ ప్రసాద్‌తో కూడిన మద్రాస్ హైకోర్టు ధర్మాసనం దీనిపై కేంద్ర న్యా శాఖ మంత్రి, ఆర్థిక శాఖ, ప్రజా ఫిర్యాదులు, పెన్షన్ విభాగానికి నోటీసులు జారీచేస్తూ, విచారణను నాలుగు వారాలకు వాయిదా వేసింది.



కన్నూర్‌కు చెందిన రైతు, డిఎంకె పార్టీకి చెందిన శ్రీనివాసన్ ఈ పిటిషన్ దాఖలు చేశారు. ఫైనాన్స్ యాక్ట్ 2022లోని పారాగ్రాఫ్ ఏ, పార్ట్ 1లోని మొదటి షెడ్యూల్‌ను పక్కన పెట్టాలని పిటిషనర్ కోరారు. ఒక కటుంబ స్థూల ఆదాయం రూ.7,99,999 వరకు ఉంటే ఆర్థికంగా వెనుక బడిన వర్గాల రిజర్వేషన్ ప్రయోజనాన్ని పొందేం దుకు అర్హులంటూ ప్రభుత్వం ఆదాయపరిమితిని నిర్ణయించింది. కనుక యేటా రూ.7,99,999 ఆదాయం కలిగిన వారి నంచి ఆదాయపన్ను వసూలు చేయడానికి అనుమతించకూడదు. ఎందు కంటే పన్నులను వసూలు చేసేందుకు అనుసరిస్తున్న విధానంలో హేతబద్ధత కానీ, సమానత్వం కానీ లేవు అని పిటిషనర్ కోర్టు దృష్టికి తీసుకొచ్చారు. ఒక వర్గం రిజర్వేషన్లకు అర్హులంటూ ఆదాయ పరిమితిని నిర్ణయించిన ప్రభుత్వం, అదే విధానాన్ని సమాజంలోని ఇతర వర్గాలకూ వర్తింపచేయడమే కాకుండా, పన్నులు వసూలు చేయరాదని కోరారు. ఈ కేసులో కోర్టు తీర్పునకు ఎంతో ప్రాధాన్యం ఉండనుంది.

# 64.61 కోట్లకు పెరిగిన వైరస్ కేసులు 66.29 లక్షల మంది మృతి

**జెనీవా, నవంబరు 23:** ప్రపంచదేశాల్లో కరోనాకేసులు నేటికీ పెరుగుతూనే ఉన్నాయి. చిన్న చిన్నదేశాలకు ఈ వైరస్ ఉధృతి కలవరం కలిగిస్తోంది. ప్రపంచ వ్యాప్తంగా బుధవారం నాటికి 64.41 కోట్లమందికివైరస్‌సోకి66.29 లక్షలమందిచనిపోయారు. మరో 36,200 మందిపరిస్థితి ఆందోళనగా ఉంది. రికవరీలు 62.30 కోట్లకుపైగా నమోదుకాగా మరో 1.44 కోట్లమంది ఇప్పటికీ మృత్యువుతో పోరాటంచేస్తున్నారు. యూరోప్ దేశాల్లో మొత్తం 23.70 కోట్లమందికి కరోనా సోకి వారిలో 19.57 లక్షలమందిచనిపోయారు. మరో 7613 మందిపరిస్థితి ఆందోళనగా ఉంది. రికవరీలు 23.15 కోట్లకుపైగా నమోదుకాగా వారిలో 35.87 లక్షలమంది ఇప్పటికీ మృత్యువుతో పోరాటం చేస్తున్నారు. ఉత్తర అమెరికా దేశాల్లో మొత్తం 11.88 కోట్లకుపైగా కరోనా కేసులునమోదుకాగా వారిలో 15.62 లక్షలమంది చనిపోయారు. మరో 8001 మందిపరిస్థితి విషమించింది. రికవరీలు 11.43కోట్లకుపైగా నమోదుకాగా మరో 29.44 లక్షలమంది ఇప్పటికీ వైరస్‌తోపోరాటం చేస్తు న్నారు. ఆసియా దేశాల్లో మొత్తం 19.78 కోట్లకుపైగా కరోనా కేసులు నోదుకాగా 14.95 లక్షలమంది చనిపోయారు. మరో 9463 మందిపరిస్థితి సీరియస్‌గా ఉంది. రికవరీలు 18.95 కోట్లకుపైగా నమోదుకాగా మరో 67.45 లక్షలమంది ఇప్పటికీ మృత్యువుతో పోరాటం చేస్తున్నారు. దక్షిణ అమెరికా దేశాల్లో మొత్తం 6.48 కోట్లకుపైగా కరోనా కేసులుంటే 13.34 లక్షలమరణాలు సంభవించాయి.



# తండ్రి సమాధి కోసం వేలమైళ్లు పయనం!

**చెన్నై, నవంబరు 23:** చనిపోయిన తన తండ్రి సమాధికోసం వేలమైళ్లదూరం వెతుక్కుంటూ వెళ్లి చివరకు తండ్రి సమాధిని చేరిన తనయుడి ఉదంతం విస్తుగొలుపుతోంది. తమిళనాడుకు చెందిన తిరుమారన్(56) అనే వ్యక్తి తన తండ్రి సమాధికోసం వెతుక్కుంటూ మలేసియాకు చేరుకున్నాడు. గూగుల్‌సాయంతో వెదుక్కుంటూ తండ్రిసమాధిని చేరి నివాలులర్పించాడు. సమాధిని చూసిన వెంటనే కన్నీటిని ఆపుకోలేకపోయాడు. తిరుమారన్‌తండ్రిపేరు రామసుందరం అలియస్ పూంగుండ్ర్. ఆతడు తన భార్య రాధాబాయితో కలిసి గతంలో మలేసియా వెళ్లాడు. అక్కడే టీచర్‌గా పనిచేస్తూ బతికేవారు. 1967లో ఆయన చనిపోయాడు. అప్పటికే రాధాబాయి గర్భిణి కావడంతో భర్తకు అక్కడే అంత్యక్రియలునిర్వహించి తిరిగి తమిళనాడుకు వచ్చేసింది. కొంతకాలం తర్వాత ఆమెకు తిరుమారన్ జన్మించాడు. తర్వాత ఆమె కూడా పరమపదించింది. తల్లితండ్రులు ఇద్దరూ లేకపోవడంతో తిరుమారన్ ఒంటరి వారై పోయాడు. తండ్రిని చూడకపోయినా ఆతని సమాధినైనా చూడాలనే ఆశ పెరిగింది. బతికుండగానే తల్లిచెప్పిన వివరాల ఆధారంగా మలేసియాలో వారి నివాసప్రాంతాన్ని, తన తండ్రి పనిచేసిన స్కూల్‌ను వెతికి సాధించాడు. స్కూలు ఇమెయిల్ అడ్రస్ లభించింది. సాయంకోరుతూ మెసేజ్ పంపించడంతో ప్రిన్సిపాల్ స్పందించాడు. తండ్రి సమాధిని గుర్తించాడు.

# అమెరికా పర్యాటక వీసాకు 1000 రోజుల వెయిటింగ్ లిస్ట్!



**న్యూఢిల్లీ, నవంబరు 23:** విహార యాత్రకో లేదా బిజినెస్ టూర్ కోసమో అమెరికా వెళ్లాలనుకుంటున్నారా? అయితే మీరు మూడేళ్లు ఆగాల్సిందే! అవును మరి! అమెరికా పర్యాటక వీసా అపాయింట్‌మెంట్ కోసం దాదాపు 1000 రోజుల వెయిటింగ్ లిస్ట్ ఉంది. అంటే నాన్‌ఇమ్మిగ్రెంట్ విభాగంలో ఎవరైనా బి1, బి2 వీసాపై అమెరికా వెళ్లేందుకు దరఖాస్తు చేసుకుంటే వారికి 2025 జూన్ లేదా జులైలో వీసా అపాయింట్‌మెంట్ లభిస్తుందన్నమాట. భారత్ నుంచి అమెరికాకు వెళ్లాలనుకునే నిపుణులు, విద్యార్థులు, పర్యాటకుల కోసం అమెరికా ఎంబసీ వివిధ రకాల వీసాలను జారీ చేస్తుంది. ఇందు కోసం దరఖాస్తుదారులకు వీసా అపాయింట్‌మెంట్ కోసం పట్టే సమయాన్ని అమెరికా విదేశాంగ శాఖకు చెందిన వెబ్‌సైట్‌లో పొందుపరుస్తారు. అయితే ఆయా ఎంబసీ, కాన్సులేట్‌లలో వీసా ఇంటర్వ్యూలను నిర్వహించే సిబ్బంది తదితర అంశాలను బట్టి ఈ సమయాన్ని ప్రతి వారం అప్‌డేట్ చేస్తుంటారు. భారత్‌లో ఢిల్లీ ఎంబసీతోపాటు హైదరాబాద్, చెన్నై, ముంబయి, కోల్‌కతా కాన్సులేట్ల నుంచి వీసా జారీ సేవలు అందిస్తోంది. తాజాగా ఈ కేంద్రాల నుంచి వీసా కోసం నిరీక్షణ సమయాన్ని అమెరికా అధికారిక వెబ్‌సైట్‌లో పరిశీలించగా ముంబయి ఎంబసీ నుంచి పర్యాటక వీసా కోసం దరఖాస్తు చేసుకునే వారు ఇంటర్వ్యూ అపాయింట్‌మెంట్ కోసం 999 రోజుల నిరీక్షించాలని చూపిస్తోంది. అంటే దాదాపు 31 నెలలు వేచి చూడాలన్నమాట. ఇదే వీసా కోసం హైదరాబాద్ నుంచి దరఖాస్తు చేసుకుంటే 994 రోజులు, చెన్నై నుంచైతే 948 రోజులు, ఢిల్లీ నుంచి 961 రోజులు, కోల్‌కతా నుంచి 904 రోజుల అపాయింట్‌మెంట్ వెయిట్ టైం ఉంది. అయితే ఇతర వీసాలకు ఈ వెయిటింగ్ లిస్ట్ కాస్త తక్కువగానే ఉంది. హైదరాబాద్ ఎంబసీ నుంచి స్టూడెంట్స్ , ఎక్స్ఛేంజ్ వీసాల అపాయింట్‌మెంట్ వెయిట్ టైం 366 రోజులుగా ఉంది. వీసా ఇంటర్వ్యూల సమయం భారీగా ఉండటంపై గతంలోనూ వార్తలు వచ్చిన విషయం తెలిసిందే. దీంతో అమెరికా రాయబార కార్యాలయం స్పందిస్తూ కరోనా వైరస్ విజృంభణ సమయంలో లాక్‌డౌన్‌తో పాటు సిబ్బంది కొరత కారణంగా వీసా జారీ ప్రక్రియ ఆలస్యమవుతోందని కేవలం కొత్తగా వీసా పొందేవారికే నిరీక్షణ సమయం ఎక్కువగా ఉంటోందని వెల్లడించింది. అయితే వీసా జారీ ప్రక్రియను వేగవంతం చేసేందుకు చర్యలు చేపట్టినట్లు తెలిపింది. ఇటీవల భారత విదేశాంగ మంత్రి ఎస్.జైశంకర్ అమెరికాలో పర్యటించినప్పుడు ఈ వీసా ఇంటర్వ్యూల సమస్యలను అగ్రరాజ్య విదేశాంగ మంత్రి ఆంటోనీ బ్లింకెన్ దృష్టికి తీసుకెళ్లారు.



## అఫ్తాబ్ నన్ను నరికి చంపేస్తాడు 2020లోనే పోలీసులకు ఫిర్యాదు చేసిన శ్రద్ధా

**న్యూఢిల్లీ, నవంబరు23:** దేశవ్యాప్తంగా సంచలనం సృష్టిస్తోన్న శ్రద్ధావాకర్ హత్యకేసులో రోజుకో కొత్త విషయం వెలుగులోకి వస్తోంది. నిందితుడు ఆమెను ముక్కలుగా కోసి ఢిల్లీలోని అటవీ ప్రాంతంలో విసిరినట్లు పోలీసుల విచారణలో వెల్లడయింది. తనకు ఇలాంటి పరిస్థితే ఎదురవుతుందని ఆమె ముందుగానే భయపడినట్లు తెలుస్తున్నది. రెండేళ్ల క్రితం మహారాష్ట్రలోని వసాయ్‌లో ఆమె చేసిన ఫిర్యాదు బట్టి ఈ విషయం వెల్లడవుతోంది. ఢిల్లీ పోలీసు వర్గాలు వెల్లడించిన వివరాల ప్రకారం శ్రద్ధా, అఫ్తాబ్ సహజీవనం చేస్తోన్న సమయంలో రెండేళ్ల క్రితం వారిద్దరి మధ్య గొడవ జరిగింది. అఫ్తాబ్ ఆమె మీద చేయిచేసుకున్నాడు. ఊపిరాడకుండా చేసి, చంపాలని చూశాడని ఆ ఫిర్యాదులో పేర్కొంది. నన్ను చంపి, ముక్కలు చేసి, విసిరేస్తానని బెదిరించాడు. నన్ను కొట్టి ఆరునెలలు అయింది. కానీ చంపేస్తానని బెదిరించడంతో ఫిర్యాదు చేసే ధైర్యం చేయలేకపోయాను అని దానిలో ఆమె పేర్కొంది. ఇదివరకు ఆమె మొహంపై గాయాలతో ఉన్న ఫొటో ఒకటి బయటకు వచ్చింది. అదే యేడాది తన స్నేహితుడికి ఆమె దానిని షేర్ చేసింది. తీవ్ర వెన్ను గాయాలు కావడంతో అప్పుడు ఆమె ఆసుపత్రిలో కూడా చేరిందని ఆ స్నేహితుడు వెల్లడించాడు. అయితే ఈ రెండు ఘటనలు ఒకటేనా లేదా తెలియాల్సి ఉంది. ఆ ఫిర్యాదులో ఆమె అఫ్తాబ్ కుటుంబం గురించి ప్రస్తావించింది. ఈ ప్రవర్తన గురించి అతడి తల్లిదండ్రులకు తెలుసు. వారికి మేం కలిసి ఉంటున్నామని కూడా తెలుసు. వారు అప్పుడప్పుడు మా దగ్గరకు వచ్చేవారు. మా పెళ్లికి ఆశీస్సులు కూడా ఉన్నాయి అని చెప్పిన ఆమె అతడితో కలిసి ఉండటానికి ఇష్టం లేదని ఫిర్యాదులో పేర్కొంది. అయినప్పటికీ శ్రద్ధా అతనితోనే ఎందుకు కలిసుందనే దానిపై అనేక అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. ఈ నేపథ్యంలో 2020లో మహారాష్ట్రలో ఆమె ఇచ్చిన ఫిర్యాదు గురించి పోలీసులు ఆరా తీస్తున్నారు. దానిపై ఎలాంటి చర్యలు తీసుకున్నారో తెలుసుకుంటున్నారు.

# భైంస్లా హెచ్చరికతో సచిన్ పైలట్‌కు ఇరకాటం

## జోడోయాత్రను అడ్డుకుంటామన్న హెచ్చరికలతో హైకమాండ్ గుస్సా

**న్యూఢిల్లీ, నవంబరు 23:** రాజస్థాన్‌లో కాంగ్రెస్‌నేత సచిన్‌పైలట్‌ను ముఖ్యమంత్రిని చేయనిపక్షంలో రాహుల్ భారత్‌జోడో యాత్రను అడ్డుకుంటామని కాంగ్రెస్‌నేత హెచ్చరించడంతో ఇపుడు సచిన్‌పైలట్‌కు ఇరకాటపరిస్థితి ఏర్పడింది. గుర్జార్ నేత విజయ్‌సింగ్ భైంస్లా తన విడియోసందేశంలో ఈ హెచ్చరికచేసారు. ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం నాలుగేళ్లుపూర్తిచేసుకుందని, ఏడాదికాలం మాత్రమే ఉందని, ఇపుడు సచిన్‌పైలట్‌ను ముఖ్యమంత్రిని చేయాలని, ఇదే జరిగితే మిమ్మల్ని రాజస్థాన్‌లో స్వాగతిస్తామని, లేనిపక్షంలో మేం వ్యతిరేకిస్తామని పేర్కొన్నాడు. ఈ వివాదం ఇపుడు సచిన్‌పైలట్‌కు వ్యతిరేకంగా మారింది. దీనిపై సచిన్ స్పందిస్తూ బిజెపి యాత్రను బ్లాక్‌చేయాలనిచూస్తోందని, ప్రజలకు అంతా తెలుసునని పేర్కొన్నారు. భైంస్లా అంతకుముందునుంచి సచిన్‌పైలట్‌కోసం తరచూ ఘర్షణలకు దిగిన సంగతి తెలిసిందే. రాహుల్‌గాంధీ మహారాష్ట్రలోనిర్వహించిన జోడో యాత్రలో పాల్గొన్న రోజునే ఈ డిమాండ్‌లేవనెత్తారు. 2019లో కాంగ్రెస్ ప్రభుత్వం తమ కులనేతలతో ఒక ఒప్పందానికి కూడా వచ్చిందని, కోటా హామీ ఇచ్చిందని, ప్రస్తుతం గుర్జార్ కులం మొత్తం ముఖ్యమంత్రి పదవిలేకపోవడంతో ఎంతో నష్టపోతోందని అన్నారు. హైకమాండ్ తమకు వెన్నుచూపుతోందని అందుకే ఇపుడు జరిగితీరాలనికోరుతున్నామని, వెంటనే కోలుకుని గుర్జార్లకు న్యాయంచేయాలని భైన్స్లా ఒక టివి ఇంటర్వ్యూలోకూడా



వెల్లడించారు. మేం ఇంకెంతకాలం వేచిచూడాలని, అందువల్లనే ఇపుడు వాదనకు దిగి తమ లక్ష్యం సాధించుకోవాలనిచూస్తున్నామని ప్రజల ఆకాంక్షలు, కోరికలకు అనుగుణంగా వెళ్లాలనుకుంటున్నామని గుర్జర్‌నేత చెప్పాడు. భైంస్లా హెచ్చరికలు రాజస్థాన్‌లో అశోక్‌గెహ్లోత్, సచిన్‌పైలట్ వర్గాలమధ్య ఉన్న విభేదాలు ఇప్పటికీ సమసిపోలేదని స్పష్టంచేస్తున్నాయి. కేవలం రాహుల్‌గాంధీని ఇబ్బందిపెట్టడమే కాకుండా పార్టీ ప్రతిష్టను కూడా దెబ్బతీసేవిధంగా ఉందని పార్టీ నేతలే పేర్కొంటున్నారు. రాజస్థాన్ వచ్చే ఏడాది ఎన్నికలకు వస్తోంది. ఇటీవలే సచిన్‌పైలట్ ముఖ్యమంత్రికి బహిరంగ సవాల్ విసురుతూ కాంగ్రెస్‌పార్టీ అశోక్ గోహ్లోత్ విధేయులపై క్రమశిక్షణ చర్యలు తీసుకోవాలని, సెప్టెంబరులో పార్టీ నిబందనలు ఉల్లంఘించారని చర్యలు తీసుకోవాలని డిమాండ్‌చేసారు. రాజస్థాన్‌లో రాహుల్ జోడో యాత్ర కొనసాగు తున్నపుడైనా రెండువర్గాలు ఐక్యంగా కొనసాగుతాయని స్పష్టంగా చెప్పమన్నారు.

# ఒక్కరోజులో కరోనా కేసులు 360, మృతులు 5 దేశంలో మొత్తం కరోనా బాధితులు 4,46,70,075

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి హైదరాబాద్, నవంబర్23:** భారత్‌లో కరోనా వైరస్ వ్యాప్తి కొనసాగుతోంది. గడిచిన 24 గంటల్లో దేశవ్యాప్తంగా 360 కేసులు నమోదయ్యాయి. ఐదుగురు మరణించారు. ఇప్పటివరకు దేశంలో కరోనా బారిన పడిన మొత్తం బాధితుల సంఖ్య 4,46,70,075కి చేరిందని కేంద్ర ఆరోగ్య, కుటుంబ సంక్షేమ శాఖ వెల్లడించింది. మొత్తం బాధితుల్లో ఇప్పటి వరకు 4,41,33,433 మంది కోలుకోగా 6046 మంది దేశంలోని వివిధ ఆసుపత్రుల్లో చికిత్స పొందుతున్నారు. ఇప్పటి వరకు దేశంలో కరోనా కారణంగా మృతి చెందినవారి సంఖ్య 5,30,596కు చేరినట్లు కేంద్ర ప్రభుత్వం ప్రకటించింది. ప్రస్తుతం దేశంలో కరోనా వైరస్ బారినపడి కోలుకుంటున్న వారి(రికవరీ రేటు) 98.80 శాతంగా ఉంది. దేశంలో కరోనా కారణంగా మరణాల రేటు 1.19శాతంగా ఉంది. మహారాష్ట్రలో కరోనా పాజిటీవ్ కేసుల సంఖ్య 81,35,309కి చేరగా, 79,86,230 మంది వరకు కోలుకున్నారు. 1,48,404మంది ప్రాణాలు కోల్పోయారు. కేరళలో కరోనా పాజిటీవ్ కేసుల సంఖ్య 68,25,459కి చేరింది.

# సుప్రీంలో మరో నాలుగు కొత్త బెంచ్‌లు: సిజెఐ

**న్యూఢిల్లీ, నవంబరు 23:** సుప్రీంకోర్టులో కొన్ని రకాల కేసులను మాత్రమే చూడడానికి సరికొత్త బెంచ్‌లను వచ్చే వారం నుంచి ఏర్పాటు చేస్తున్నారు. ఈ విషయాన్ని చీఫ్ జస్టిస్ ఆఫ్ ఇండియా జస్టిస్ డివై చంద్రచూడ్ వెల్లడించారు. నాలుగు రకాల అంశాలకు సంబంధించి విచారణలు నిర్వహించేందుకు వచ్చే వారం నుంచి ఈ సరికొత్త బెంచ్‌లను అందుబాటులోకి తీసుకురానున్నట్లు పేర్కొన్నారు. "సుప్రీంకోర్టులో నాలుగు ప్రత్యేక బెంచ్‌లు వచ్చే వారం నుంచి అందుబాటులోకి వస్తున్నాయి. ఇవి క్రిమినల్ అంశాలు, ప్రత్యక్ష-పరోక్ష పన్నులు, భూ సేకరణ, వాహన ప్రమాదాల క్లెయిమ్‌లు వంటి అంశాలను విచారించనున్నాయి" అని తెలిపారు. ఓ కేసుకు సంబంధించి అత్యవసరంగా విచారణ చేపట్టాలని ఓ న్యాయవాది చేసిన అభ్యర్థనకు సిజెఐ స్పందిస్తూ ఈ విషయాన్ని వెల్లడించారు. వచ్చే వారం ఏర్పడే స్పెషల్ బెంచ్ ఎదుటకు ఆ కేసును తీసుకెళ్లాలని సూచించారు. తనకు తెలిసినంత వరకు జస్టిస్ సూర్యకాంత్ బెంచ్ భూసేకరణకు సంబంధించిన కేసులను విచారిస్తుందని వెల్లడించారు. ఇక ప్రత్యక్ష-పరోక్ష పన్నులకు సంబంధించిన కేసులను బుధ, శుక్రవారాల్లో స్పెషల్ బెంచ్ విచారించనుంది. ఈ కొత్త బెంచ్‌ల ఏర్పాటుతో పెండింగ్ కేసుల సంఖ్య గణనీయంగా తగ్గుతుందని న్యాయశాఖ వర్గాలు అభిప్రాయపడుతున్నాయి.



# రాజస్థాన్ కాంగ్రెస్ నేత కుమార్తె కిడ్నాప్

**జైపూర్, నవంబరు 23:** కూరగాయలు కొనుగోలుకు బయటకువెళ్లిన కాంగ్రెస్‌పార్టీనేత కుమార్తె కిడ్నాప్‌కు గురయింది. తనకూతురు కనిపించకపోవడంతో రాజస్థాన్‌లోని ఆ కాంగ్రెస్‌నేత వెంటనే పోలీసులకు ఫిర్యాదుచేసాడు. జైపూర్‌లోని కాంగ్రెస్‌నేత కేశావత్‌కుమార్తె అభిలాష(22) కనిపించకుండాపోయింది. ఆ యువతి కూరగాయల కొనుగోలుకు సోమవారం ఇంటినుంచి బయటకు వెళ్లింది. సాయంత్రం 5.30 గంటలకు తన స్కూటీపై బయలుదేరి ఎన్ఆర్ఐ సర్కిల్ వద్దకువెళ్లింది. అయితే 6.05 గంటలసమయంలో తండ్రికి ఫోన్‌చేసి తనను కొంతమంది వెంబడిస్తున్నారని వెంటనే రావాలనికోరింది. ఆ తర్వాత కొద్దిసేపటికే ఆమెఫోన్ కట్ అయిపోయింది. తన కూతురు కనిపించడంలేదని కిడ్నాప్‌కు గురయినట్లు అనుమానంగా ఉందని ప్రతాప్‌నగర్‌పోలీస్ స్టేషన్‌కువెళ్లి కుమార్తెకిడ్నాప్‌పై ఫిర్యాదులుచేసారు. మంగళవారం జైపూర్ పోలీస్ కమిషనరేట్‌కు కూడా కాంగ్రెస్ నేత గోపాల్‌కేసావత్ వెళ్లారు. తనకుమార్తెకిడ్నాప్‌పై పోలీసులకు ఫిర్యాదుచేసానని, త్వరగా ఆమెను వెదికి పట్టుకోవాలని వినతిపత్రం అందించారు. ఈ సందర్భంగా గోపాల్‌కేసావత్ ఆతని కుటుంబసభ్యులు కన్నీటిపర్యంతం అయ్యారు. అభిలాష ఆచూకీకోసం పోలీస్‌బృందాలు ఏర్పాటుచేసారు. ఎయిర్‌పోర్టురోడ్డులో ఆమె ద్విచక్ర వాహనాన్ని గుర్తించారు. ఆప్రాంతంలోని సిసిటివి ఫుటేజిని కూడా పోలీసులు పరిశీలిస్తున్నారు.

# నేడు మండల కేంద్రాలలో కాంగ్రెస్ ధర్నాలు

## భూమి, వ్యవసాయ సమస్యలపై ఎమ్మార్వోలకు వినతి పత్రాలు

**హైదరాబాద్, నవంబరు 23 ప్రభాతవార్త:** కాంగ్రెస్‌పార్టీ రాష్ట్ర వ్యాప్తంగా ధర్నాలు చేపట్టనుంది. భూమి, వ్యవసాయ సమస్యలపై ఎమ్మార్వోలకు వినతి పత్రాలు ఇవ్వాలని జిల్లా స్థాయినేతలకు సమాచారం పంపించారు. ఇప్పటికే రాష్ట్ర వ్యాప్తంగా జిల్లాలకు సీనియర్ నాయకులతో పాటు ఇంచార్జ్‌లను సైతం టిపిసిసి నియామకం చేపట్టింది. అందులో భాగంగానే గురువారం టిపిసిసి ఆధ్వర్యంలో వ్యవసాయం, రైతు,భూమి సంబంధ అంశాలపై మండల కేంద్రాలలో ధర్నాలు చేపట్టనున్నారు. ఇప్పటికే ఈ సమస్యలపై టిపిసిసి అధ్యక్షుడు రేవంత్‌రెడ్డి, సిఎల్‌పినేత భట్టి విక్రమార్క ఆధ్వర్యంలో టిపిసిసి నాయకులు ప్రభుత్వ ప్రధానకార్యదర్శి సోమేష్‌కుమార్‌ను కలిసి వినతి పత్రం అందించి తక్షణమే పరిష్కరించాలని డిమాండ్ చేశారు. 24మండలాల్లో 30 నియోజకవర్గ కేంద్రాలలో డిసెంబరు 5నధర్నాలు చేపట్టాలని నిర్ణయించారు.

# భ్రష్టు పడుతున్న శాసన, కార్యనిర్వహణ వ్యవస్థలు

## టిపిసిసి సీనియర్ ఉపాధ్యక్షుడు నిరంజన్

**హైదరాబాద్, నవంబరు 23 ప్రభాతవార్త:** దేశంలో, రాష్ట్రంలో రాజ్యాంగ వ్యవస్థల మద్య జరుగుతున్న ఘర్షణ విచారణ సంస్థలు అధికార పార్టీకి వ్యవహరిస్తున్నాయని టిపిసిసి సీనియర్ ఉపాధ్యక్షులు నిరంజన్ అన్నారు. బుధవారం గాంధీభవన్‌లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో మాట్లాడారు. శాసన, కార్యనిర్వహణశాఖలు భ్రష్టు పడుతున్నాయన్నారు. ప్రజలకు న్యాయ వ్యవస్థమీద నమ్మకం పోతుందన్నారు. ప్రధాని మోడీ, సిఎం కెసిఆర్ ప్రసంగాలు హెచ్చరికల ధోరణి మంచిది కాదన్నారు. ప్రజలు అధికారం ఇచ్చింది, రాజకీయ కక్షసాధింపు కోసం కాదన్నారు. ఎన్నికల వ్యవస్థలో శేషన్ లాంటి వారు ఉండాలని చెప్పిందన్నారు. కాంగ్రెస్‌నుంచి కూడా సూచన చేస్తున్న ఎన్నికల వ్యవస్థ ఇండిపెండెంట్ వ్యవస్థలాగా ఉండాలన్నారు. మల్లారెడ్డి ఓపెన్‌గానే సీట్లు అమ్ముకున్నారన్నారు. కబ్జా భూముల్లో కాలేజీలు కట్టారన్నారు. ఇన్నిరోజులు లేని విచారణ ఇప్పుడెందుకన్నారు. మోడి ప్రసంగం తరువాత ఇలాంటి చర్యలకు పాల్పడటం వ్యవస్థలపై అనుమానం కలిగిస్తుందన్నారు. మర్రి శశిధర్‌రెడ్డి పార్టీని వీడటం బాధకరమన్నారు. గాంధీని చంపిన గాడ్సేల పార్టీలో చేరనని చెప్పిన ఆయన ఇప్పుడు అదే పార్టీలోకి చేరతాననడం బాధకరం అన్నారు. అదే కాంగ్రెస్ పార్టీ విధేయులకు ఒక మచ్చలాంటిది అన్నారు.

# తెలంగాణ ప్రజలకు బిజెపి ఏవిధంగా ఉపయోగపడుతుందో మర్రిశశిధర్‌రెడ్డి చెప్పాలి

## టిపిసిసి సీనియర్ ఉపాధ్యక్షుడు మల్లు రవి

**హైదరాబాద్, నవంబరు 23 ప్రభాతవార్త:** తెలంగాణకు, తెలంగాణ ప్రజలకు బిజెపి ఏవిధంగా ఉపయోగపడుతుందో చెప్పాలని మాజీ మంత్రి మర్రి శశిధర్‌రెడ్డి స్పష్టం చేయాలని మల్లు రవి కోరారు. బుధవారం గాంధీభవన్‌లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. ఎనిమిది సంవత్సరాల నుంచి అధికారంలో ఉన్న బిజెపి ఇప్పటి వరకు ఎందుకు తెలంగాణ విభజన చట్టంలో ఇచ్చిన హామీలను అమలు చేయలేదో చెప్పాలన్నారు. తెలంగాణలో బయ్యారం స్టీల్ ఫ్యాక్టరీ, ఖాజీపేట రైల్వే కోచ్ ఫ్యాక్టరీ, గిరిజన యూనివర్సిటీ, ఐఐఎం, ఐటిఐఆర్ ఇవన్నీ రాలేదని మీకు తెలియదా? అన్నారు. మీరిప్పుడు బిజెపిలో చేరడం వల్ల ఈ ఎనిమిది సంవత్సరాలలో జరగనిది ఇప్పుడు జరుగుతుందా అన్నారు. మీకు రాజకీయ జన్మను ఇచ్చిన తల్లిలాంటి కాంగ్రెస్ పార్టీని కేన్సర్ వచ్చిందని చెబుతూ పార్టీని వీడిపోతే అత్యంత దారుణమైన విషయం అన్నారు. భారతదేశంలో ఏ కొడుకు తల్లికి చేయనంత ద్రోహం మీరు చేశారన్నారు. అంటే కాన్సర్ తల్లిని నడి బజారులో వదిలిపెట్టి కొడుకులాగా ప్రజల ముందు నిలబడ్డారన్నారు. తెలంగాణ రాష్ట్రానికి రావాల్సిన నిధులు ఇవ్వలేదని రాష్ట్ర ప్రభుత్వం నెత్తినోరు మొత్తుకుని చెబుతుందన్నారు. ప్రతిపక్ష నాయకులను ఈడి, సిబిఐ, ఐటి దాడులు చేస్తుందన్నారు. భారత్ జోడోయాత్రలో రాహుల్‌తో నడిచి మీ బాధను ఎందుకు చెప్పుకోలేదన్నారు. కాంగ్రెస్‌పార్టీని వీడాలనే యాత్రలో పాల్గొనలేదన్నారు. బిజెపిలోకి వెళ్లడానికి పిసిసి మీద ఆరోపణలు చేస్తున్నారన్నారు. కాంగ్రెస్ పార్టీ భారతదేశంలో పుట్టిన ప్రతి ఒక్కరి డిఎన్ఏలో ఉందన్నారు.

# భూమి కోసం చాలా కాలంగా ఎదురు చూస్తున్న గిరిజనులు

## ధరణిలో సమస్యల వల్లే ప్రజలకు ఇబ్బందులు: కిసాన్ కాంగ్రెస్ జాతీయ ఉపాధ్యక్షుడు కోదండరెడ్డి

**హైదరాబాద్, నవంబరు 23 ప్రభాతవార్త:** రాష్ట్రంలో భూమి కోసం చాలా మంది గిరిజనులు ఎదురుచూస్తున్నారని కిసాన్ కాంగ్రెస్ జాతీయ ఉపాధ్యక్షుడు కోదండరెడ్డి అన్నారు. బుధవారం గాంధీభవన్‌లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో మాజీ ఎమ్మెల్సీ రాములు నాయక్, టిపిసిసి అధికార ప్రతినిధి కైలాష్‌నేతలతో కలిసి మీడియా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కోదండరెడ్డి మాట్లాడుతూ కొత్తగూడెంలో అటవీశాఖ అధికారి చనిపోయారని, చాలా కాలంగా అక్కడ ఘర్షణ వాతవరణం నెలకొందన్నారు. భూమి కోసం గిరిజనులు ఎదురుచూస్తున్నారని ప్రభుత్వం పట్టించుకోవడం లేదన్నారు. ధరణిలో సమస్యల వల్లే ఇవన్నీ జరుగుతున్నాయన్నారు. అబ్దుల్లాపూర్‌మెట్‌లో ఎమ్మారో చనిపోయిందని, గజ్వేల్ నియోజకవర్గం వర్గల్‌లో రైతు చనిపోయాడన్నారు. ఇందిరాగాంధీ ఇచ్చిన భూమిని ఇప్పటి ప్రభుత్వం లాక్కులంటుందన్నారు. మల్లన్నసాగర్‌లో కూడా తన భూమిపోతుందని రైతు చనిపోయాడన్నారు. ప్రభుత్వం వీటికి బాధ్యత వహించాలన్నారు. ముఖ్యమంత్రి మొండివైఖరికి ఇది కారణం అన్నారు. భూ సమస్యలు పరిష్కారం చేయకపోగా క్లెయిమ్ అన్నారని, అది కూడా మీ దగ్గర ఉంది అన్నారు. నిషేదిత జాబితాలో ఉన్న భూములను కొనుకుంటున్నారన్నారు. భూ అంశాలపై సిఎస్‌కు వినతి పత్రం ఇచ్చామని,మూడు రోజులలో స్పందన రాకపోతే మండల, జిల్లా కేంద్రాలలో నిరసన తెలుపుతామన్నారు. మాజీ ఎమ్మెల్సీ రాములునాయక్ మాట్లాడుతూ తెలంగాణ వస్తే పోడు భూములకు పట్టాలు వస్తాయని కలలుకన్నారన్నారు.

పోడుభూముల సమస్య ఫారెస్టు అధికారులు, గిరిజనుల మద్య చిచ్చుపెట్టింది ముఖ్యమంత్రి అన్నారు ఎనిమిది సంవత్సరాలుగా ఒక్కరికి కూడా పట్ట ఇచ్చింది లేదన్నారు. పోడు భూములు ఉన్న దగ్గర హారితహారం మొక్కలు నాటాలంటూ సిఎం ఫారెస్టు అధికారులకు సూచిస్తున్నారన్నారు. ఫారెస్టు అధికారి చనిపోవడం బాధకరం అన్నారు. అక్కడ హారితహారం మొక్కలు నాటిన స్థలాల్లో పశువులు మేపుతున్నారని దాడి చేయబోయారన్నారు.రాష్ట్ర ప్రభుత్వమే దీనికి బాధ్యత వహిం చాలన్నారు. సిఎస్‌కు వినతి పత్రం ఇచ్చామని, మంత్రులు, ఎమ్మెల్యేలతో కమిటీ వేసి కాలయాపన చేస్తున్నారన్నారు. తక్షణమే గిరిజనులకు పోడు పట్టాలు ఇవ్వాలన్నారు. గిరిజనులపై దాడుల ఆపాలన్నారు. లేదంటే ముఖ్య మంత్రిని ఏ1గా అధికారులు మార్చాలన్నారు.

# విద్యుత్ ప్రైవేటీకరిస్తే రైతులకు ఉచిత కరెంట్ రాదు

## కేంద్రం విద్యుత్ సవరణబిల్లు విరమించుకుంటే దేశవ్యాప్తంగా ఉద్యమిస్తాం: ఆర్.కృష్ణయ్య

**హైదరాబాద్, నవంబరు 23,ప్రభాతవార్త:** విద్యుత్ సంస్థల ప్రైవేటీకరణ జరిగితే భవిష్యత్‌లో రైతులకు ఉచిత కరెంట్ లభించదని, ఒక్కోరైతు ప్రతి పంపుకు రూ. 15వేల నుంచి 25వేల వరకు ఛార్జీలు కట్టాల్సి వస్తుందని దీని మూలంగా వ్యవసాయ ఖర్చులు పెరిగి ఆ ప్రభావం సామాన్య వినియోగదారుల మీద పడుతుందని బిసి సంక్షేమసంఘం జాతీయ అధ్యక్షుడు, రాజ్యసభ ఎంపి ఆర్. కృష్ణయ్య అన్నారు.

ఈమేరకు బుధవారం ఢిల్లీలోని పార్ల మెంట్ భవన్ వద్ద నేషనల్ కోర్డినేషన్ కమిటీ ఆఫ్ ఎలక్ట్రిసిటీ ఎంప్లాయిస్, ఇంజనీర్స్ ఆధ్వర్యంలో విద్యుత్ సరవణ బిల్లుకు వ్యతిరేకంగా ఏర్పాటు చేసిన నిరసన కార్యక్రమానికి మద్దతు తెలిపారు. ఈసందర్భంగా ఆర్.కృష్ణయ్య మాట్లాడుతూ ప్రభుత్వరంగ సంస్థలను ప్రేవేటీకరణ చేసి ఆదాని, అంబాని లాంటి కార్పొరేట్ దిగ్గజాలకు 200లక్షల కోట్ల ప్రభుత్వ ఆస్తులను చౌకగా ధారాధత్తం చేయడాన్ని దేశ ప్రజలు అంగీకరించరన్నారు. విద్యుత్ ప్రైవేటీకరణ జరిగితే నిత్యావసరాల ధరలు పెరగడంతోపాటు, చేతివృత్తుల వారికి, అల్పాదాయ వర్గాల వారికి ఇచ్చే సబ్సిడీలు ఉండవన్నారు. దీంతో పేదవర్గాలకు రైతులకు కరెంట్ అందకుండా పోతుందన్నారు. ఇప్పటికే ఏపీ,తెలంగాణ, కేరళ, పశ్చిమ బెంగాల్, ఒరిస్సా, పంజాబ్ లతోపాటు అనేక రాష్ట్ర ప్రభుత్వాలు ప్రైటీకరణ చేయరాదని తీర్మానాలు చేశాయన్నారు. అలాగే దేశంలోని రాజకీయ,ప్రజా సంఘాలు, ట్రేడ్ యూనియన్లు ముక్తకంఠంతో వ్యతిరేకిస్తున్నాయన్నారు. ఇప్పటికే 42 ప్రభుత్వరంగ సంస్థలను ప్రైవేటీకరణ చేసిన కేంద్ర ప్రభుత్వం ఇంకా చేయాలని చూస్తే దేశప్రజలు చూస్తూ ఊరుకోరని తిరగబడతారని హెచ్చరించారు. ఈనిరసన కార్యక్రమంలో కేరళ ఎంపి కరీం, విద్యుత్ జేఏసీ నేతలు శైలేంద్ర దూబే, రత్నాకర్‌రావు, సాయిబాబు, గుజ్జకృష్ణ, ముత్యం వెంకన్నగౌడ్, సుధాకర్‌రెడ్డి, భాను ప్రకాశ్, బ్రహ్మేంద్రరావు తదతరులు పాల్గొన్నారు.




బుధవారం న్యూఢిల్లీలో జరిగిన విద్యుత్ ఉద్యోగుల ధర్నాలో మాట్లాడుతున్న ఆర్.కృష్ణయ్య

**బిసిల సంక్షేమానికి 2లక్షలకోట్లు కేటాయించండి**

**కేంద్ర సామాజిక న్యాయశాఖామంత్రికి ఆర్.కృష్ణయ్య వినతి**

కేంద్రప్రభుత్వం బిసిల సంక్షేమానికి రెండులక్షల కోట్ల బడ్జెట్ కేటాయించి ఆర్థిక విద్యాఉద్యోగ,శిక్షణ అబివృద్ధికి చర్యలు తీసుకోవాలని రాజ్యసభ సభ్యులు ఆర్.కృష్ణయ్య కేంద్ర సామాజిక న్యాయశాఖ మంత్రి వీరంద్రకుమార్‌ను కోరారు.

ఈమేరకు బుధవారం ఆయన నివాసంలో మర్యాదపూర్వకంగా కలిసి వినతిపత్రం అందజేశారు. ఈసందర్భంగా కృష్ణయ్య మాట్లాడూ దేశంలోని 75కోట్ల మంది బిసిలకు 1400కోట్లు కేటాయించి అవమానించారన్నారు. కేంద్రబడ్జెట్ 38లక్షల 45వేలకోట్లు ఉంటే 56శాతం జనాభాగల బిసిలకు ఏకులానికి ఈబడ్జెట్ సరిపోదన్నారు. కావున కేంద్రప్రభుత్వం బిసిల బడ్జెట్‌ను 2లోల కోట్లకు పెంచాలని డిమాండ్ చేశారు. మంత్రిని కలిసినవారిలో జాతీయ కన్వీనర్ గుజ్జకృష్ణ, చంద్రశేఖర్, మోక్షిత్ తదితరులు ఉన్నారు.

# కక్షపూరిత రాజకీయాలు చేస్తున్న కేంద్రం

## ప్రజాస్వామ్య పరిరక్షణకే టిఆర్ఎస్‌తో పొత్తు

## సిపిఐ జాతీయ కార్యవర్గ సభ్యుడు చాడ వెంకటరెడ్డి



బుధవారం మీడియా సమావేశంలో మాట్లాడుతున్న చాడ వెంకటరెడ్డి

**హుస్నాబాద్,నవంబరు23,ప్రభాతవార్త:** కేంద్రంలో అధికారంలో ఉన్న భారతీయ జనతా పార్టీ కక్షపూరిత రాజకీయాలు చేస్తుందని సిపిఐ జాతీయ కార్యవర్గ సభ్యులు జాడ వెంకటరెడ్డి మండిపడ్డారు.బుధవారం హుస్నాబాద్ పట్టణంలోని అణభేరి,సింగిరెడ్డిల అమరుల భవన్‌లో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ దేశంలో అధికారంలో ఉన్న భారతీయ జనతా పార్టీ ప్రజాస్వామ్యానికి వ్యతిరేకంగా కక్షపూరిత రాజకీయాలు చేస్తుందని విమర్శించారు.దేశంలో గవర్నర్ వ్యవస్థ అధ్వానంగా తయారైందని,ఈ వ్యవస్థను వెంటనే రద్దు చేయాలని డిమాండ్ చేస్తూ వచ్చే నెల 7న చలో రాజ్‌భవన్ కార్యక్రమం ఏర్పాటు చేసినట్లు వెల్లడించారు. దేశంలో నేరపూరిత చరిత్ర గల 5907మంది ఎమ్మెల్యేలు,ఎంపిలు మాజీ ప్రజా ప్రతినిధుల కేసులలో న్యాయ వ్యవస్థ సత్వరమే తీర్పులివ్వాలన్నారు. ఎమ్మెల్యేల ఎర కేసులో టిఆర్ఎస్ ప్రభుత్వం సిట్ ఏర్పాటు చేయడంలో దెబ్బకు,దెబ్బగా మంత్రుల ఆస్తులపై ఐటి దాడులు నిర్వహిస్తూ దుర్మార్గంగా వ్యవహారిస్తుందన్నారు.భారతీయ జనతా పార్టీ పాలనలో ప్రమాదపు అంచుల్లో ప్రజాస్వామ్యం ఉందని ఆవేదన వ్యక్తం చేశారు.మునుగోడు ఉప ఎన్నికల్లో కేంద్ర ప్రభుత్వ వ్యతిరేఖ విధానాలకు వ్యతిరేఖంగా ఉండడంతో పాటు దేశంలోని ప్రజా స్వామ్యాన్ని కాపాడేందుకే టిఆర్ఎస్ పార్టీతో పొత్తు పెట్టుకోవడం జరిగిందన్నారు.రాష్ట్ర ప్రభుత్వం సైతం ఇచ్చి పుచ్చుకునే ధోరణి అలవాటు చేసుకోవాలని హితవు పలికారు.మునుగోడు ఉప ఎన్నికల తర్వాత టిఆర్ఎస్‌తో కమ్యూనిస్టు పార్టీకి దూరం ఏర్పడిందన్నారు.టిఆర్ఎస్ ప్రభుత్వం సైతం వామపక్షాలను అర్థం చేసుకునేలా వ్యవహారించాలన్నారు.పొత్తు ఉన్నా లేకున్నా ఎన్నికల సమయంలో కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు ప్రజలకు ఇచ్చిన హామీలు నెరవేర్చాలని లేని పక్షంలో ప్రభుత్వాలకు వ్యతిరేఖంగా దేశ వ్యాప్తంగా ఉద్యమాలు చేపడతామని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో సిపిఐ సిద్దిపేట జిల్లా కార్యదర్శి మంద పవన్,జిల్లా కార్యవర్గ సభ్యులు గడిపె మల్లేష్,వేల్పుల బాలమల్లు,జాగిరి సత్యనారాయణ,లక్ష్మన్,ఎడల వనేష్,కనుకుంట్ల శంకర్,కౌన్సిల్ సభ్యులు కొమ్ముల భాస్కర్, కొమురయ్య, సుధర్శనచారి, గోపి, రూపేష్, పద్మ, వేల్పుల శ్రీనివాస్,ఏఐఎస్ఎఫ్ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు జేరిపోతుల జనార్ధన్,సంగె మధుతో పాటు తదితరులు పాల్గొన్నారు.



రాజీనామా చేస్తున్నట్లు ప్రకటిస్తున్న ఎంపీపీ భుక్య కవిత గోవింద్ దంపతులు

# టీఆర్ఎస్ పార్టీకి ఎంపీపీ రాజీనామా

**పెంబి,ప్రభాతవార్త :** నిర్మల్ జిల్లా పెంబి మండల ఎంపిపి భుక్య కవిత గోవింద్ అధికార టీఆర్ఎస్ పార్టీకి రాజీనామా చేస్తున్నట్లు ప్రకటించారు. సంవత్సర కాలంగా సర్వసభ్య సమావేశం జరగకుండా ఎంపీటీసీలు వ్యతిరేకిస్తు మహిళా ఎంపీపీపై వివక్ష చూపుతున్నారన్నారు. ఒకే పార్టీ అయిన అక్రమ కేసులు పెట్టించి ఎమ్మెల్యే ఇబ్బందులకు గురిచేస్తున్నారని ఆరోపించారు.

# ఎస్టీపిల నుంచి దుర్వాసన కట్టడికి జలమండలి కసరత్తు

**అధునాతన సాంకేతిక పరిజ్ఞానం వినియోగానికి అడుగులు**

**జలమండలి కార్యాలయంలో పలు సంస్థలు పవర్‌పాయింట్ ప్రజెంటేషన్**

**హైదరాబాద్, నవంబరు 23 ప్రభాతవార్త:** నగరంలో నూతనంగా నిర్మిస్తున్న సివరేజ్ ట్రీట్‌మెంట్ ప్లాంట్ల నుంచి దుర్వాసన రాకుండా కట్టడి చేసేందుకు జలమండలి కసరత్తు చేస్తుంది. ఇందుకుగానూ అందుబాటులో ఉన్న అధునాతన సాంకేతికతను వినియోగిం చుకునేందుకు అడుగులు వేస్తుంది. ఇందుకోసం దేశంలోని వివిధ సంస్థలు రూపొందించిన సాంకేతికతను అధ్యయనం చేస్తుంది. నగరంలో 100శాతం మురుగునీటి శుద్ధి లక్ష్యంగా సుమారు రూ.3800 కోట్ల వ్యయంతో జలమండలి చేపట్టిన 31 ఎస్‌టిపిల నిర్మాణం శరవేగంగా జరుగుతున్నాయి. నగరంలో మొత్తం మూడు ప్యాకేజీల కిందచేపట్టిన 1257.50 ఎంఎల్‌డిల మురుగునీటిని శుద్ది చేయాలన్న లక్ష్యంలో 31 మురుగునీటి శుద్ది కేంద్రాలను జలమండలి నిర్మిస్తుంది. ఈ ఎస్టీపిలు దాదాపుగా జనావాసాలకు దగ్గరగా ఉన్నాయి. దీంతో చుట్టుపక్కల నివసించే ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు ఉండొద్దని, ఎస్టీపిల నుంచి దుర్వాసన వెలువడకుండా చూడాలని మంత్రి కెటిఆర్ జలమండలి అధికారులను ఆదేశించారు. మంత్రి కెటిఆర్ ఆదేశాల మేరకు ఎస్టీపిల నుంచి వెలువడే దుర్వాసనను కట్టడి చేసేందుకు ఉన్న సాంకేతికతను జలమండలి అధ్యయనం చేస్తుంది. ఇందుకుగానూ ఈ రంగంలో పనిచేస్తున్న సంస్థలను సంప్రదించారు. ఢిల్లీ,ముంబై, పూణె, హోస్‌పేట(కర్నాటక)కు చెందిన పలు సంస్థల ప్రతినిధులు బుధవారం ఖైరతాబాద్‌లోని జలమండలి ప్రధాన కార్యాలయానికి వచ్చారు. ఎస్టీపిల నుంచి దుర్వాసన కట్టడికి ఆయా సంస్థల వద్ద ఉన్న సాంకేతిక, విదేశాల నుంచి దిగుమతి చేసుకున్న సాంకేతిక పరిజ్ఞానం గురించి ఎండి దానకిషోర్, ఇతర ఉన్నతాధికారులకు వివరించారు. మరింత సమగ్రంగా నివేదించేందుకు నగరంలో నిర్మిస్తున్న ఎస్టీపిలలో క్షేత్రస్థాయిలో పరిశీలన చేయాలని సూచించారు. ఎండి సూచనల మేరకు గురువారం నగరంలో నిర్మిసుత్న్న ఎస్టీపిలలో పరిశీలించనున్నారు. తక్కువ సమయంలో ఎక్కువ మురుగునీటిని సమర్థంగా శుద్ది చేసేందుకు ఉన్న అత్యుత్తమ సాంకేతికతను వినియోగించుకునేలా కొత్త ఎస్టీపిలను నిర్మిస్తుంది. ఎస్టీపిల ప్రాంగణాల్లో అహ్లాకర వాతావరణం కల్పించాలని, ఇందుకు గానూ ల్యాండ్ స్కేపింగ్ చేయాలని ఎండి సూచించారు. ఈ కార్యక్రమంలో జలమండి ఇడి సత్యనారాయణ, ప్రాజెక్టు డైరక్టర్ శ్రీధర్‌బాబులు పాల్గొన్నారు.

# పలు ప్రాంతాలలో మంచినీటి సరఫరాలో అంతరాయం

**హైదరాబాద్, నవంబరు 23 ప్రభాతవార్త:** హైదరాబాద్ నగరానికి మంచినీటిని సరఫరా చేస్తున్న కృష్ణా డ్రింకింగ్ వాటర్ సప్లై ప్రాజెక్టు రెండవ దశకు సంబంధించి 1500 ఎంఎ దయా పిఎస్‌పి గ్రావిటీ మెయిన్‌పైన నీటి లీకేజీలను అరికట్టేందుకు బాలాపూర్ రోడ్డులోని శివాజీ చౌక్ వద్ద మరమత్తులు జరపాల్సి ఉంది. దీంతో పాటు బాలపూర్ రోడ్డులోని హాఫీజ్‌బాబానగర్ వద్ద 100 ఫీట్ల రోడ్డు విస్తరణ పనులు నిమిత్తం ఎయిర్‌వాల్వులను పక్కకు మార్చాల్సి ఉంది. ఈ పనులు ఈనెల 26 శనివారం ఉదయం 6గంటల నుంచి 27 మధ్యాహ్నం 12గంటల వరకు కొనసాగుతాయి. ఈ నేపథ్యంలో 30 గంటల పాటు కృష్ణా రెండవ దశ కింద రిజర్వాయర్ల పరిధిలో కొన్ని చోట్ల నీటి సరఫరాకు అంతరాయం ఏర్పడు తుంది. మరికొన్ని ప్రాంతాలలో లోప్రెజర్ నీటి సరఫరా జరుగుతుందని, నీటిని పొదుపుగా వాడుకోవాలని జలమండలి సూచించింది. డివిజన్ 1పరిధిలో ఎస్‌పిఎ, డివిజన్ 2బి పరిధిలో బాలాపూర్, మైసారం, బార్కస్‌లోని పలు ప్రాంతాలు, డివిజన్ 20 పరిధిలో అల్మాస్‌గూడ, లెనిన్ నగర్, బడంగ్‌పేట, ఏఆర్‌సిఐ పరిధిలో ప్రాంతాలలో నీటి సరఫరాలో అంతరాయం ఉండగా, లో ప్రెజర్‌తో డివిజన్ 1 పరిధిలో మిరాలం పరిధిలోని, డివిజన్ 3 పరిధిలో బోజగుట్ట, డివిజన్ 16 బుద్వేల్ పరిధిలోని, డివిజన్ 20 పరిధిలో శంషాబాద్ ప్రాంతాలలో లోప్రెజర్‌తో నీటి సరఫరా జరుగుతుందని అధికారులు తెలిపారు.

# తెల్ల బంగారానికి రికార్డు ధర

**హైదరాబాద్, నవంబరు 23, ప్రభాతవార్త:** తెల్ల బంగారం ఆల్‌టైమ్ రికార్డు క్రియేట్ చేసింది. ఎలక్ట్రానిక్ నేషనల్ అగ్రికల్చర్ మార్కెట్‌తో (ఈ నామ్) తెలంగాణలోని పత్తి రైతులకు రికార్డు ధర లభిస్తోంది. తెలంగాణలోని ఉమ్మడి మెదక్ జిల్లాలో తెల్ల బంగారం ధర కొత్త రికార్డును సృష్టించింది. గద్వేల్ వ్యవసాయ మార్కెట్ యార్డ్‌లో క్వింటా పత్తి 9 వేల రూపాయలు దాటింది. అత్యధికంగా 9,330 రూపాయలు పలికింది. ఇది మరింత పెరిగే అవకాశం ఉందని వ్యాపారవర్గాలు వెల్లడిస్తున్నాయి. పత్తి క్వాలిటీ ప్రకారం క్వింటా 8 వేల రూపాయల నుండి 10 వేల రూపాయల లోపు ధర పలుకుతోందని చెబుతున్నాయి. ఇది ఒక్క గజ్వేల్ మార్కెట్‌లోనే కాకుండా రాష్ట్ర వ్యాప్తంగా క్వింటా పత్తి 9వేల రూపాయల వరకూ రేటు లభిస్తోంది. ఈ నామ్ విధానాన్ని అమలు చేయడంతో అంతర్జాతీయంగా ఉన్న ధరలు, ఆయా ప్రాంతాల నుండి వ్యాపారులు తెలంగాణలోని పత్తిని నేరుగా కొనుగోళ్లు చేయడంతో మంచి ధరలు లభిస్తున్నాయని వ్యవసాయ మార్కెట్ యార్డు అధికారవర్గాలు వెల్లడిస్తున్నాయి. ఈ నామ్ విధానంతో మేలు జరుగుతోందని స్పష్టంచేస్తున్నాయి. పత్తి కొనుగోళ్లకు కచ్చితంగా ఈ నామ్‌ను అమలు చేయాలని డిమాండ్ చేస్తున్నారు. ఈ నామ్ విధానం కారణంగా ఆన్‌లైన్ బిడ్డింగ్‌తో పత్తికి మంచి ధర లభిస్తోందని అంటున్నారు. కేంద్రం ప్రకటించిన 6,380 రూపాయల మద్దతు ధర కంటే అధికంగా చెల్లించి కొంటున్నారని రైతులు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

# కళాశాలలో ఓటరు నమోదుకు అర్హత గల వారిని గుర్తించండి

## జిహెచ్ఎంసి కమిషనర్ లోకేష్‌కుమార్

**హైదరాబాద్, నవంబరు 23 ప్రభాతవార్త:** స్పెషల్ సమ్మరీ రివిజన్-2023ను అనుసరించి వచ్చే సంవత్సరం జనవరి 1వ తేది వరకు 18 సంవత్సరాలు నిండిన ప్రతి ఒక్కరు ఓటరుగా నమోదు చేసుకోవాలని హైదరాబాద్ జిల్లా ఎన్నికల అధికారి, జిహెచ్ఎంసి కమిషనర్ లోకేష్‌కుమార్ సూచించారు. జిహెచ్ఎంసి పరిధిలోని డిగ్రీ, పీజీ కళాశాలలో చదువుతున్న విద్యార్థులు నూతనంగా ఓటరు నమోదు చేసుకునేలా కళాశాల యాజమాన్యం క్లాస్‌ల వారీగా ఓటరుగా నమోదు కానీ విద్యార్థుల వివరాలను సేకరించి ఇస్తే అక్కడే నమోదు కేంద్రాన్ని ఏర్పాటుచేయనున్నట్లు తెలిపారు. ఈ ప్రత్యేక కార్యక్రమం కోసం ఒక్కొక్క సర్కిల్‌కు సూపర్వైజర్ అధికారులను నియమించామని వారు సర్కిల్ పరిధిలో కళాశాల ప్రిన్సిపాల్‌ను కలవాలన్నారు. జిహచ్ఎంసి పరిధిలో నివసించే వారే కాకుండా ఇతర ప్రాంతాలకు చెందిన అర్హత గలవారు కూడా కళాశాలలో ఏర్పాటు చేసిన ప్రత్యేక నమోదు కేంద్రం ద్వారా నుంచి వారు కోరుకునే నియోజకవర్గంలో నమోదు వేసులుబాటు కల్పించినట్లు తెలిపారు. 18 సంవత్సరాలు నిండిన అర్హత గల వారందరూ ఓటరుగా నమోదు చేయడం ఎన్నికల కమిషన్ ప్రధాన ఉద్దేశ్యం అన్నారు. ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు, కో ఆర్డినేటర్లు, కాలేజ్ అంబాసిడర్లు ఓటరు నమోదులో క్రియాశీలకంగా వ్యవహరించాలన్నారు. ప్రత్యేకంగా కళశాలలో ఏర్పాటు చేసిన కేంద్రాలలో నూతన ఓటరు ఫారం.6తో పాటు ఓటరు గుర్తింపు కార్డు, ఆధార్ నెంబరుకు అనుసంధానికి ఫారం. 6మ, కొత్త ఓటరు చేర్పుపై అభ్యంతరాలు/ఓటరు జాబితా నుంచి పేరు తొలగించేందుకు ఫారం.7, ఓటరు చిరుమానాలో మార్పులు, వేరే పోలింగ్ స్టేషన్ పేరు, బదిలీ, ఓటరుల జాబితాలోని ఓటరు వివరాలలో తప్పుల సవరణ, ఓటరు గుర్తింపు కార్డులో మార్పులు, దివ్యాంగులుగా గుర్తింపుకు ఫారం.8 కూడా చేసుకోవచ్చుననని ఎన్నికల అధికారి తెలిపారు.


# ప్రభుత్వ రంగ సంస్థలు, బ్యాంకుల ఎండి, సిఇఓల పదవీ కాలం పెంపు


**హైదరాబాద్, నవంబరు 23, ప్రభాతవార్త:** ప్రభుత్వ రంగ బ్యాంకులు, సంస్థల ఎండిలు, సిఇఒల పదవీ కాలాన్ని పెంచుతూ కేంద్ర ప్రభుత్వం నిర్ణయం తీసుకుంది. వీరి గరిష్ట పదవీ కాలాన్ని 5 సంవత్సరాల నుండి 10 సంవత్సరాలకు పెంచింది. ఇది 60 సంవత్సరాల పదవీ విరమణ వయస్సునకు లోబడి ఉంటుందని స్పష్టం చేసింది. ఇది అన్ని ప్రభుత్వ రంగ బ్యాంకుల పూర్తి సమయం డైరెక్టర్లకు కూడా వర్తిస్తుంది. సిబ్బందిలోని ప్రతిభను మరింత సద్వినియోగం చేసుకునేందుకు ఈ నిర్ణయం తీసుకున్నట్లు నోటిఫికేషన్‌లో తెలిపింది. ఇంతకు ముందు ప్రభుత్వ రంగ సంస్థలు, బ్యాంకుల మేనేజింగ్ డైరక్టర్లు, ఎగ్జిక్యూటివ్ డైరక్టర్లకు గరిష్టంగా 5 సంవత్సరాలు లేదా 60 ఏళ్ల వయస్సు వచ్చే వరకూ ఏది మొదట వచ్చినా ఆ పదవిలో కొనసాగవచ్చు. అయితే తాజాగా విడుదల చేసిన నోటిఫికేషన్ ప్రకారం 'నియామకం యొక్క పదవీ కాలం మునుపటి 5 సంవత్సరాల నుండి 10 సంవత్సరాలకు పెంచబడింది. మేనేజింగ్ డైరక్టర్లతో సహా పూర్తి సమయం డైరక్టర్, జాతీయీకరించిన బ్యాంకు వ్యవహారాలకు తమ మొత్తం సమయాన్ని వెచ్చిస్తారు. మరియు ఐదు సంవత్సరాలకు మించని ప్రారంభ కాలానికి పదవిని కలిగి ఉంటారు. ప్రారంభ వ్యవధితో సహా మొత్తం కాలం వరకూ పొడిగించవచ్చు. 10 సంవత్సరాలకు మించితే రిజర్వ్ బ్యాంక్‌తో సంప్రదింపుల తర్వాత కేంద్రం దీనిపై ఒక నిర్ణయం తీసుకోవచ్చు. అటువంటి వారు తిరిగి నియమకానికి అర్హులు అని అందులో పేర్కొంది.

# 110 కిలోల గంజాయి పట్టివేత

## భద్రాచలం టూ హైదరాబాద్ వయా షాద్‌నగర్ మీదుగా వెళ్లే ప్రయత్నం

## మీడియా సమావేశంలో కేసు వివరాలు వెల్లడించిన ఏసీపీ కుషాల్కర్






పట్టుబడిన నిందితుడు కుర్వ రమేష్, వాహనంలోని గంజాయితో పోలీసులు. మీడియా సమావేశంలో మాట్లాడుతూ ఏసీపీ కుషాల్కర్, సీఐ తదితరులు

**షాద్‌నగర్, నవంబరు 23 ప్రభాతవార్త:** భద్రాచాలం నుంచి హైదరాబాద్‌కు వయా షాద్‌నగర్ మీదుగా అక్రమంగా తరలిస్తున్న గంజాయిని షాద్‌నగర్ పోలీసులు, శంషాబాద్ ఎస్‌ఓటీ పోలీసులతో కలిసి షాద్‌నగర్ టోల్‌ప్లాజా వద్ద పట్టుకున్నారు. ఈ మేరకు బుధవారం మధ్యాహ్నం షాద్‌నగర్ ఏసీపీ కుషాల్కర్ స్థానిక పోలీస్‌స్టేషన్‌లో మీడియా సమావేశం ఏర్పాటు చేసి కేసు వివరాలు వివరించారు. టాటా వాహనంలో 110 కిలోల గంజాయిని రవాణా చేస్తున్న వ్యక్తిని ఎన్‌హెచ్44 పై రాయికల్ వద్ద ఉన్న టోల్ ఫ్లాజా వద్ద పట్టుకోవడం జరిగిందని ఏసీపీ వివరించారు. ప్రైవేటు డ్రైవర్‌గా పని చేసే మొగిలిగిద్ద గ్రామ సమీపంలోని ఎల్లంపల్లి, రంగసముద్రంకు చెందిన కుర్వ రమేష్ (35) టాటా వాహనంలో గుంటూరు, కర్నూల్ మీదుగా షాద్‌నగర్ నుంచి హైదరాబాద్‌కు తరలించే విధంగా పథకం ప్రకారం ఈ గంజాయిని తరలిస్తున్నాడని ఏసీపీ తెలిపారు. ఈ కేసులో ఉన్న మరో నిందితుడు వీరన్న (30), గూడురు గ్రామం, నర్సాపేట్ మండలం, వరంగల్ జిల్లా, అదేవిధంగా మరో నిందితుడు సోమరాజు భద్రాచాలం గ్రామానికి చెందిన వీరు ఇద్దరు పరారీలో ఉన్నారని ఏసీపీ వివరించారు. కుర్వ రమేష్ వరంగల్‌కు చెందిన వీరన్న ఆదేశం మేరకు భద్రాచాలం వెళ్లి, అక్కడ సోమరాజు అనే వ్యక్తిని కలిసి అతని ద్వార అందాజ 110 కిలోల ప్రభుత్వంచే నిషేదించిన గంజాయిని చిన్న చిన్న పాకెట్లుగా మొత్తం 110 పాకెట్లలో ప్యాక్ చేసుకొని, వాటిని నిందితుడు రమేష్ తన టాటా వాహనం టీఎస్ 10 ఈఎం 7999 గల వాహనంలో వెనుక భాగంలో పెట్టుకొని ఎవ్వరికి అనుమానం రాకుండా అద్దాలకు నల్లని షేడ్ వేసుకొని భద్రాచలం నుంచి బయలుదేరి నేరుగా హైదరాబాద్ వెళ్తే ఎక్కడైనా పోలీసులు పట్టుకుంటారేమో అని తెలివిగా గుంటూరు, కర్నూల్‌మీదుగా, హైదరాబాద్ వెళ్లే క్రమంలో రాయికల్ టోల్‌గేట్ దగ్గర నిన్న సాయంత్రం 7 గంటల సమయంలో పట్టుకోవడం జరిగిందని ఏసీపీ మీడియాకు వివరించారు. టాటా వాహనం, ఒక మొబైల్ ఫోను సీజ్ చేసినట్లు ఆయన పేర్కొన్నారు. శంషాబాద్ డీసీపీ, షాద్‌నగర్ ఏసీపీ పర్యావేక్షణలో శంషాబాద్ ఎస్‌ఓటీ ఎస్సై రాజేశ్వర్‌రెడ్డి, అతని సిబ్బంది సహాయంతో కేసు విచారణాధికారి షాద్‌నగర్ సీఐ నవీన్‌కుమార్, సిబ్బంది విజయ్, కానిస్టేబుల్ సిబ్బందితో కలిసి రాయికల్ టోల్‌గేట్ వద్ద వాహనాల తనిఖీ చేస్తూ,, నిందితుడిని పట్టుకోవడం జరిగిందని తెలిపారు. ఈ కేసులో చాకచాక్యంగా వ్యవహరించిన షాద్‌నగర్ సీఐ నవీన్‌కుమార్, షాద్‌నగర్ ఎస్సై విజయ్, కానిస్టేబుల్ సిబ్బంది, ఎస్వోటీ ఎస్సై రాజేశ్వర్‌రెడ్డి అతని సిబ్బందిని ఏసీపీ అబినందించారు. వారికి తగిన రివార్డులను పై అధికారుల ద్వార ఇప్పించడం జరుగుతుందని పేర్కొన్నారు.

# ఐటి దాడులపై రాజకీయం సరికాదు

## బిజెపి ఎమ్మెల్యే రఘునందన్‌రావు

**హైదరాబాద్, నవంబరు 23 ప్రభాతవార్త:** కక్ష సాధింపు చర్యలలో భాగంగానే ఐటి దాడులు చేస్తున్నారని మంత్రి మల్లారెడ్డి చెప్పడం సరికాదని బిజెపి ఎమ్మెల్యే రఘునందన్‌రావు అన్నారు. బుధవారం పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో మాట్లాడారు. ఐటి దాడులపై మంత్రి మల్లారెడ్డి చేసిన వ్యాఖ్యలను ఆయన ఖండించారు. ఈ అంశాన్ని రాజకీయ కోణాన్ని ఆపాదించడం సరికాదన్నారు. సాక్షాల ఆధారంగానే అధికారులు విచారణ జరుపుతారన్నారు. కొడుకును కొట్టారంటూ మల్లారెడ్డి ఆరోపణలు చేయడంసరికాదని హితవు పలికారు. మల్లారెడ్డి ఫోన్‌లు దాచిపెట్టుకుంటున్నారంటేనే ఏదో జరిగిందని అర్ధమవుతుందన్నారు. తప్పు చేయనప్పుడు సెల్‌ఫోన్ డస్ట్‌బిన్‌లో దాచిపెట్టుకోవాల్సిన అవసరం ఏమొచ్చిందో చెప్పాలన్నారు. ఐటి అధికారులు అడిగిన ప్రజలకు సమాధానం చెప్తే సరిపోతుందన్నారు. చట్టం ముందు అందరం సమానమేనన్నారు. అధికారం అడ్డుపెట్టుకుని తప్పుచేసిన వారే భయపడుతున్నారన్నారు. ఐటి దాడులు జరిపినప్పుడల్లా గుండెపోటు వచ్చిందని అందరూ ఆసుపత్రుల్లో చేరుతుంటారని ఇది సాధారణ విషయం అన్నారు. మహేందర్‌రెడ్డి ఉదయం కూడా వాకింగ్ చేశారని, ఐటి రైడ్స్ ప్రారంభం కాగానే ఆయనకు గుండెపోటు ఎలా వస్తుందన్నారు. ప్రస్తుతం ఐటి దాడులు జరుగుతున్న నేపథ్యంలో అంతకు మించి తాను ఏమీ మాట్లాడనని అన్నారు. చట్టం దృష్టిలో తప్పుచేసిన వ్యక్తి శిక్ష అనుభవించాలని, చట్టాని ఎదుర్కోవాలని అన్నారు. అధికారం అండతో అక్రమంగా సంపాదించుకున్నవారిపైనే దాడులు జరుగుతున్నాయని అన్నారు. మంత్రి మల్లారెడ్డి వ్యాఖ్యలు బాధ్యతారాహిత్యంగా ఉన్నాయని, ప్రజాస్వామ్యానికి వ్యతిరేకంగా కెసిఆర్ పాలన సాగుతుందన్నారు.

# ప్రధానికి తలూపేవారే ఎన్నికల చీఫ్‌లా?

≫ నివేదించాలని ఆదేశించింది. ఐదుగురుసభ్యులున్న ధర్మాసనం గోయల్‌నియామకంలో ఎలాంటి విధానం జరిగింది. అత్యవసరంగా వలంటరీ రిటైర్‌మెంట్ తీసుకున్న వెనువెంటనే ఎన్నికల కమిషనర్‌గా నియమించడంలో ఆంతర్యం ఏమిటని సందేహాలు వ్యక్తంచేసింది. స్వతంత్ర వ్యవస్థ అవసరమని, కొల్లిజియం లాంటి వ్యవస్థను ఏర్పాటుచేసి అందులో ఛీఫ్‌జస్టిస్‌ను కూడా ఏర్పాటుచేయాలని దాఖలైన పిటిషన్లపై సుప్రీం ధర్మాసనం విచారణచేస్తూ ఘాటైన వ్యాఖ్యలుచేసింది. అరుణ్‌గోయల్ నియామకాన్ని హక్కుల కార్యకర్త, న్యాయవాదిప్రశాంత్‌భూషణ్ కోర్టుదృష్టికి తెచ్చారు. జస్టిస్ కెఎంజోసెఫ్ అధ్యక్షతన ఉన్న ధర్మాసనం ఎన్నికలసంఘానికి సంబంధించి దాఖలయిన పిటిషన్లపై విచారణచేస్తూ అరుణ్‌గోయల్ నియామకాన్ని కూడా ప్రస్తావించింది. ప్రశాంత్‌భూషణ్ తన వాదనను వినిపిస్తూ గోయల్ ఇటీవలే రిటైర్ అయిన ఐఎఎస్ అధికారి అని వెనువెంటనే కేంద్ర ఎన్నికల సంఘంలో ఒక కమిషనర్‌గా నియమితులయినట్లు గుర్తుచేసారు. చీఫ్ రాజీవ్‌కుమార్, మరో కమిషనర్ అనూప్‌చంద్రపాండేలతో పాటుమూడో కమిషనర్‌గా గోఎఖలే ఉన్నారన్నారు. గత గురువారం వరకూ అరుణ్‌గోయల్ సెక్రటరీస్థాయిలోప్రభుత్వంలోపనిచేసారని, హఠాత్తుగా ఆయనకు విఆర్ఎస్ ఇచ్చారని, శుక్రవారమే ఆయన్ను ఎన్నికల కమిషనర్‌గా నియమించారని ప్రశాంత్‌భూషణ్ స్పష్టంచేసారు.

60 ఏళ్లవయసులో ఈ ఏడాది డిసెంబరు 31వ తేదీ గోయల్ రిటైర్ కావాల్సి ఉందని కూడా ఆయన చెప్పారు. ప్రభుత్వ న్యాయవాది లేవనెత్తిన అభ్యంతరాలను కోర్టు తిరస్కరించింది. అటార్నిజనరల్ ఆర్ వెంకటరమణి మాట్లాడుతూ వ్యక్తిగత అంశాలను బెంచ్‌పై ప్రస్తావించడం తగదని అన్నారు. దీనిపై బెంచ్ న్యాయమూర్తులు స్పందిస్తూ ఈనియామకాల్లో అనుసరిస్తున్న విధానం మేం చూడాలనుకుంటున్నామని, ఈ అంశాన్ని వ్యక్తిగత అంశంగా పరిగణించ లేమని, ఆన్‌రికార్డులోనే పరిశీలిస్తామన్నారు. రేపటివరకూ మీకు వ్యవధి ఇస్తున్నట్లు కూడా వెల్లడించింది. ఎన్నికలసంఘం వెబ్‌సైట్‌ప్రకారం అరుణ్ గోయల్ సోమవారం అంటే నవంబరు 21వ తేదీ ఛార్జితీసుకున్నారు.

1985 బ్యాచ్‌పంజాబ్‌కేడర్ ఐఎఎస్ అధికారి. సెక్రటరీగా రాజీనామాచేసారని, భారత భారీ పరిశ్రమల శాఖలో 37 ఏళ్లకుపైగా సర్వీసులో ఉన్నారని ప్రశాంత్‌భూషణ్ గుర్తుచేసారు. 2025 ఫిబ్రవరిలో రాజీవ్‌కుమార్ ఆపదవినుంచి వైదొలిగిన వెంటనే అరుణ్‌గోయల్ ప్రధాన ఎన్నికల కమిషనర్ అవుతారు. ఇందుకోసమే గోయల్‌ను హడావిడిగా ఎన్నికల కమిషనర్ నియమించారని వాదనలు వినిపించారు. ఎన్నికల కమిషనర్ అంటే స్వయంప్రతిపత్తితో ఉండాలని, భారత ప్రజాస్వామ్య వ్యవస్థకు టిఎన్‌శేషన్ తరహా ప్రముఖులు అవసరం ఉందని సుప్రీంకోర్టు అభిప్రాయపడింది. శేషన్ పనిచేసిన తర్వాతనే ఎన్నికల కమిషన్‌గురించి ప్రజలకు తెలిసిందని న్యాయవాదులు కూడా వివరించారు.

అవసరమైతే ప్రధానమంత్రినిసైతం అభిశంసించే సమర్థత కలిగి ఉండాలని, ఆస్థాయి ఇపుడు ఉందా అని కోర్టుప్రశ్నించింది. అధికారంలో కొనసాగేందుకు ప్రభుత్వాలు తమకు అనుకూలమైనవారిని నియమించుకోవడం సహజమని అయితే ఎన్నికల కమిషన్ లాంటి స్వయంప్రతిపత్తిసంఘాలకు ఎంతమాత్రం తగదని న్యాయవాది భూషణ్ పేర్కొన్నారు. కేంద్ర కేబినెట్ నిర్ణయించడంకంటే ఈ నియామకాల వ్యవస్థ ఒక విస్తృత స్థాయి కమిటీ నిర్వహించడమే మంచిదని, ఇపుడు ఈ మర్పు ఎంతో అవసరం అని కోర్టు అభిప్రాయపడింది. ఈసందర్భంగా కోర్టు రాజ్యాంగంలోని 324వ అధికరణం ప్రస్తావించింది. ఎన్నికల కమిషనర్ల నియామకాలకు సంబంధించిన అధికరణం కూడా గుర్తుచేసింది. కమిషనర్ల నియామకానికి సంబంధించి ఒక విధానం ఉండాలని, ఇందుకోసం ఒక చట్టం పార్లమెంటును రూపొందించి ఆమోదింపచేయాలని, ఈఎంపిక విధానంపైనే స్పష్టమైన చట్టం ఉండాలని నిర్దేశించిందని, దురదృష్టవశాత్తూ 72 ఏళ్లుగా ఆవిధానం ఎక్కడా లేదని ధర్మాసనం గుర్తుచేసింది. 1991లో ఉన్న చట్టం ప్రభుత్వం ప్రస్తావించింది. ప్రధాని ఆధ్వర్యంలోని కేబినెట్ రాష్ట్రపతికి పంపించే సాంప్రదాయం ప్రస్తావించింది. అయితే ఈకేబినెట్‌నిర్ణయం ఒక అధికారిని ఎంపికచేయడం మాత్రమేనని కోర్టు చురకలువేసింది. ఎన్నికలసంఘం నియామకాల్లో కోర్టు ప్రమేయం అతి తక్కువ సంఘటనలు అత్యంత అరుదుగా మాత్రమే ఉన్నాయని, ఎన్నికల సంఘం కమిషనర్ హోదాను పరిరక్షించడమే తమ కర్తవ్యమని ప్రభుత్వ న్యాయవాదిచేసిన వాదనను కోర్టు తిరస్కరించింది. సీనియర్ అధికారులతో జాబితా రూపొందుతుందని, న్యాయశాఖకు జాబితా వెళుతుందని, ఆతర్వాతప్రధానికి వెళుతుందని ప్రభుత్వ న్యాయవాది వెంకటరమణి తెలిపారు. ప్రస్తుత వ్యవస్థ సజావుగా సాగుతోందని, కోర్టు జోక్యంచేసుకోవాల్సిన అవసరం లేదని వాదించారు. దీనిపై ధర్మాసనం న్యాయమూర్తులు స్పందిస్తూ ప్రస్తుత వ్యవస్థ సక్రమంగా లేదని తాము చెప్పడంలేదని, ఎంపిక ప్రక్రియలో పారదర్శకత కొనసాగాలన్నదే తమ అభిమతమని అన్నారు.

కోర్టు ఈనియామక ప్రక్రియలో జోక్యం అనవసరమని, ప్రభుత్వం నియమించే ప్రతి ఒక్కఫైలును కోర్టుదృష్టికి తీసుకురావడం కష్టమని ప్రభుత్వ న్యాయవాది వాదించారు.

అయితే ప్రస్తుత కమిషనర్ నియామకమే నిబంధనలకు అనుగుణంగాజరిగిందా లేదా అన్నది పరిశీలించాలిసందేనని, సుప్రీంకోర్టు విధిగా జోక్యం చేసుకుంటుందని ఐదు గురు సభ్యుల ధర్మాసనం స్పష్టంచేసింది. అంతేకాకుండా ఎన్నికలసంఘంలో సిఇసి, కమిషనర్ల నియామకానికి కొల్లిజియం వంటి వ్యవస్థను ఏర్పాటు చేయాలంటూ దాఖలైన పిటిషన్లపై జస్టిస్ కెఎంజోసెఫ్,జస్టిస్ అజయ్‌రస్తోగి, జస్టిస్ అనిరుద్ధబోస్, జస్టిస్ హృషికేశ్‌రాయ్, జస్టిస్ సిటిరవికుమార్‌లతో కూడిన ధర్మాసనం ఈ నియామక కమిటీలో భారతప్రధాన న్యాయమూర్తిని కూడా చేర్చాలని అభిప్రాయపడింది.

ప్రస్తుత వాతావరణంలో ప్రభుత్వం తమకు ఎస్ అని తలూపే వ్యక్తులకే ఎన్నికల చీఫ్‌గా బాధ్యతలు కట్టబెడు తోందని, అది స్వతంత్ర వ్యవస్థ ఎలా అవుతుందని పేర్కొంది. ప్రధానికి వ్యతిరేకంగా ఆరోపణలు వస్తే ప్రభుత్వం నియమించిన సిఇసి ప్రధానిపై చర్యలు చేపట్టగలదా అని ప్రశ్నించింది. అలాంటప్పుడు వ్యవస్థను నిర్వీర్యం చేయడం కాదా అని ప్రశ్నించింది.

## ఎపి పిసిసి కొత్త చీఫ్‌గా

# గిడుగు రుద్రరాజు

### ప్రచార కమిటీ చైర్మన్‌గా హర్షకుమార్, మీడియా కమిటీకి తులసిరెడ్డి



**విజయవాడ,నవంబరు 23, ప్రభాతవార్త:** ఎపి పిసిసి అధ్యక్షునిగా పార్టీ సిని యర్ నేతగా వున్న రుద్రరాజును నియమించారు. ఆయన నియమాక పత్రాన్ని ఎఐసీసీ అధ్యక్షుడు మల్లిఖార్జున ఖర్గే స్వయంగా ప్రకటించారు.ఇదే సందర్భంలో సుంకర పద్మశ్రీ, మస్తాన్‌వలీ, జంగా గౌతమ్‌ను ఏఐసిసి నియ మించింది. క్యాక్రమాల కార్యాచరణ కమిటీ అధ్యక్షునిగా మాజీ ఎంఎపల్లం రాజు నియమితులయ్యారు. ప్రచార కమిటీ చైర్మన్ హర్షకుమార్‌ను నియమించారు. మీడియా.సోషల్ మీడియా కమిటీ చైర్మన్‌గా తులసిరెడ్డి నియమితుల్యారు.పార్టీ తమపై ఉంచిన నమ్మకాన్ని నిలబెడతామని కొత్త కమిటీల నాయకులు తెలిపారో.

# జి20 సన్నాహక సదస్సు: చంద్రబాబుకు ఆహ్వానం



### డిసెంబరు 5న బాబు ఢిల్లీకి

**విజయవాడ,నవంబరు23,ప్రభాతవార్తప్రతినిధి:** భారత్‌లో వచ్చే ఏడాది నిర్వహిస్తున్న జీ-20 దేశాల కూటమి సమావేశ నేపథ్యంలో కేంద్ర ప్రభుత్వం ఈ నెల 5న ఢిల్లీలో ప్రధాని నరేంద్ర మోడీ అధ్యక్షతన సన్నాహక సమావేశాన్ని నిర్వహిస్తుంది.ఈ సమావేశానికి తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షునిగా హోదాలో విపక్షనేత చంద్రబాబుకు ఆహ్వానం అందించింది.ఇందులో పాల్గొనేందుకు తెలుగుదేశం పార్టీ అధి నేత చంద్రబాబు నాయుడు డిసెంబరు5న ఢిల్లీ వెళ్ళనున్నారు.ప్రధాని మోడీ అధ్యక్షతనజరిగే ఈసమావేశంలోజీ-20 సదస్సు పై ప్రధానంగా చర్చజరుగుతుంది.దీని ద్వారా రాజ కీయ పార్టీల సూచనలు, అభిప్రాయాలను కేంద్ర ప్రభుత్వం తెలుసుకోనుంది. డిసెంబర్5న సాయంత్రం 5గంటలకు రాష్ట్రపతి భవన్‌లో ఈ సమావేశం జరుగుతుంది.ఇందు కోసం అన్ని పార్టీల అధ్యక్షులకు కేంద్రమంత్రి ప్రహ్లాద్ జోషి,సహాయ మంత్రులు అర్జున్‌రాం మేఘ్వాల్, మురళీధరన్‌లు ప్రత్యేకంగా ఫోన్‌చేసి ఈ బేటీ ముఖ్య ఉద్దేశం, అజెండాలోని కీలకంశాన్ని వివరించారు. కాంగ్రెస్, బీఎస్పీ,వైకాంగ్రెస్, టిఆర్ఎస్,తెలుగుదేశం పార్టీల అధ్యక్షులతో పార్లమెంటరీ వ్యవహారాల మంత్రి ఫోన్‌లో మాట్లాడినట్లు సమాచారం.వామపక్షాలు సహా ఇతరపార్టీల నేతలతో అర్జున్‌రాం మేఘ్వాల్, మురళీధరన్‌లు మాట్లాడి కార్యక్రమ అజెండాను వివరించారు. ప్రధాని నరేంద్రమోడీ ఇటీవల ఇండోనేషియాలోని బాలిలో జరిగిన కార్యక్రమంలో జీ-20 దేశాల అధ్యక్షునిగా ఎన్నికయ్యారు.

# జగ్గుస్వామి, తుషార్‌ల అరెస్టుకు ప్రత్యేక బృందాలు

≫ రోజుల పాటు కస్టడీకి ఇవ్వాలని సిట్ దాఖలు చేసిన పిటిషన్‌పై ఎసిబి కోర్టు గురువారం తీర్పును ఇవ్వనుంది.

రాష్ట్రంలో బిజెపి, టిఆర్ఎస్‌ల మధ్య రాజకీయంగా యుద్ధానికి దారితీసిన ఫాం హౌస్ కుట్ర కేసుపై సిట్ విచారణ మరింత వేగం పుంజుకుంది. ఈ కేసులో సిట్ నుంచి తాఖీదులు అందుకున్న నలుగురిలో కరీంనగర్‌కు చెంది న్యాయవాది శ్రీనివాస్ మినహా బిఎల్ సంతోష్, కేరళకు చెందిన వైద్యుడు జగ్గుస్వామి, తుషార్‌లు ఇప్పటి వరకు విచారణకు రాని విషయం తెలిసిందే. ఇందులో సంతోష్ సిట్ అధికారులను గడువు కోర గా జగ్గుస్వామి, తుషార్‌లు పత్తా లేకుండా పోయారు. దీంతో వీరిద్దరి కోసం సిట్ అధికారులు లుకవు ట్ నోటీసులు జారీ చేయడంతో పాటు విదేశాలకు పారిపోకుండా వుండేందుకు దేశ వ్యాప్తంగా విమానాశ్రయాలు, ఓడ రేవుల వద్ద అ లర్ట్ ప్రకటించడం విదితమే. వీరిద్దరిని అరెస్టు చేసేందుకు కొన్ని బృందాలు దేశ వ్యాప్తంగా గాలింపు చేబట్టాయి. వీరు కేరళలోనే వున్నారని సమాచారం అందడంతో అక్కడే గాలింపు జరుగుతోంది. ఇదే సమయంలో గుజరాత్‌లో బిజెపి తరపున ప్రచారం చేస్తున్న సంతోష్‌ను విచారణకు రప్పించేందుకు సిట్ ముమ్మర ప్రయత్నాలు చే యసాగింది. ఇందులో భాగంగా బుధవారం నాడు హైకోర్టులో సంతోష్ విచారణకు గైర్హాజర్ అవడంపై సిట్ పిటిషన్ దాఖలు చేయగా దీనిపై ధర్మాసనం విచారించింది. దీనిపై ఇరువర్గాల మధ్య వాదోపవాదాలు జరిగాయి. సంతోష్ బిజెపి తరపున గుజరాత్‌లో ప్రచారంలో వున్నందున ఇప్పటి కిప్పుడు విచారణకు రాలేదని ఆయన తరపు న్యాయవాది వాదించారు. ఇదే విషయాన్ని తన క్లయింటు సిట్‌కు సమాచారం అందించాడని ఆయన కోర్టుకు విన్నవించారు. ఫాం హౌస్ కుట్ర కేసుతో సంబంధాలు లే ని వారికి కూడా సిట్ సమన్లు జారీ చేస్తోందని ఆయన ఆరోపించారు. ఈ వాదనలను సర్కారు తరపు న్యాయవాది తోసిపుచ్చారు. సంతోష్ సిట్ విచారణకు హాజరు కావాల్సిందేనని హైకోర్టు స్పష్టం చేసిన తరువాత ఈ నాటకం ఏమిటని ఆయన ప్రశ్నించారు. ఈ కేసుతో సంబంధం లేని వారిని సిట్ ఇబ్బంది పెట్టడం లేదని, సంబ ంధాలు వున్న వారికే నోటీసులు జారీ చేసిందని, మరింత మందికి తాఖీదులు ఇస్తుందని ఆయన తెలిపారు. విచారణకు గైర్హాజర్ అవుతూ కోర్టులను ఆశ్రయిస్తున్న సం తోష్ అరెస్టుపై వున్న స్టేను తొలగించాలని సర్కారు తరపు న్యాయవాది హైకోర్టును కోరారు. దీనిపై స్పందించిన హైకోర్టు సంతోష్ అరెస్టుపై వున్న స్టేను తొలగించేం దుకు నిరాకరించింది. దీంతో పాటు సంతోష్‌కు మరోసారి ఆయన ఈ మెయిల్‌కు నోటీసులు పంపాలని, ఏ రోజున విచారణకు రావాలో అందులో వెల్లడించాలని హై కోర్టు పేర్కొంది. దీనిపై పూర్తి వివరాలతో ఈ నెల 29వ తేదీన కౌంటర్ దాఖలు చేయాలని అడ్వకేట్ జనరల్‌ను హైకోర్టు ఆదేశిస్తూ దీనిపై విచారణను నవంబర్ 30వ తేదికి వాయిదా వేసింది.

**మరో ఇద్దరికి తాఖీదులు...ముగ్గురు నిందితుల కస్టడీపై నేడు తీర్పు ఇవ్వనున్న ఎసిబి కోర్టు:** ఇదిలావుండగా ఫాం హౌస్ కుట్ర కేసులో తాజాగా సిట్ అధికారులు మరో ఇద్దరికి తాఖీదులు జారీ చేశారు. ఇందులో ఇప్పటికే అరెస్టయిన నందకుమార్ సతీమణి చిత్రలేఖ, అంబర్‌పేట్‌కు చెందిన న్యాయవాది ప్రతాప్ గౌడ్‌లను వెంటనే విచారణకు రావాలని సిట్ ఆదేశించింది. అయితే వీరిలో ఒకరు విచారణకు హాజరైనట్లు తెలు స్తోంది. ఈ కేసులో వీరిద్దరికి కొన్ని విషయాలు ముందుగానే తెలుసునని, ఈ క్రమంలో వీరిని విచారించాలని భావించిన సిట్ తాఖీదులు జారీ చేసింది. వీరిని కూడా రెండు రోజుల పాటు విచారించే వీలుంది. మరోవైపు ఈ కేసులో అరెస్టయి చంచల్‌గూడ జైల్లో రిమాండు ఖైదీలుగా వున్న రామచంద్ర భారతి, సింహయాజులు, నంద్‌కుమార్‌లను వారం రోజుల పాటు కస్టడీకి ఇవ్వాలని సిట్ దాఖలు చేసిన పిటిషన్‌పై ఎసిబి కోర్టులో బుధవారం వాదనలు ముగిశాయి. దీనిపై సర్కారు తరపున, నిం దితుల తరపున సీనియర్ న్యాయవాదులు వాదించారు. ముగ్గురు నిందితులకు కుట్ర కేసు ముందుగానే తెలుసునని, వీరిని వారం రోజుల పాటు కస్టడీకి ఇస్తే అనేక వి షయాలు వెలుగు చూస్తాయని సర్కారు తరపున వాదించిన న్యాయవాది కోర్టును కోరారు. దీనిని డిఫెన్స్ న్యాయవాది ఖండించారు. ఇరువర్గాల వాదనలు విన్న తరు వాత ముగ్గురు నిందితుల కస్టడీపై ఎసిబి కోర్టు గురువారం తీర్పును వెలువరిం చనున్నట్లు ప్రకటించింది.

# రాష్ట్ర బడ్జెట్‌లో రూ.45 వేల కోట్ల లోటు!

### కేంద్ర గ్రాంటులో రూ.30 వేల కోట్ల వరకూ కోత

### లోటును తగ్గించేందుకు ఆర్థిక శాఖ కసరత్తు

**హైదరాబాద్, నవంబరు 23, ప్రభాతవార్త:** కేంద్ర వ్యవహార శైలి కారణంగా ఎఫ్ఆర్‌బిఎంలో కోత, గ్రాంట్ ఇన్‌ఎయిడ్ అంచనాల్లో కోత వంటి వాటితో 2022-23 ఆర్థిక సంవత్సరంలో తెలంగాణ రాష్ట్ర వార్షిక బడ్జెట్‌లో ఏకంగా 45 వేల కోట్ల రూపాయల మేర లోటు ఏర్పడనుందని ఆర్థిక శాఖ అధికారవర్గాలు అంచనా వేస్తున్నాయి. ప్రధానంగా గ్రాంట్ ఇన్ ఎయిడ్ కింద కేంద్ర సాయం అంచనాల్లో 20 నుండి 30 వేల కోట్ల రూపాయల మేర లోటు ఏర్పడుతుందని లెక్కకడుతున్నాయి. దీన్ని సాధ్యమైనంత వరకూ తగ్గించేందుకు ప్రయత్నాలు ముమ్మరం చేశాయి. ఇందులో భాగంగా రాష్ట్రంలో పెరుగుతున్న వ్యయాన్ని నియంత్రించడంతో పాటు, ఆదాయాన్ని పెంచుకునేందుకు రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యమ్నాయ చర్యలు చేపట్టింది. పలు ప్రభుత్వ పథకాలు తప్పనిసరి అమలు, ఉద్యోగుల జీత భత్యాలు తదితర ఖర్చులు పెరిగిపోతున్నందున ప్రత్యమ్నాయ మార్గాల్లో ఆదాయాన్ని పెంచుకోవడంపై దృష్టి సారించింది. ఇందులో భాగంగా వివిధ ప్రభుత్వ శాఖల్లో పన్ను వసూళ్ల లక్ష్యాన్ని పెంపొందించే దిశగా చర్యలు తీసుకోవాలని నిర్ణయించింది. ప్రజలపై ఎక్కువ భారం పడకుండా అదనపు నిధులను సమీకరించే మార్గాలను అనుసరించేందుకు చర్యలు చేపట్టనుంది. ఇదే సమయంలో పన్నేతర ఆదాయంపై ప్రత్యేక శ్రద్ధ పెట్టేందుకు ఆర్థిక శాఖ ఇప్పటికే సంబంధిత అధికారులకు సూచించింది. ముఖ్యంగా రాష్ట్రంలో ఇసుకు అమ్మకాలు, రాజీవ్ స్వగృహ ఇండ్లు, నిరుపయోగ భూముల అమ్మకాలు, మైనింగ్ రాయల్టీ పెంపు, వాణిజ్య పన్నుల లీకేజీలను అరికట్టడం వంటి అంశాలపై ఫోకస్ పెట్టాలని ఆదేశాలు కూడా వెళ్లాయి. ఈ ఏడాది భూముల విలువను సవరించినా, చాలా ప్రాంతాల్లో అంచనాల కంటే తక్కువ పెరిగిందని, అటువంటి ప్రాంతాల్లో మరోసారి భూముల విలువను పెంచాలనే నిర్ణయానికి వచ్చినట్లు సమాచారం. మరోపక్క నిధుల వినియోగంపై కఠినమైన ఆంక్షలు విధించింది.

అత్యవసర, ప్రధానమైన పథకాలు, కార్యక్రమాలకే నిధులను ఖర్చు చేయాలని, కేంద్రం ఇచ్చే నిధుల్లో కోత, రాష్ట్రంలో పెరుగుతున్న వ్యయం, అందుకు అనుగుణంగా ఆదాయం రాకపోవడంతో తెలంగాణ ఖజానా పరిస్థితి క్లిష్టంగా తయారైంది. దీంతో ప్రధానంగా సంక్షేమ, అభివృద్ధి పథకాలు, కార్యక్రమాలకు సంబంధించి ముఖ్యమైన వాటికే నిధులను విడుదల చేయాలని అధికారులకు సమాచారం అందింది. మరోపక్క కొత్తగా పింఛన్ల మంజూరు, దళితబంధు పథకం రెండో విడత అమలు, అలాగే తాజాగా ప్రకటించిన గిరిజన బంధు, వ్యవసాయ రుణాల మాఫీకి నిధులు సమకూర్చడం, కొత్త పోస్టుల భర్తీ నేపథ్యంలో ఉద్యోగుల జీతభత్యాలు పెరగం వాటికి తప్పనిసరిగా నిధులు అవసరమైన నేపథ్యంలో ఇతర వాటికి నిధుల ఖర్చు విషయంలో ఆంక్షలు విధిస్తూనే అదే సమయంలో నిధుల సమీకరణ, ప్రత్యమ్నాయ ఆదాయ మార్గాలను పెంచే దిశగా చర్యలు చేపట్టినట్లు ఆర్థిక శాఖ అధికారవర్గాలు వెల్లడించాయి.

# రాష్ట్రంలో తాజా కేసులు 12

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి హైదరాబాద్,నవంబర్23:** రాష్ట్రంలో కరోనా పాజటీవ్ కేసులు మెల్లగా తగ్గుతున్నాయి. బుధవారం సాయంత్రం వరకు ఒక్క రోజులో 12 కేసులు నమోదైనట్లు వైద్య ఆరోగ్యశాఖ తెలిపింది. ఇప్పటివరకు రాష్ట్రంలో 8,41,042 పాజిటీవ్ కేసులు నమోదయ్యాయి. గడిచిన 24 గంటలో కరోనా వల్ల మృతి చెందినట్లుగా నమోదు కాలేదు.రాష్ట్రంలో ఇప్పటివరకు మృతి చెందిన వారి సంఖ్య 4111 వరకు చేరింది.ఒక్క రోజులో 5931 మందికి కరోనా పరీక్షలు నిర్వహించారు.ఇప్పటి వరకు రాష్ట్రంలో 3,80,76,039మందికి కరోనా పరీక్షలు నిర్వహించారు.ఇప్పటి వరకు కరోనా నుంచి 8,36,825మంది కోలుకోగా (99.50శాతం) బుధవారం 22 మంది కోలుకున్నారు,మొత్తం యాక్టీవ్ కేసుల సంఖ్య 106కు చేరింది. బుధవారం నమోదైన కేసుల్లో జిహెచ్‌ఎంసి పరిధిలో7 కరోనా పాజిటీవ్ కేసులు నమోదయ్యాయి.

# గవర్నర్లు బిల్లులను పెండింగ్‌లో పెట్టకుండా రాజ్యాంగ సవరణ చేయాలి

### నేసనల్ లా కమిషన్ చైర్మన్ జస్టిస్ రితురాజ్ అవస్థికి వినోద్‌కుమార్ లేఖ

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి హైదరాబాద్,నవంబర్23:** తెలంగాణతో పాటు పలు రాష్ట్రాల్లో చట్టసభలు ఆమోదించిన బిల్లులను గవర్నర్లు పెండింగ్‌లో పెట్టే పరిస్థితులు ఉత్పన్నం కాకుండా రాజ్యాంగ సవరణ చేయాల్సిన అవసరం ఉందని రాష్ట్ర ప్రణాళికా సంఘం ఉపాధ్యక్షుడు వినోద్‌కుమార్ అభిప్రాయపడ్డారు.గడువులోగా బిల్లులను ఆమోదించే పరిస్థితి ఉండాలన్నారు. ఈ మేరకు జాతీయ న్యాయ కమిషన్ చైర్మన్ జస్టిస్ రితురాజ్ అవస్థికి వినోద్‌కుమార్ లేఖ రాశారు.' రాజ్యాంగంలోని 200వ ఆర్టికల్‌ను సవరించి 'యాస్ సూన్ యాస్ పాసిబుల్' పదం స్థానంలో' విత్ ఇన్ 30డేస్'గా మార్చాలి. ఈమేరకు కేంద్ర ప్రభుత్వానికి సిఫారసు చేయాలి. యాస్ సూన్ యాస్ పాసిబుల్ అన్న 200వ ఆర్టికల్‌లోని వెసులుబాటును కొంత మంది గవర్నర్లు తమకు అనుకూలంగా మార్చుకుంటున్నారు. ఆయా రాష్ట్రాల ప్రభుత్వాలు అసెంబ్లీ,మండలిలో ఆమోదించి పంపిన బిల్లులను నెలల తరబడి పెండింగ్‌లో పెడుతున్నారు. అలా కాకుండా 30 రోజులకు సవరించడం వల్ల గవర్నర్లు నిర్ణీత గడువులోగా ఆమోదించడమో... తిరస్కరించడమో... లేక రాష్ట్రపతికి పంపే పరిస్థితులు ఉంటాయి. సవరణలు చేయకపోతే గవర్నర్లు ఆయా రాష్ట్రాల ప్రభుత్వాలను ఇబ్బందులకు గురి చేసేందుకు అవకాశం ఉంటుంది. ప్రజాస్వామ్యయుతంగా,ప్రజల తీర్పుతో ఏర్పడిన రాష్ట్ర ప్రభుత్వాలను రాజకీయంగా నామినేట్ అయిన గవర్నర్లు ఇబ్బందులకు గురి చేయడం దురదృష్టకరం, గవర్నర్ వ్యవస్థతో తెలంగాణ రాష్ట్రం సహా తమిళనాడు,కేరళ,పశ్చిమబెంగాల్ సహా దేశవ్యాప్తంగా అనేక రాష్ట్రాల ప్రభుత్వాలు ఏదో ఒక విధంగా ఇబ్బంది పడుతున్నాయి. బిజెపి పాలిత రాష్ట్రాల్లో పూర్తి సానుకూలంగా ఉన్న గవర్నర్లు. బిజెపియేతర ప్రభుత్వాలు ఉన్న రాష్ట్రాల్లో మాత్రం ఇబ్బందులకు గురి చేస్తున్నారు. ఆర్టికల్ 200కు సవరణలు చేస్తే తప్ప ఆయా రాష్ట్రాల్లోని ప్రభుత్వాలు సాఫీగా పాలన చేసే పరిస్థితులు ఉండవు, గవర్నర్ల బాధ్యతలు,బిల్లుల ఆమోదానికి నిర్ణీత గడువు నిర్దేశించాల్సిన ఆవశ్యకత ఎంతైనా ఉంది, రాష్ట్రంలోని వివిధ విశ్వవిద్యాలయాల్లో ఖాళీగా ఉన్న 1,062 అసిస్టెంట్ ప్రొఫెసర్ పోస్టుల భర్తీని చేపట్టాల్సి ఉంది. ఉమ్మడి నియామక బోర్డు ఏర్పాటు బిఉల్ల గవర్నర్ వద్ద ఇంకా పెండింగ్‌లోనే ఉంది.

గవర్నర్లతో ఇలాంటి పరిస్థితులు దేశంలోని పలు రాష్ట్రాల ప్రభుత్వాలు ఎదుర్కొంటున్నాయి. ఈ పరిస్థితులు పూర్తిగా మారాల్సిన అవసరం ఉంది' అని లా కమిషన్ చైర్మన్‌ను లేఖలో కోరారు.

### 26 నుంచి కెనరాబ్యాంకు ఆఫీసర్స్ అసోసియేషన్

# జాతీయస్థాయి మహాసభలు

### మంగళగిరిలో 3రోజులపాటు నిర్వహణ

**విజయవాడ, నవంబరు 23, ప్రభాతవార్త:** కెనరా బ్యాంకు ఆఫీసర్స్ అసోసియేషన్ 19వ త్రైవార్సిక జాతీయస్థాయి మహాసభలు ఈనెల 26,27,28 తేదీల్లో మంగళగిరి సమీపంలోని సికె కన్వెన్షన్ హాలులో జరగనున్నాయి.. ఈ సభల్లో పాల్గొనేం దుకు దేశనలుమూలల నుంచి ఎలక్టెడ్ డెలిగేట్స్ హాజరుకానునానరు. ఈసభల సందర్భంగా విజయ వాడలోని హోటల్స్‌లో భారీమొత్తంలో గదులు, వసతికోసం ఏర్పాటు చేశారు.. తెలుగు వ్యక్తి, యువ నాయకుడు జనరల్ సెక్రటరీ ఆఫ్ కెనరా బ్యాంకు ఆఫీసర్స్ అసోసియేషన్ అయిన రవి కుమార్ ఆధ్వర్యంలోఎండి అండ్ సిఇఒ ఆఫ్‌కెనరా బ్యాంకు ఎల్‌వి ప్రభాకర్ ముఖ్యఅతిథిగా మరెందరో అతిరథ మహారథుల మధ్య ఈ సభలుఘనంగా జరిపేందుకు ఏర్పాట్లు ముమ్మరంచేశారు..

## బిజెపికి పోయేకాలం దాపురించింది:

# ఎమ్మెల్యే కెపి వివేకానంద



**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి హైదరాబాద్, నవంబర్23:** ఎమ్మెల్యేల కొనుగోలు యత్నం కేసులో అడ్డంగా దొరికిపోయిన బిజెపి దర్యాప్తు పేరిట టిఆర్ఎస్ ప్రజాప్రతినిధులపై భౌతిక దాడులకు పాల్పడుతున్నారని ఎమ్మెల్యే వివేకానంద ఆరోపించారు. బిజెపికి పోయేకాలం దాపురించిందని వ్యాఖ్యానించారు. బుధ వారం టిఆరెసెల్పీ కార్యాలయంలో ఆయన మీడియాతో మాట్లాడారు. మునుగోడు ఓటమి తర్వాత టిఆర్ఎస్‌పై కక్షపూరితంగా ఈడీ,ఐటీ దాడులు చేయిస్తుందని మండిపడ్డారు. సిబిఐ,ఈడీ,ఈటీలు బిజెపి జేబు సంస్థలుగా మారిపోయాయని పేర్కొన్నారు. మంత్రి మల్లారెడ్డి నివాసంపై ఐటీ దాడుల కోసం రోజూ 40లక్షల రూపాయలు ఖర్చు పెడుతున్నారని పేర్కొన్నారు. రాష్ట్ర ప్రభుత్వం వేసిన సిట్ దర్యాప్తు ముమ్మరం అయినందుకే ప్రజల దృష్టి మళ్లించేందుకు బిజెపి ఐటీ,ఈడీ దాడులకు పురి గొల్పుతోందని ఆరోపించారు. మోడీ కక్ష సాధింపు చర్యలను గట్టిగా ఎదుర్కొంటామని,దేనికి భయపడబోమని స్పష్టం చేశారు. బిఎల్ సంతోష్ కోసం బండి సంజయ్ మొసలి కన్నీళ్లు కారుస్తున్నారని ఆరోపించారు. సంతోష్ దేవుడా,దయ్యమా విచారణ సంస్థలు తేలుస్తాయని పేర్కొన్నారు.

# ఆయుధాలు ఇవ్వాల్సిందే... నేటి నుంచి విధుల బహిష్కరణ

### టి.సర్కార్‌కు ఫారెస్ట్ సిబ్బంది అల్టిమేటం

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి హైదరాబాద్,నవంబర్23:** ఎఫ్ఆర్వో శ్రీనివాసరావుపై దాడి ఘటనతో,అటవీశాఖ సిబ్బంది డిమాండ్ మరోసారి తెరపైకి వచ్చింది. ఆయుధాలు ఇస్తేనే తాము విధులు నిర్వహిస్తామంటూ స్పష్టం చేస్తున్నారు. ఈ క్రమంలో గురువారం నుంచి విధుల బహిష్కరణకు ఫారెస్ట్ సిబ్బంది పిలుపు ఇచ్చారు. పోలీసులకు ఇచ్చినట్లే ప్రభుత్వం తమకూ ఆయుధాలు ఇవ్వాలంటూ డిమాండ్ చేస్తున్నారు. ఫారెస్ట్ సిబ్బంది,స్పష్టమైన హామీ ఇస్తేనే విధులకు హాజరు అవుతామని తెలంగాణ ప్రభుత్వానికి అల్టిమేటం జారీ చేశారు. దీనిపై తెలంగాణ ప్రభుత్వం స్పందించే అవకాశం ఉంది. ఖమ్మం ఈర్లపూడిలో గుత్తికోయల దాడిలో మరణించిన శ్రీనివాసరావుకు అంత్యక్రియలు బుధవారం ప్రభుత్వ లాంఛనాలతో జరిగాయి. మంత్రులు ఈ కార్యక్రమానికి హాజరు కాగా, ఫారెస్ట్ సిబ్బంది తమ నిరసన తెలియజేయడంతో కాసేపు ఉద్రిక్తత నెలకొంది.

**ప్రత్యేక హెలికాప్టర్‌లో ఖమ్మం బయల్దేరిన మంత్రులు, ఎంపీ**

ఎఫ్ఆర్వో చల్లమల్ల శ్రీనివాసరావు గుత్తికోయల దాడిలో గాయపడి మృతి చెందిన విషయం తెలిసిందే.ఆయన అంత్యక్రియల్లో పాల్గొనేందుకు వెళ్లాలని మంత్రులు, ఎంపీ లకు ముఖ్యమంత్రి కెసిఆర్ ఆదేశించారు. ఈ మేరకు ఖమ్మం నగరానికి హైదరాబద్‌లోని బేగంపేట విమానాశ్రయం నుంచి ప్రత్యేకహెలికాప్టర్ ద్వారా మంత్రులు పువ్వాడ అజయ్‌కుమార్, ఇంద్రకరణ్‌రెడ్డితోపాటు రాజ్యసభ ఎంపీ వద్దిరాజు రవిచంద్రలు బయల్దేరి వెళ్లారు.

# స్థానిక రైల్వే ప్రాజెక్టుల మంజూరు అధికారం డిఆర్‌ఎంలదే

**గుంతకల్లు రైల్వే, నవంబరు 23 ప్రభాతవార్త:** భారతీయ రైల్వేలోని డివిజన్లకు సంబంధించిన అభివృద్ధి పనులను మంజూరుచేసే అధికారం, పరిధులను నిర్ణయిస్తూ రైల్వే బోర్డు ఆదేశాలు జారీ చేసింది. రైల్వే డివిజన్ల పరిధిలో పనులన్నింటినీ కలిపి ఒకే గొడ్లుగు కింద చేపట్టబోవు అభివృద్ధి పనులను చేపట్టేందుకు మంజూరు చేసే ఆర్థిక అధికార పరిధిని ప్లాన్ హెడ్-16 కింద ట్రాఫిక్ సదుపాయాల కల్పన, రైల్వే స్టేషన్ యార్డుల పునర్నిర్మాణం తదితర పనులకు సంబంధించి రూ.1.5 కోట్ల రూపాయల నిధులను మంజూరు చేయడంతోపాటు, ప్లాన్ హెడ్-29, రోడ్డు భద్రతా, లెవెల్ క్రాసింగ్‌లకు సంబంధించిన పనులకై రూ.2.5 కోట్ల రూపాయలు, ప్లాన్ హెడ్-30లో, ఆర్‌ఓబి, ఆర్‌యుబిలకై రూ.ఒక కోటి రూపాయలు, పాన్ హెడ్-33 సిగ్నల్, టెలికాం పనులకై రూ.2.5కోట్లు ప్లాన్‌హెడ్-36లో విద్యుత్, టిఆర్‌డి తదితర పనులకై రూ.2.5 కోట్లు, ప్లాన్ హెడ్-42, రైల్వే వర్క్‌షాపులు, ఉత్పత్తి కర్మాగా రాల పనులకు సంబంధించి రూ.2.5 కోట్లు, ప్లాన్‌హెడ్-51లో, సిబ్బందికి మౌలిక సదుపాయాల కల్పనకై రూ.2.5కోట్లు, ప్లాన్‌హెడ్-53లో, వినియో గదారుల మౌలిక సదుపాయాల కల్పనకై రూ.2.5 కోట్ల ప్లాన్ హెడ్-64లో, పేర్కొన్న ఇతర అభివృద్ధి పనులను చేపట్టేందుకు రూ.2.5 కోట్ల రూపాయల వరకు ప్రాజెక్టు పనులను,నిధులను మంజూరు చేసే అధికారాన్ని రైల్వే బోర్డు డిఆర్‌ఎంలకు కల్పించింది.

## సత్యసాయి శతజయంతి

# యేడాదిపాటు సాగాలి

### లక్షలాదిమందికి ప్రాణదాత.. శాంతిదూత

## 150 దేశాలలో సాయిసంస్థ సేవలు అమోఘం: కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి



బుధవారం ప్రశాంతినిలయంలో జరిగిన సత్యసాయి జయంతి వేడుకల్లో కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి, తదితరులు

**శ్రీసత్యసాయి జిల్లా, నవంబరు 23, ప్రభాతవార్త ప్రతినిధి:** ప్రపంచ వ్యాప్తంగా కోట్లాది మంది భక్తుల హృదయాలలో కొలువైన సత్యసాయి బాబా ఓ శాంతిదూత, లక్షలాది మంది ప్రాణదాత... అవతార పురుషు డని కేంద్ర సాంస్కృతిక, పర్యాటకశాఖ మంత్రి కిషన్ రెడ్డి పేర్కొన్నారు. శ్రీసత్యసాయి బాబా 97వ జయంతి వేడుకలలో ముఖ్యఅతిథిగా పాల్గొన్న ఆయన ప్రశాంతి నిలయంలోని సాయికుల్వంత్ హాలు సభామందిరంలో భక్తులను ఉద్దేశించి ప్రసంగించారు. ఓ వ్యక్తి సకలజనులచేత మతాలకు, కులాలకు అతీతంగా పూజించ బడడం, ఆరాధించబడడం, ప్రేమించబడడం సామాన్యమైన విషయం కాదని, దైవాత్ములకే అది సాధ్యమని అలాంటి కోవకు చెందిన వారే శ్రీసత్యసాయి బాబా అన్నారు. శ్రీసత్యసాయి సెంట్రల్ ట్రస్ట్ 150 దేశాలలో తమ సేవా సంస్థల ద్వారా పలు సేవా కార్యక్రమాలు చేపడుతుండడం హర్షించదగ్గ విషయమన్నారు. ప్రభుత్వాలు చేయలేనటువంటి ఎన్నో పనులను భగవాన్ సత్యసాయి బాబా చేసి చూపించారని, ఉచిత వైద్యం, విద్య, త్రాగునీరు ను అందించి ఆదర్శప్రాయునిగా నిలిచారన్నారు. బాబా ఓ తత్వవేత్త, శాస్త్రవేత్త, మార్గదర్శకుడని, శాస్త్రజ్ఞులు కూడా చేయలేనటువంటి ఎవరికీ అంతుచిక్కనటువంటి అనేక అంశాలకు మార్గనిర్దేశం చేసి దేశానికి, దేశ, పేద ప్రజలకు అందించినటువంటి ఓ గొప్ప మానవరూపం దాల్చిన భగవంతునిగా ఆయన అభివర్ణించారు. పేదల ఆకలితీర్చిన అన్నదాత, దాహార్తితో తహతహలాడే సందర్భంలో గ్రామీణ ప్రాంత వాసులకు దాహార్తిని తీర్చిన అపరభగీరథుడు సత్యసాయి అన్నారు. బాబా అంటే ఓ సదేశం, ఓ ఆధ్యాత్మిక గని, ఓ వెలుగు, ఓ విశ్వాసం, ఓ నమ్మకం, ఓ స్నేహితుడు, ఓ ధైర్యం, మనందరి గురువు, భక్తిభావం, అందరి కష్టాలు, బాధలలో పాలు పంచుకునే దైవస్వరూపుడన్నారు. 2004లో హైదరాబాద్ నుండి తాను మొట్టమొదట ఎమ్మెల్యేగా బాబా ఆశీస్సులతో గెలుపొందిన తరుణంలో వేలాది మంది చిన్న పిల్లలు గుండె సంబంధిత వ్యాధులతో ఆఖరి శ్వాసతో ఉన్న సమయంలో నిరుపేదలకు ఉచితంగా ఈ దేశంలో గుండె ఆపరేషన్లు చేసే వైద్య శాలలు ఏవైనా ఉన్నాయంటే బాబా జన్మస్థలమైన పుట్టపర్తి అని చెప్పేవారమన్నారు. ఎల్.కె.అధ్వానితో కలసి పుట్టపర్తికి వచ్చిన సందర్భంలో అద్వాని తనకు చెప్పిన విషయాన్ని గుర్తు చేసుకుంటూ, 1975లో ఎమర్జెన్సీ సమయంలో అద్వాణిని బెంగుళూరు జైలులో ఉంచగా, ఆయన సతీమణి కమల అద్వాణి తమ సన్నిహితుల సూచన మేరకు ప్రశాంతి నిలయంకు రాగా, భక్తుల మధ్యలో ఉన్న ఆమెను చూస్తూ మీ భర్త జైలు నుండి నెలలో విడుదల అవుతారని చెప్పిన మేరకే అద్వాణి జైలు నుండి బయటకు వచ్చిన విషయాన్ని మంత్రి ఈ సందర్భంలో గుర్తు చేశారు. బాబా సూచించిన 5 డిలను ఆచరిస్తే వ్యక్తులు, వ్యవస్థలు ఎంత ఉన్నత స్థాయికి అయిన చేరవచ్చన్న బాబా సూక్తిని ఈ సందర్భంగా వివరించారు.





# రాజసం నీ ఇంటి పేరు..

## 25న 'వీరసింహారెడ్డి' ఫస్ట్‌సింగిల్

నటసింహ నందమూరి బాలకృష్ణ మాస్ యాక్షన్ ఎంటర్‌టైనర్ 'వీరసింహారెడ్డి' .. గోపీచంద్ మలినేని దర్శకత్వంలో మైత్రీ మూవీ మేకర్స్ పతాకంపై ప్రతిష్టాత్మకంగా తెరకెక్కుతున్న ఈచిత్రం సంక్రాంతి కానుకగా ప్రేక్షకులముందుకు రాబోతోంది.. ఈసినిమా షూటింగ్ ప్రసు_తం హైదరాబాద్‌లో జరుగుతోది.. వీరసింహారెడ్డి ఫస్ట్‌సింగిల్ జై బాలయ్య.. నవంబర్ 25న లాంచ్ కానుంది.. ఈసందర్భంగా రాజసం నీ ఇంటి పేరు.. అనిపేర్కొంటూ మేకర్స్ విడుదల చేసిన పోస్టర్‌లో బాలకృష్ణ లుక్ ఫ్యాన్స్‌ను మెస్మరైజ్ చేసింది.. వైట్ అండ్ వైట్ డ్రెస్‌లో ట్రాక్టర్ నడుపుతూ రాయల్‌గా కన్పించారాయన.. ఈచిత్రంలోశ్రుతిహాసన్ హీరోయిన్‌గా నటిస్తోంది. దునియా విజయ్, వరలక్ష్మీశరత్‌కుమార్ ఇతర పాత్రలు పోషిస్తున్నారు. మైత్రీ మూవీ మేకర్స్ పతాకంపై నిర్మాతలు నవీన్ యెర్నేని, వై.రవిశంకర్ ఈచిత్రాన్నిభారీగా నిర్మిస్తున్నారు.. స్టార్ రైటర్ సాయిమాధవ్ బుర్రా మాటలు అందిస్తున్నారు. 2023 సంక్రాంతికి ప్రపంచ వ్యాప్తంగా గ్రాండ్‌గా విడుదల కానుంది.

# లెజండరీ దర్శకుడిని కలిసిన 'విశ్వనటుడు'



ఇండియా సినిమా వద్ద సెన్సేషనల్ కాంబినేషన్స్ ఎప్పటికీ చెక్కుచెదరకుండా ఉంటాయి.. అలాంటి అరుదైన అపురూప కలయికలో కళాతపస్వి కె.విశ్వ నాథ్, 'లోకనాయకుడు' కమల్ హాసన్ కాంబినేషన్ కూడ ఒకటి.. మరి వీరి కలయికలో వచ్చిన ప్రతి చిత్రం కూడ ఒక ఆణిముత్యం కాగా, ప్రతి సినిమా ఓ కల్ట్ క్లాసిక్‌గా నిలిచింది.. మరి లేటెస్ట్‌గా కమల్ హాసన్ హైదరాబాద్ లోని విశ్వనాథ్‌గారి ఇంటికి వెళ్లి ఆయన్ని ఆప్యాయంగా పలకరించారు.. ఈ సంఘటన సినీ ప్రేమికులను ఆనందింపజేసింది.. కమల్ హాసన్ విద్వనాథ్ చేతిని పట్టుకుని ఆశీర్వాదం తీసుకుంటున్నట్టుగా ఈ పిక్‌ను చూస్తుంటే తెలుస్తోంది.. చాలా కాలం తర్వాత వీరు కలిసి ఉన్నఫొటో సోషల్‌మీడియా, సినీ వర్గాలోల వైరల్‌గా మారింది.. కెరీర్ పరంగా చూస్తే ప్రస్తుతం కమల్‌హాసన్ ఇండియన్2 సినిమా షూటింగ్‌లో బిజీగా ఉన్నారు.

# అదరగొట్టిన ఫస్ట్ సింగిల్

# బాస్ పార్టీ

మెగాస్టార్ చిరంజీవి, దర్శకుడు బాబీ కొల్లి క్రేజీ మెగా మాస్ యాక్షన్ ఎంటర్‌టైనర్ వాల్తేరు వీరయ్య. 2023లో విడుదల అవుతున్న మోస్ట్ అవైటెడ్ మూవీస్‌లోఒకటి.. ఈసినిమా విశేష మేమిటంటే..చిరంజీవి మాసియస్ట్ క్యారెక్టర్‌లో అభిమానులు, మాస్‌కు పూనకాలు తెప్పించను న్నారు.. మెగాస్టార్ చిరంజీవికి వీరాభిమాని అయిన దర్శకుడు బాబీ కొల్లి , మెగా స్టార్‌ను మునుపెన్నడూ చూడని క్యారెక్టర్‌లో ప్రజెంట్ చేస్తున్నారు. కాగా బుధవారం విడుదలైన వాల్తేరు వీరయ్య ఫస్ట్‌సింగిల్ బాస్ పార్టీ వెండితెరపై సృష్టించబోయే మాస్ ప్రభంజనంకు సాక్ష్యంగా నిలిచింది.. ఇప్పటికే దీనికి సంబంధించిన ప్రోమో సోషల్‌మీడియా వేదికగా వైరల్‌గా మారింది. టీమ్ ప్రమోట్ చేసిన ప్రకారం..బాస్ పార్టీ పార్టీ సాంగ్ ఆఫ్ ది ఇయర్ కానుంది.. మెగాస్టార్ చిరంజీవిపై తనకున్న అభిమానాన్ని చాటుతూ దేవిశ్రీ ప్రసాద్ ఈ పాటను కంపోజ్ చేసి, ఆయనే రాసి పాడారు. బాస్ పార్టీ డిఎస్పీ స్టయిల్‌లో మాస్ మసాలా నెంబర్ ఇపుడు మెస్మరైజ్ చేస్తోంది..ఈచిత్రంలోరవితేజ కీలకపాత్రలోకన్పించనున్నారు. చిరంజీవి సరసన శ్రుతిహాసన్ హీరోయిన్‌గా నటిస్తోంది. మైత్రీమూవీ మేకర్స్‌పై నవీన్ యెర్నేని, వై.రవిశంకర్ భారీస్థాయిలో ఈచిత్రాన్ని నిర్మిస్తున్నారు. జికె మోహన్ సహనిర్మాత.. 2023 సంక్రాంతి కానుకగా ఈచిత్రం ప్రేక్షకుల ముందుకు రాబోతోంది.

# టిఎఫ్‌సిసి-నంది సౌత్ ఇండియా ఫిల్మ్‌అవార్డులు -2020-22

సినీ పరిశ్రమకు కొత్తవారిని పరిచయం చేస్తూ టాలెంట్ ఉన్న వారికి గుర్తింపు నివ్వటంలో తెలంగాణ ఫిలిం ఛాంబర్ ఆఫ్ కామర్స్ ఎపుడూ ముందుంటుందని సినీ పరిశ్రమలోని



నటీనటులతోపాటు వివిధ శాఖల్లో పనిచేసే ప్రతిభావంతులకు టిఎఫ్‌సిసి-నంది అవార్డుల ద్వారా గుర్తింపు ఇవ్వనుంది..గత ఎనిమిది సంవత్సరాలుగా 10వేలమంది సభ్యులతో టిఎఫ్‌సిసి కొనసాగుతోంది.. టిఎఫ్‌సిసి నిర్వహించే టిఎఫ్‌సిసి-నంది అవార్డ్స్ కార్యక్రమం వచ్చేఏడాది ఉగాది పండుగ రోజున భారీస్థాయిలో నిర్వహించనుంది.. ఈసం దర్భంగా తెలంగాణ ఫిలిం ఛాంబర్ ఆఫ్ కామర్స్ చైర్మన్ డాక్టర్ ప్రతాని రామకృష్ణ గౌడ్ మాట్లాడా రు.. తెలంగాణ ఫిలిం ఛాంబర్ ఆఫ్ కామర్స్ ఆధ్వర్యంలో టిఎఫ్‌సిసి -నంది సౌత్ ఇండియా ఫిలిం అవార్డ్స్ 2020-22 ఉగాది రోజున నిర్వ హిస్తున్నామ న్నారు.. ఈ కార్యక్రమానికి సంబం ధించి బిగ్‌బి అమితాబ్ బచ్చన్, సూపర్‌స్టార్ రజనీ కాంత్, మలయాళం హీరో మోహన్‌లాల్, కన్నడ స్టార్ హీరో యష్, మెగాస్టార్ చిరంజీవి గార్లను కలిసి టిఎఫ్‌సిసి-నంది సౌత్ ఇండియా ఫిలిం అవార్డ్స్ 2020-22 కార్యక్రమానికి ముఖ్యఅతిథులుగా హాజరై విజయవంతం చేయాలని కోరటమైందనానరు. విశేష ఆదరణ పొందిన తెలుగు,తమిళ, మలయాళం, కన్నడ భాషా చిత్రాలకు ఈ అవార్డులను అందజేయటం జరుగుతుం దన్నారు. ఈకార్యక్రమానికి తెలంగాణ ప్రభుత్వం సహకారం , మరింత తోడ్పాటును అందజేయాలని ఇటీవల మంత్రి శ్రీనివాస్‌గౌడ్‌ను కలవటం జరిగిందన్నారు.

# ఉత్కంఠగా 'హిట్-2' ట్రైలర్

టాలీవుడ్ యంగ్ హీరో అడివి శేష్ హీరోగా నటిస్తున్న తాజా చిత్రం హిట్-2.. శైలేష్ కలను దర్శకత్వంలో రూపొందుతున్న ఈసినిమాను నాచురల్‌స్టార్ నానిసమర్పణలో వాల్‌పోస్టర్ సినిమా బ్యానర్‌పైప్రశాంతి త్రిపురనేని నిర్మిస్తున్నారు.. మీనాక్షి చౌదరి హీరోయిన్‌గా నటిస్తోంది..




డిసెంబర్ 2న ఈచిత్రం విడుదల కానుది..తాజాగా ఈచిత్రంట్రైలర్‌ను విడుదల చేశారు. సాధారణంగా ఈ క్రిమినల్స్ తెలివి తక్కువ వాళ్లు. కోడి బుర్రలు, ఐదునిముషాలు చాలు వీళ్లని పట్టుకోవటానికి అంటూ శేష్ చెప్పే డైలాగ్‌తోట్రైలర్ స్టార్ట్ అవుతుంది.. సంజన అనే ఒక యువతి హత్యకేసు పోలీసు ఆఫీసర్ రోల్‌లో శేష్ ఎలా పరిష్కరించాడన్నది ట్రైలర్‌లోని ప్రతి సీన్ ఉత్కంఠకు గురిచేసేలా ఉంది. రావు రమేష్ శ్రీనాథ్ మాగంటి, కోమలి ప్రసాద్ కీలకపాత్రల్లో నటించారు.



# అంతర్జాలంలో వాడీవేడీ చర్చ

ఇటీవల మీడియాలోబ్యూటీ భామ దిశాపటానీ సంచలనంగా మారింది. ఆమె పార్టీలు, ఫంక్షన్లు అంటూ షికార్లు చేస్తున్న తీరు అందరినీ ఆశ్చర్యపరుస్తోంది..దిశాపటానీ కొత్తప్రియుడితో తరచూ కన్పింస్తోందని బాలీవుడ్ మీడియా కథనం.. ఈ మంగళవారం కార్తీక్ ఆర్యన్ బర్త్‌డే పార్టీకి దిశాపటానీ తనకొత్త స్నేహితుడితోకలిసి విచ్చేసింది. వాస్తవంగా దిశాపటానీతోఉన్న వ్యక్తి మరెవరోకాదు తన ఫిట్నెస్ శిక్షకుడు అలెగ్జాండర్ అలెక్స్ ఇలిక్. అతను నటుడు కం మోడల్ కూడ.. అలెక్స్‌తో ఉన్న ఫొటోలు ఇటీవల సోషల్‌మీడియాల్లో వైరల్‌గా షేర్ అయ్యాయి.. దిశా ఆమెశిక్షకుడు అలెక్స్ ఇంతకుముందు రెండుసార్లు కలిసి కన్పించారు. ఆ ఇద్దరూ మంచి స్నేహితులు వాస్తవానికి అలెక్స్ తన వెబ్‌షో అరంగేట్రం కోసం హిందీ నేర్చుకోవటంలో దిశాపటానీ సహాయం చేస్తోందనే కథనాలు వచ్చాయి.. తాజాగా అలెక్స్‌తో వరుస ఫొటోషూట్లు అంతర్జాలంలో వాడివేడి చర్చకు తెరలేపాయి.




# ఇండియన్ పనోరమాలో అరుదైన గౌరవం

ప్రముఖ నిర్మాత స్రవంతి రవికిశోర్ నిర్మించిన తొలి తమిళ చిత్రం 'కిడ'.. గోవాలో ప్రస్తుతం జరుగుతున్న ఇండియన్ ఫిల్మ్‌ఫెస్టివల్ ఆఫ్ ఇండియా లో ఈచిత్రానికి అరుదైన గౌరవం లభించింది. ఇండియన్ పనోరమాలో ఈచిత్రాన్నిప్రదర్శించారు. థియేటర్లో ఈచిత్రానికి స్టాండింగ్ ఒవేషన్ లభించింది.. కిడలో పూ రామన్, కాళీ వెంకట్ తదితరులుప్రధాన పాత్రల్లో నటించారు. ఓ తాత మనుమడు, మేక చుట్టూ కథ తిరుగుతుంది. ఇందులో ఓఅందమైన ప్రేమకథ కూడ ఉంది..



తమ సినిమాకు అరుదైన గౌరవం లభించటంతో స్రవంతి రవికిశోర్ సంతోషం వ్యక్తం చేశారు. తమ సంస్థలో ఇది తొలి తమిళ చిత్రమన్నారు.. సినిమాకు భాషాపరమైన ఎల్లలు, హద్దులు లేవని, మంచి సినిమా వస్తే, సబ్‌టైటిల్స్‌తో కూడ చూస్తారన్నారు.అందుకనే తమిళంలో తీశానని అన్నారు. త్వరలో ఈచిత్రాన్ని విడుదల చేస్తామని తెలిపారు. చిత్ర దర్శకుడు ఆర్ ఏ వెంకట్‌మాట్లాడుతూ, మధురైకి సమీపంలోని ఓగ్రామం నేపథ్యంలోఈసినిమాను తీయటం జరిగిందన్నారు. ఈ అవకాశం ఇచ్చిన నిర్మాతకు ధన్యవాదాలు అని తెలిపారు.

# సుమన్‌కు కాంతారావు పురస్కారం

అక్కినేని నాగేశ్వరరావు, ఎన్టీ రామారావుతెలుగు చలన చిత్ర పరిశ్రమలో అగ్రహీరోలుగా వెలుగొందిన సమయంలోనే వారికి ధీటుగా ప్రముఖ హీరో కాంతారావు నిలబడ్డారని ప్రముఖ నిర్మాత, దర్శకుడు తమ్మారెడ్డి భరద్వాజ అన్నారు. తాజాగా జూబ్లీహిల్స్‌లోని ఫిల్మ్‌ఛాంబర్‌లో ప్రముఖ సంస్థ ఆకృతి ఆధ్వర్యంలోజరిగిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు.. డిసెంబర్‌లో రవీంద్ర



భారతి వేదికగా కాంతారావు శతజయంతి పురస్కార సభను నిర్వహిస్తున్నట్టు తెలిపారు. ప్రసిద్ధి హీరో సుమన్ ఈ అవార్డును అందుకుంటారని అన్నారు. హీరోగా నిలదొక్కుకున్న తదనంతరం ఆయన సహాయ పాత్రల్లో చేయక తప్పలేదన్నారు. విశిష్ట అతిథిగా పాల్గొన్న ప్రముఖ దర్శకుడు రేలంగి నరసింహా రావు మాట్లాడుతూ, కాంతారావు కత్తి యుద్ధాలు తనకు చాలా ఇష్టమని చెబుతూ సుందర్ సుబ్బారావులో ఆయనకు మంచి వేషం ఇచ్చానని గుర్తుచేసుకున్నారు. మరో దర్శకుడు పిసి ఆదిత్య మాట్లాడుతూ, కాంతారావు బయోపిక్ చేస్తున్నట్టు ఈ విషయమై వారి స్వ గ్రామం కోదాడ మండలం గుడిబండ వెళ్లి వచ్చినట్టు తెలిపారు. ఆకృతి సుధాకర్ అధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలో పిక్కీ సిఎండి అచ్యుత జగదీష్ చంద్ర, కాంతారావుకుమారుడు నటుడు రాజాతోపాటు పలువురు ప్రమఖులు పాల్గొన్నారు

# ఈ విజయం ప్రతిఒక్కరిదీ...

సుడిగాలి సుధీర్ హీరోగా నటించిన చిత్రం గాలోడు... గెహ్నా సిప్పి హీరోయిన్‌గా నటించింది.. ఈచిత్రానికి రాజశేఖరెడ్డి పులిచర్ల దర్శకత్వం వహించారు.. ప్రకృతి సమర్పణలో సంస్కృతి ఫిలింస్ ఈచిత్రాన్ని నిర్మించింది. నవంబర్ 18న విడుదలైన హిట్ టాక్ సొంతం చేసుకుంది.




ఈసందర్భంగా యూనిట్ సక్సెస్ సెలబ్రేషన్ నిర్వహించింది.. ఈకార్య క్రమంలో ప్రముఖ నిర్మాత, దర్శకుడు తమ్మారెడ్డి భరద్వాజ మాట్లాడుతూ, కష్టాన్ని నమ్మినవాడికి అదృష్టం వస్తుంది అనే డైలాగ్ ఈచిత్రంలో ఉందని, సుధీర్ కష్టపడ్డాడని అన్నారు. అదృష్టం కూడ కలిసి వచ్చిందన్నారు. సుధీర్ ఎంతో సహజంగా నటించాడని అన్నారు. సినిమాలోఏదో మంచి థ్రిల్ ఉందనాన్రు. అందుకే సినిమా అద్భుతంగా ఆడుతోందని అన్నారు. సుధీర్ ఇంకా మంచి సినిమాలు చేయాలన్నారు. కార్యక్రమంలో హీరోయిన్ గెహ్నా సిప్పి, మ్యూజిక్ డైరెక్టర్ భీమ్స్, నిర్మాత బెక్కం వేణుగోపాల్, సీనియర్ నటి ఇంద్రజ, దర్శక, నిర్మాత రాజశేఖర్‌రెడ్డి, సుడిగాలి సుధీర్ మాట్లాడారు.

# గుణసుందరి కథ..సెన్సార్‌కు రెడీ

మార్త క్రియేషన్స్ బ్యానర్‌పై సునీత సద్గురు, త్రిలోక్ రేవంత్, ఆనంద చక్రపాణి, కార్తీక్ సాహస్ ప్రధాన పాత్రలుగా, ఓం ప్రకాష్ మార్త నిర్మాణ దర్శతకత్వంలో రూపొందిన చిత్రం గుణ సుందరి కథ. .సెన్సార్‌కు సిద్ధమైంది.. ఈ సందర్భంగా చిత్రం ఫస్ట్‌లుక్‌ను తెలంగాణ భాషా సాంస్కృతిక శాఖ చైర్మన్ మామిడి హరికృష్ణ విడుదల చేశారు. అనంతరం ఆయన మాట్లాడరు.వి



ఫస్ట్‌లుక్, టైటిల్ చాలా ఇంట్రెస్టింగ్‌గా ఉందన్నారు. ఇలాంటి కంటెంట్ ఉన్న చిత్రాన్నిఅందరూ ఆదరించాలన్నారు. ఇంకా ఈ కార్యక్రమంలో నిర్మాత, దర్శకుడు ఓం ప్రకాశ్ మార్తా, రచయిత కవి సిద్ధార్థ, డిఒపి విజయ్‌కుమార్, ఎగ్జిక్యూటివ్ ప్రొడ్యూసర్ నాగరాజు గడమల్ల పాల్గొన్నారు.

# పోలిస్వర్గం



**కార్తీకమాసం చివరికి రాగానే గుర్తుకువచ్చే కథ 'పోలిస్వర్గం' ఇంతకీ ఎవరీ పోలి? ఆమె వెనుక ఉన్న కథ ఏంటి? దానిని తల్చు కుంటూ సాగే ఆచారం ఏమిటి? అంటే**

ఆసక్తికరమైన విషయాలు తెలుస్తాయి. పోలిస్వర్గం అచ్చం తెలుగింటి మహిళల కథ. కార్తీకంలో దీపం ప్రాధాన్యతనే కాదు, ఆ ఆచారాన్ని నిష్కల్మషంగా పాటించాల్సిన అవసరాన్నీ తెలియజేస్తుంది. పూర్వ కృష్ణా తీరంలోని ఓ గ్రామంలో ఒక ఉమ్మడి కుటుంబం ఉండేది. ఆ కుటుంబంలో ఐదుగురు కోడళ్లు ఉండేవారంట. వారిలోని చిన్న కోడలే పోలి. ఆమెకు చిన్నతనం నుంచే పూజలు, దేవుడు అంటే ఎనలేని భక్తి, కానీ అదే భక్తి ఆమె అత్తగారికి కంటగింపుగా మారింది. తనలాంటి మహాభక్తురాలు వేరొకరు లేరని, ఆచారాలను పాటించే హక్కు ఆమెకే ఉందన్న అహంభావం. అందుకే కార్తీక మాసం రాగానే చిన్న కోడలిని కాదని మిగతా కోడళ్లను వెంటబెట్టుకుని నదికి వెళ్లి స్నానం చేసి దీపాలను వెలిగించి తిరిగొచ్చేది. ఈలోగా కోడలు ఎక్కడ దీపం పెడుతుందోనన్న అనుమానంతో అవసరమైన సరంజామ ఇంట్లో అందుబాటులో లేకుండా జాగ్రత్తపడి వెళ్లేదు. అయితే, పోలిదీపం పెట్టకుండా అత్తగారు చేసిన ప్రయత్నాలు సాగలేదు. పెరట్లోని పత్తి చెట్టునుంచి కాసింత పత్తిని తీసుకుని దానితో వత్తి చేసి, కవ్వానికి ఉన్న వెన్నను రాసి దీపాన్ని వెలిగించేంది. ఆ దీపం కూడా ఎవరికంటా పడకుండా దానిపై మేదర బుట్టను బోర్లించేంది. ఇలా కార్తీక సమాంతా నిర్విఘ్నంగా దీపాలను వెలిగించింది పోలి. చివరికి మార్గశిర అమా వాస్య రోజురానే వచ్చింది. కార్తీకం చివరి రోజు కాబట్టి ఆ నాడు కూడా నదీస్నానం చేసి ఘనంగా దీపాలను వదదిలేందుకు అత్తగారు బయ ల్దేరింది. వెళుతూ



వెళుతూ పోలికి ఆ రోజు కూడా నదీస్నాం చేసి ఘనంగా దీపాలను వదిలేందుకు అత్తగారు బయల్దే రింది. వెళుతూ వెళుతూ పోలికి ఆ రోజు కూడా దీపాలను వెలిగించే తీరిక లేకుండా పనులన్నీ అప్ప గించింది. కానీ, పోలి ఎప్పటిలాగే ఇంటిపనులు చకచకా ముగించి, కార్తీక దీపాన్ని వెలిగించింది. ఎన్ని అవాంతరాలు ఎదురై, ఎంత కష్టమైనా కూడా ధర్మాచరణ చేసిన పోలిని చూసి దేవదూతలు ముచ్చ పడ్డారు. వెంటనే ఆమెను బొందితో స్వర్గానికి తీసుకు వెళ్లేందుకు పుష్ప విమనం దిగి వచ్చింది. అప్పుడే ఇంటికి చేరు కుంటున్న అత్తగారూ, ఆమె మిగతా కోడళ్లూ.. ఆ విమానాన్ని చూసి, అది తమ కోసమే వచ్చిందని మురిసి పోయారు. కానీ అందులో పోలి ఉండే సరికి నిర్ఘాంత పోయ్యారు. ఎలాగైనా ఆమెతోపాటు తాము కూడా స్వర్గానికి వెళ్లాలను కునే ఆత్రంలో పోలి కాళ్లు పట్టుకుని వేలాడే ప్రయత్నం చేసినా ప్రయోజనం లేకపోయింది. విమానం లోని దేవ దూతలు, పోలికి మాత్రమే స్వర్గానికి చేరుకునేంతటి నిష్కల్మ షమైన మనసుందని చెబుతూ వారిని కిందకి దింపారు. ఈ నేపథ్యంలో తెలుగునాట మహిళలంతా పోలిని తల్చు కుంటూ అమావాస్య రోజు ఉదయాన్నే అరటిదొప్పలలో వత్తులను వెలిగించి నీటిలో వదులుతారు. ఇలా వదిలిన అరటిదీపాలను చూస్తూ పోలిని తల్చుకుంటారు.

కార్తీక మాసంలో ఏ రోజు దీపాన్ని వెలుగించలేక పోయినా ఈ రోజున 30వత్తులతో దీపం వెలిగించి నీటిలో వదిలితే.. ఆ మాస మంతా దీపా రాధన చేసిన పుణ్యం వస్తుంది. వీలైతే ఈ రోజున బ్రహ్మణులకు దీపాన్ని లేదా స్వయం పాకాన్ని దానం చేస్తారు. తెలుగు వారు ఇటు పోలిని, అటు దీపాన్నీ కూడా శ్రీమహాలక్ష్మీ రూపంగా భావిస్తుం టారు. కాబట్టి చాలా మంది ఈ పోలి దీపాలను అమా వాస్య రోజున వెలిగిస్తే పోలి అమావాస్య కాకుండా, మర్నాడు పాడ్యమి రోజున వెలు గించుకుంటారు. అందుకే దీన్ని పోలి పాడ్యమి అంటారు. కార్తీకంలో దీపాలను వెలిగిస్తే బొందితో స్వర్గానికి చేరు కుంటా మా లేదా అన్న మాట అటుంచితే, ఆచారాన్ని పాటించాలన్న మనసు ఉన్నప్పుడు, మార్గం దానంతట అదే కనిపిస్తుందని చెప్పడం ఈ కథలోని ఆంత్యం. భగవంతుని కొలవడానికి కావల్సిందే శ్రద్ధే కానీ ఆడంబరం కాదు. అన్నింటికీ మంచి ఆహంకారంతో సాగే పూజలు ఎందుకూ కొరగా నివని ఈ కథ హెచ్చరి స్తుంది. అత్తాకోడళ్ల మధ్య సఖ్యత ఉండా లన్న నీతినీ బోధిస్తోంది. అందుకే కార్తీకమాసంలో ప్రతి తెలుగు ఇంట్లో పోలి స్వర్గం కథ వినిపిస్తూనే ఉంటుంది. ❑

**చెలిచిట్కా**



వంకాయరంగు..కూర పూర్తయ్యే సరికి మారిపోతుంది. అలా కాకూడదంటే రెండు చుక్కల నిమ్మరసం పిండండి. రంగు మారదు, అదనపు రుచి కూడా.

# ఆమె ఉత్పత్తులు విదేశాలకు ఎగుమతి

**బ్యూటీ పరిశ్రమల లక్ష్యం ఆడవారే! మాకేం కావాలన్నది మాకు కాక ఇంకెవరికి బాగా తెలుస్తుందన్న ఆలోచన పూజను ఈ వ్యాపారంలోకి అడుగుపెట్టేలా చేసింది. సహజ పదార్థాలతో చేసే ఈమె ఉత్పత్తులు విదేశాలకూ ఎగుమతి అవుతున్నాయి. అనుకోకుండా వచ్చి ఈ స్థాయికి ఎలా ఎదిగింది?**



ఎవరి అండా లేకుండా వ్యాపారంలో ఎదిగిన నాన్నే పూజా నాగ్‌దేవ్‌కి స్ఫూర్తి. ఆయనలాగే సొంత వ్యాపారం ప్రారంభించాలనుకుంది. వీళ్లది ఢిల్లీ. ఎంబిఎ చేసింది. తనకు బ్యూటీ పరిశ్రమంటే ఇష్టం. అందుకని యుకెలో కాస్మెటాలజీ చదివింది. ఎసెన్షియల్ ఆయిల్స్‌పై ఆసక్తితో కెనడాలో అరోమా థెరపీ కోర్సు చదివింది. ఆయుర్వేదం గురించి అధ్యయనం చేసింది. తర్వాత తిరిగొచ్చి నాన్న వ్యాపార బాధ్యతలను స్వీకరించింది. ఎసెన్షియల్ ఆయిల్స్‌తో క్యాండిల్స్ మొదలైనవి తయారు చేయాలనుకుంది. పూజకి పర్యావరణంపై ప్రేమ. సమస్య ఏదైనా దానికి ప్రకృతిలో సమాధానం దొరుకుతుందన్నది తన నమ్మకం. అలాంటప్పుడు సహజ పదార్థాలతోనే అందానికి ఎందుకు మెరుగులు దిద్దకూడదనుకుంది. పైగా మార్కెట్‌లో ఉన్నవన్నీ రసాయనాలతో కూడినవే. వాటిని నడిపించేదీ ఎక్కువగా మగవారే. మహిళల అవసరాలు మహిళలకే బాగా అర్థమవుతాయి కానీ, మగవారికెలా తెలుస్తాయి అని అనుకుంది. దీంతో ఆయుర్వేదంపై లోతుగా పరిశోధన ప్రారంభించింది.

**ప్రకృతికి దేశభక్తి జోడించి..** తన పరిజ్ఞానం, అరోమా థెరపీ జోడించి ఉత్పత్తులు తయారు చేసింది. వివిధ పరీక్షల తర్వాత ఫలితం బాగున్నాక 2007లో 'ఇనాతుర్' ప్రారంభించింది. దీనిలో 'ఐ' ఇండియాకి గుర్తు. నేచర్ నుంచి 'నాతుర్' తీసుకొంది. 'సౌందర్యోత్పత్తుల కోసం వన్యప్రాణుల్ని చంపడం, రసాయనాల్ని ఉపయోగించడం పరిపాటిగా ఉండేది. కొందరు వీటిని వ్యతిరేకించే వారు కూడా. అప్పటికి పెద్దగా ప్రాచుర్యంలేని వీగన్ ఉత్పత్తులపై దృష్టి పెట్టా. ఇవి జంతువులతో నిమిత్తం లేకుండా చేసినవి. పెటా సర్టిఫికేషన్‌నీ పొందా. దీంతో త్వరగానే ఆదరణ వచ్చింది. మా ఉత్పత్తులు అందాన్ని పెంచుతాయని కాకుండా సహజమైన వాటిని వాడటం వల్ల ప్రయోజనాలేంటో చెప్పే వాళ్లం. నాణ్యతలో రాజీ ప్రశ్నేలేదు. దీంతో మొదటి ఏడాదే లాభాలు మొదలయ్యాయి. అవార్డులూ అనుసరించాయి. సొంత స్టోర్, వెబ్‌సైట్‌తోపాటు ఈ కామర్స్ వేదికల్లోనూ ఉంచాం. మా ఉత్పత్తులు విదేశాలకూ ఎగుమతి అవుతున్నాయి. వ్యాపారంలో ఏటా కనీసం 30% పెరుగుదల ఉంటోంది. ఇప్పుడు మా వ్యాపారం రూ.50 కోట్లకు పైబాటే' అని చెబుతున్న పూజ ప్రారంభంలో మార్కెటింగ్‌లో ఎన్నో ఇబ్బందుల్నీ వైఫల్యాల్నీ చూసింది. అయినా వెనకడుగు వేయలేదు. ఆ పట్టుదలే తనని 18 దేశాలకు ఎగుమతి చేసే స్థాయికి చేర్చింది. చేసేపనిపై నమ్మకం ఉంటే తనలాగే ఎవరైనా విజయపథాన సాగొచ్చనేది ఈమె సలహా. ❑

# పండ్లతో మెరిసిపోండి

**చలి మొదలైంది. చల్లగాలులకు ముఖం కాంతిని కోల్పోయి నిర్జీవంగా తయారవుతుంది. తిరిగి కళకళలాడాలా?**



- స్పూను చొప్పున నారింజ తొక్కల పొడి, ఓట్స్‌ను తీసుకోండి. దానికి చెంచా తేనె, తగినంత వీటిని కలిపి పేస్ట్‌లా చేసుకోవాలి. ముఖానికి పుట్టించి, అయిదు నిమిషాలు మృదువుగా రుద్ది, గోరువెచ్చని నీటితో కడిగేస్తే సరి. ఓట్స్ మృతకణాలను పోగొడితే, నారింజ చర్మాన్ని కాంతిమంతం చేస్తుంది. తేనె చర్మానికి కావాల్సిన తేమను అందిస్తుంది.
- బాగా పండిన అరటిపండు సగం ముక్కను మెత్తగా చేయండి. దానికి చక్కెర, తేనె కలిపి ముఖానికి అయిదు నిమిషాలు వృత్తాకారంలో రుద్ది చల్లటి నీటితో కడిగేయండి. అరటిలో ఎక్కువగా దొరికే విటమిన్‌ఎ చర్మాన్ని మృదువుగా చేయడమే కాదు. శరీర ఛాయల్లో పొడలనీ సరిచేస్తుంది. దీన్లోని పోషకాలు కొల్లాజెన్ ఉత్పత్తికి సాయపడటమే కాదు వృద్ధాప్య ఛాయల్నీ దరిచేరనివ్వవు.
- పండిన బొప్పాయి చిన్న ముక్కను బాగా మెదపాలి. దానికి స్పూను పెరుగు, అయిదు చుక్కల నిమ్మరసం కలిపి అయిదు నిమిషాలు ముఖానికి రుద్దండి. ఆపై చల్లని నీటితో కడిగేయాలి. పెరుగు చర్మాన్ని లోతుగా శుభ్రం చేస్తుంది. యాక్నేను దూరంగా ఉంచుతుంది. బొప్పాయి తేమనిస్తుంది. ట్యాన్‌నీ దరిచేర నివ్వదు. చర్మాన్నీ మృదువుగా మారుస్తుంది. నిమ్మ కొల్లాజెన్ ఉత్పత్తిని పెంచి, మచ్చలను తగ్గించడంలో సాయపడుతుంది.
- స్క్రబ్‌కు ముందు ముఖాన్ని మైల్డ్ క్లెన్సర్‌తో శుభ్రం చేయాలి. చర్మం కాస్త తడిగా ఉన్నప్పుడే స్క్రబ్ మిశ్రమాన్ని ముఖానికి, మెడకు పట్టించి, వృత్తాకారంలో రుద్ది కడగాలి. అవసరమైతే మధ్యమధ్యలో నీటితో తడి చేసుకోవచ్చు. కడిగేశాక మాయిశ్చరైజర్ రాయడం మర్చిపోవద్దు. వీటిని సాయంత్రం వేళల్లో ప్రయత్నించడం మేలు. ❑

# అందమైన వంకీ జాకెట్టు







వస్త్రాలేవైనా ఆధునికత, తమదైన ప్రత్యేకత ఉండాలంటుంది ఈ తరం. వాళ్లను దృష్టిలో ఉంచుకొని వచ్చినవే ఈ వంకీ బ్లవుజులు. పట్టుచీర, బ్లవుజంతా భారీ ఎంబ్రాయిడరీని పక్కకు నెట్టి.. చీర ఏదైనా చూడగానే ఆకట్టుకునేలా మోడరన్ వంకీలను అద్దేసుకుంటున్నాయిలా. తక్కువ నగలతో ఎరిసిపోవాలనుకునే వాళ్లకు ఈ తరహా డిజైన్లు ఉత్తమ ఎంపిక. మీ మనసునూ కట్టిపడేశాయా మరి?













# మీ ఇద్దరికీ కౌన్సెలింగ్ అవసరం

నా శారీరక బాధల నొప్పులకు ఏ మందులు శాశ్వత పరిష్కారం చూపలేక పోతున్నాయి. డాక్టర్లు పరీక్షలు చేసి ఏ లోపం లేదని చెపుతున్నారు. అయితే తాత్కాలిక ఉపశమనం కోసం నొప్పులు తగ్గించే మందులు రాసిస్తున్నారు. ఒక్కోసారి ఆ మందులు వాడినా నొప్పి తగ్గక బాధపడవలసివస్తున్నది. నెలలో మూడు నాలుగుసార్లు తీవ్రమైన తలనొప్పి మెడనొప్పి వస్తుంది. ఎదలో తెలియని వ్యధ, బాధ కలుగుతుంది. ఒక్కోసారి ఊపిరి ఆగిపోతుందేమో అన్నంత భయం వేస్తుంది. మాత్రలు వేసుకున్నా ఒక్కోసారి తగ్గక పోవడంతో తలచుట్టూ తాడుతో గట్టిగా కట్టి బిగిస్తుంటాను. ఐదేళ్లనుంచి ఈ నొప్పులు, బాధలు భరిస్తున్నాను. రెండుసార్లు ఆత్మహత్యా ప్రయత్నం కూడా చేసాను. ఈ మధ్య డాక్టరు ఒకతను ఇది మానసిక సమస్య కావచ్చని చెప్పారు. మనం బాగాలేకపోతే ఇంత తీవ్రమైన నొప్పులు వస్తాయంటే నమ్మలేకపోతున్నాను. నా వివరాలు పరిశీలించి నాది మానసిక సమస్యా లేక శారీరక సమస్యా చెప్పగలరు. నా వయస్సు 30 యేళ్ళు. ఇంటర్ వరకు చదువుకున్నాను. ఏడేళ్ళ క్రితం పెళ్లయింది. మా వారికి 35 యేళ్ళు. ఒక చిన్న కంపెనీలో పనిచేస్తుంటారు. పెళ్లయిన రెండేళ్ళు సరదాగానే ఉన్నాము. రాను రాను ఆయన నన్ను పూర్తిగా విస్మరించారు. ఒకే ఇంటిలోనే ఉన్నాము కానీ దంపతుల్లా ప్రేమను పంచుకోవడం మానేశాం. ఆయనకు కొన్ని శారీరక సమస్యల వల్ల దాంపత్య జీవితానికి దూరంగా ఉన్నారు. దీనివల్ల మాకు పిల్లలు కలగలేదు. ఇద్దరం పరీక్షలు చేయించుకుంటే లోపాలు ఏమీలేవని చెప్పారు. అయితే ఇద్దరం శారీరకంగా కలవక పోవడంవల్లే పిల్లలు కలుగలేదని పైకి చెప్పుకోలేకపోతున్నాము. ఆ విషయం చెపితే అతను మరింత కోపం పెంచుకుని నన్ను పూర్తిగా వదిలించుకుంటాడేమోనని భయపడి దాచిపెట్టాను. ఆయన కనీసం పది నిమిషాలు ప్రక్కన కూర్చుని ప్రేమగా మాట్లాడితే చాలనుకుంటాను. వారానికి ఒకసారైనా ఆయనతో కలిసి బయటికి వెళ్ళాలని తలుస్తాను. అయితే ఈ చిన్న కోర్కెలు కూడా తీరడం లేదు. ఆయన ఇంటికి రాగానే సెల్‌ఫోన్‌లో లీనమైపోతారు. తరువాత టివితో గడిపేస్తారు. ఆయన కోసం ఎదురుచూసి నిద్రపోయిన తరువాత వచ్చిపడుకుంటారు. కనీసం ఒక బిడ్డనైనా కందామని అడిగితే, బాగా సంపాదించిన తరువాత చూద్దామంటూ దాటివేస్తారు. దీనివల్ల నాలో తీవ్ర మైన ఒత్తిడి, మనోవేదన కలుగుతుంటుంది. అయితే అంత తీవ్రంగా నొప్పులు ఎందుకు వస్తున్నాయో అర్థం కావడం లేదు. తగిన పరిష్కారం చూపగలరు. - నీలిమ కడప



డాక్టర్ ఎన్.బి.సుధాకర్‌రెడ్డి, సైకాలజిస్టు



అమ్మా, మీ సమస్యను మనోశారీక రుగ్మతగా భావించాలి. దీనినే సైకోసొమాటిక్ డిజార్డర్ అంటాం. ఈ సమస్య ఉన్నవారికి శరీరంలో రకరకాల నొప్పులు వస్తుంటాయి. డాక్టర్లు పరీక్షించినపుడు శారీరకంగా ఎలాంటి లోపాలు కనిపించవు. ఈ సమస్యను సొమటిక్ డిజార్డర్ అనికూడ అంటుంటారు. దీనికి చాల కారణాలు ఉంటాయి. సహజంగా జీవనశైలిలో లోపం, ఉద్వేగాల నిర్వహణ లోపం ఎక్కువగా కనిపిస్తుంది. అలాగే బాల్యంలో విస్మరణకు గురికావడం లేదా అణచివేతతో బాధపడడం కూడ కారణం కావచ్చు. అలాగే ఒత్తిడి, డిప్రెషన్, వ్యసనాలను కారణాలుగా చెప్పవచ్చు. ఈ రుగ్మత ఉన్నవారిలో వివిధ లక్షణాల్లో కొన్ని కనిపిస్తుంటాయి. నీరసం, నిస్సత్తువ, తలనొప్పి మైగ్రెయిన్, శ్వాస సంబంధిత సమస్యలు, కడుపులో గుడగుడ అనిపించడం అలాగే హార్మోన్ల ప్రధానంగా ఒత్తిడి కలిగించే హార్మోన్ల ప్రభావం కారణం కావచ్చు. ఇక మీ విషయానికి వస్తే దాంపత్య లోపం ప్రధాన కారణంగా భావించక తప్పదు. మీ భర్త మీకు ఎందుకు దూరమవుతున్నారో తెలియడం లేదు. అతనికి శారీరక లోపాలు ఉన్నాయన్నారు. కానీ అవియేవో చెప్పలేదు. పెళ్లయిన కొత్తలో సరదాగా ఉన్నామని, తరువాత క్రమంగా మీకు దూరమయ్యారని చెప్పారు. కాబట్టి ఆయనలో మధుమేహం, రక్తపోటులాంటి సమస్యలు వచ్చి ఉండవచ్చు. లేదా యేవైనా సమస్యల వల్ల తీవ్రమైన ఒత్తిడికి గురవుతుండవచ్చు. వివాహేతర సంబంధం ఉండే అవకాశం కూడా ఉండవచ్చు. ఇవన్నీ ఊహాలే తప్ప నిజంకావచ్చు, కాకపోవచ్చు. కాబట్టి మీరిద్దరూ కలిసి మంచి సైకాలజిస్టును కలిసి కౌన్సెలింగ్ తీసుకోండి. అవసరం అనిపిస్తే సెక్స్ సైకాలజిస్టును కలవండి. దీనితో పాటు ఇద్దరు ఒకరిని ఒకరు అర్థం చేసుకోవడానికి ప్రయత్నం చేయండి. ఓర్పుగా అతన్ని మీ దారికి తెచ్చుకోండి. ఇద్దరూ రోజు వాకింగ్, వ్యాయామాలు, యోగలాంటివి సాధన చేయడం మంచిది. అలాగే మీరు ధ్యానం చేయడం అలవర్చుకోండి. వీటితో పాటు చక్కని అభిరుచులు అలవర్చుకోవడం, స్నేహ సంబంధాలు మెరుగుపరచుకోవడం మంచిది. మసాజ్ థెరపీకూడ కొన్ని సందర్భాలలో బాగా పనిచేస్తుంది. దీంతోపాటు సానుకూల ఆలోచనలు పెంపొందించుకోవడం చాలా అవసరం. అలాగే ఒత్తిళ్ళ నిర్వహణ, ఉద్వేగనిర్వహణ పట్ల అవగాహన పెంపొందించుకోవడం మంచిది. నొప్పి వచ్చినపుడు డాక్టర్లు రాసిన మందులు వేసుకుంటూ, దాంపత్య జీవితం మెరుగుపరచుకోండి. అలాగే జీవన శైలిని మార్చుకుంటే ఈ నొప్పులు, బాధల నుంచి బయటపడవచ్చు. ❑

**వ్యధ**

# చలికాలంలో క్యారట్ హల్వా

**శీతాకాలంలో** ఏది తిన్నా వేడివేడిగా తినాలని కోరుకుంటాం. అంతేకాదు. శరీరానికి వెచ్చదనాన్ని పంచే పదార్థాలనూ మన మెనూలో చేర్చుకుంటాం. అలాంటి పదార్థాల్లో క్యారట్ హల్వా ముందుంటుందంటున్నారు ఆరోగ్య నిపుణులు. ఈ స్వీట్ తయారీలో మన వాడే నెయ్యి, పాలు, నట్స్.. వంటి పదార్థాల్లో క్యాల్షియం, ప్రొటీన్లు, ఫైబర్, ఆరోగ్యకరమైన కొవ్వులు పుష్కలంగా లభిస్తాయి. ఇవి శరీరానికి వెచ్చదనాన్ని పంచడానికి తోడ్పడతాయి. అంతేకాదు. చలి వాతావరణం కారణంగా పెరిగే బద్ధకాన్ని దూరంచేసి తక్షణ శక్తిని, ఉత్సాహాన్ని అందించే సూపర్ రెసిపీ క్యారట్ హల్వానే అంటున్నారు నిపుణులు. సాధారణంగా స్వీట్ అనగానే చక్కెరే గుర్తొస్తుంది. చాలామంది క్యారట్ హల్వా తయారుచేసే క్రమంలో చక్కెరనే ఉపయోగిస్తుంటారు కూడా! కానీ చక్కెరకు బదులుగా బెల్లంతో ఈ హల్వా తయారుచేస్తే అటు రుచి పెరగడంతోపాటు ఇటు ఆరోగ్యం కూడా రెట్టింపవుతుందంటున్నారు నిపుణులు. మరి, చక్కెరకు బదులుగా బెల్లం ఉపయోగించి క్యారట్ హల్వా ఎలా తయారుచేయాలో చూద్దాం.



**కావాల్సినవి :** క్యారట్ తురుము - కప్పు, వెన్నతోకూడిన పాలు-కప్పు, బెల్లం తురుము -పావుకప్పు, నెయ్యి- టేబుల్ స్పూన్, జీడిపప్పు, బాదంపప్పులు-,పిస్తా, కిస్‌మిస్-గుప్పెడు, యాలకుల పొడి-టీస్పూన్.

**తయారీ :** ముందుగా స్టౌపై ప్యాన్ పెట్టి నెయ్యి కరిగించుకోవాలి. ఇందులో క్యారట్ తురుము వేసి పచ్చిదనం పోయేంతవరకు వేయించుకోవాలి. అపై ఇందులో పాలు పోసి మరగనివ్వాలి. ఈ క్రమంలో మిశ్రమం అడుగంటకుండా కలుపుతూ ఉండాలి. కాస్త దగ్గరపడుతున్నప్పుడు బెల్లం పొడి వేసి ఆగా కలపాలి. బెల్లం కరిగి మిశ్రమం చిక్కబడేంత వరకు కలుపుతూనే ఉండాలి. ఆపై ఇందులో యాలకుల పొడి, నట్స్ వేసికలపాలి. ఐదు నిమిషాల తర్వాత కాస్త నెయ్యి వేసి ఒకసారి కలిపి దించేసి సర్వ్ చేసుకుంటే హెల్దీ, టేస్టీ క్యారట్ హల్వా రడీ ! ❑

ఆట



# టి20లకు కెప్టెన్‌గా హార్ధిక్ పాండ్యా

**న్యూఢిల్లీ:** టీ20ల్లో టీమిండియాకు కొత్తకెప్టెన్ రాక ఖాయం అయింది. త్వరలోనే హార్ధిక్ పాండ్యను కెప్టెన్‌గా అధికారికంగా ప్రకటించనున్నారు. బిసిసిఐ పెద్దలు రోహిత్‌శర్మకు ఈ సమాచారం కూడా చేరవేసినట్లు తెలుస్తోంది. బోర్డులో సీనియర్ సభ్యుడు ఒకరు హార్ధిక్‌కు టి20 పగ్గాలు అప్పగించే విషయమై అధికారికంగా రోహిత్‌తోమాట్లాడారని బిసిసిఐ వర్గాలు చెపుతున్నాయి. పొట్టిఫార్మాట్‌లో పాండ్యకు కెప్టెన్సీ కట్టబెట్టే ఆలోచనపట్ల రోహిత్‌కు ఎలాంటి అభ్యంతరాలు లేవని కూడా బిసిసిఐ అధికారి చెప్పినట్లు స్పోర్ట్స్ పత్రిక కథనం ఒకటి వెలుగులోకి వచ్చింది. వన్డేలు, టెస్టుల్లో కెప్టెన్‌గా రోహిత్‌కొనసాగుతాడని బిసిసిఐ వర్గాలు వెల్లడించినట్లు ఆపత్రికి వెల్లడించింది. నూటన ఎంపిక కమిటీ నియామకం తర్వాత హార్ధిక్‌కు టి20 కెప్టెన్సీ అప్పగిస్తున్నట్లు అధికారికంగాప్రకటిస్తారని బిసిసిఐ వర్గాలేతెలిపాయి. శ్రీలంక సిరీస్‌కు ముందే ఈప్రకటన ఉంటుందని సమాచారం. 2023 వన్డే వరల్డ్‌కప్‌వరకూ రోహిత్‌శర్మ వన్డే కెప్టెన్‌గా కొనసాగుతాడు. ఈ వరల్డ్‌కప్ సైకిల్‌ముగిసేంతవరకూ టెస్టుల్లోకూడా రోహిత్ టీమిండియాకు సారథ్యం వహిస్తాడు. జట్టుకోసం ఇంకా చాలాచేయగల సత్తా రోహిత్‌శర్మకు ఉన్నప్పటికీ ఆతడిపై భారం పెరుగుతుంది.

వయసును దృష్టిలోఉంచుకుని ఈనిర్ణయం తీసుకున్నారని బిసిసిఐ అంతర్గత సమాచారం. 2024 టి20 ప్రపంచకప్‌కోసం ఇప్పటినుంచే సన్నద్ధం కావాలని సంస్థ భావిస్తోంది. కెప్టెన్సీ రోల్‌కు హార్ధిక్ సరైన ఎంపిక అని బోర్డు భావిస్తోంది. కొత్త సెలక్షన్ కమిటీ ఎన్నికయ్యాక నియామకం ప్రకటిస్తుందని అంచనా. టి20 ప్రపంచప్‌లో భారత్ ఫైనల్‌కు చేరలేకపోవడాన్ని బిసిసిఐ సీరియస్‌గా తీసుకుంది. కప్ గెలిచే జట్టును ప్రక్షాళన చేయాలిందేనని భావనతో ఉంది. ముందుగా సెలక్షన్ కమిటీపై వేటువేసింది. మూడుఫార్మాట్లకు ఒకే కెప్టెన్ అనే నిర్ణయానికి కట్టుబడిన బిసిసిఐ ఫార్మాట్ల వారీగా కెప్టెన్లను నియమించేందుకు సిద్ధం అయింది. కెప్టెన్లపై భారం తగ్గించేందుకే ఈ నిర్ణయం తీసుకుంది. హార్ధిక్ పాండ్యను టి20ల్లో కెప్టెన్‌గాప్రకటిస్తే టీమిండియా చరిత్రలో ఇద్దరుకెప్టెన్లు అధికారికంగా ఉండటం ఇదే తొలిసారి అవుతుంది. టి20లకు ప్రత్యేక కెప్టెన్‌ను నియమించడంతోపాటు ధోనీకి డైరెక్టర్‌పదవిని అప్పగించి ఆఫార్మాట్‌పూర్తిబాధ్యతలను అప్పగిస్తారని ప్రచారం.

## బంగ్లా టెస్ట్‌సిరీస్‌కు సూర్యకుమార్!

**న్యూఢిల్లీ:** న్యూజిలాండ్ వన్డేసిరీస్‌ముగిసాక టీమిండియా బంగ్లాదేశ్‌పర్యటనకు వెళుతోంది. బంగ్లాతోమూడు వన్డేలు, రెండు టెస్టులకు ప్లాన్‌చేసింది. వచ్చేనెల నాలుగు, ఏడు, పదితేదీల్లో 3వన్డేలుజరుగుతాయి. డిసెంబరు14న తొలి



టెస్టు, 22వ తేదీ రెండోటెస్టుజరుగుతుంది. ఆల్‌రౌండర్ రవీంద్రజడేజాను బంగ్లా టెస్ట్‌సిరీస్‌కు ఎంపికచేసారు. అయితే ఆనాటిక ఇజడేజాపూర్తిఫిట్‌నెస్ సాధిస్తాడా అన్న డౌట్ లేకపోలేదు. ఆఫ్‌స్పిన్నర్ రవిచంద్రన్ అశ్విన్, ఎడమచేతివాటం స్పిన్నర్ అక్షర్‌ఫటేల్; లెఫ్ట్‌ఆర్మ్ రిస్ట్ స్పిన్నర్ కల్దీప్‌యాదవ్‌లరూపంలో భారత్‌ముందు మూడు స్పిన్ ఆప్షన్లు ఉన్నాయి.నాలుగో స్పిన్నర్ కావాలనుకుంటే సౌరభ్ కుమార్‌ను ఆడించేఛాన్స్ ఉంది. ఇపుడు టి20ల్లో మంచి ఫామ్‌లో ఉన్న సూర్యకుమార్‌ను బంగ్లా టెస్టుసిరీస్‌కు ఆడించేందుకు బిసిసిఐ నిర్ణయించింది. సూర్యకుమార్ కూడా టెస్టు క్రికెట్‌కోరికను వెల్లడించాడు. సూర్యకుమార్‌కు టెస్టుజట్టులో స్థానం వస్తేటెస్టుక్రికెట్‌ను కూడా సూర్యకుమార్ తనకు అనుగుణంగా మలుచుకుని రాణిస్తాడని క్రికెట్ ఫాన్స్ చెపుతున్నారు.




## నోటికి చేతులు అడ్డుపెట్టి జర్మనీ ప్లేయర్ల నిరసన

**దోహా:** ఫిఫా వరల్డ్‌కప్‌పోటీల్లో జర్మనీ జట్టుసభ్యులు అనుసరించిన తీరు ఇపుడు ఆసక్తిగా మారింది. జట్టుప్యేలర్లు మొత్తం తమ చేతులతో నోళ్లమూసుకుని ఫోటోలకు ఫోజులిచ్చారు. ఫిఫా విధించిన నిబంధనలు, ఆతిథ్యదేశం ప్రవేశపెట్టిన నిబంధనలకు నిరసన తెలుపుతూ ఈచర్యలకు దిగారు.

బుధవారం నాటి గేమ్‌కు ముందే 11 మంది ప్లేయర్లు తమ నోటిని చేతులతో మూసుకుని ఫోజులిచ్చారు. జర్మనీ జపాన్‌తో తలపడాల్సి ఉంది. చేతి బాండ్లను వినియోగించడానికి వీలులేదని ఖతార్ ఆంక్షలు విధించడంపై నిరసన తెలిపారు. వన్‌లవ్ ఆర్మ్ బాండ్స్ ధరించినపక్షంలో వారిపై జరిమానా విధిస్తామని ఫిఫా ఆతిథ్యదేశం ఏడు యూరోపియన్ దేశాలను హెచ్చరించింది. ఈచేతి బాండ్ల సమ్మిళితశక్తి, భిన్నత్వంలో ఏకత్వానికి నిదర్శనమని ఏడుజట్ల కెప్టెన్లు వాదిస్తున్నారు. అయితే వారు మాత్రం చేతిబాండ్లను ధరిస్తామని స్పష్టంచేస్తున్నారు.

ఖతార్‌లో మానవహక్కుల రికార్డు, చట్టాలు, స్వలింగసంపర్కులపట్ల నేరపూరిత చర్యలు చేపట్టడంపై ఇపుడు సర్వత్రా చర్చజరుగుతోంది. బుధవారం మ్యాచ్‌కు ప్రారంభం ముందే సాకర్ బాడీ ఫిఫా కెప్టెన్ చేతిబాండ్‌ను ధరించి ఉండటాన్ని హెచ్చరించింది. జర్మనీకోచ్ హాన్సీ ఫ్లిక్, సాకర్ సమాఖ్య అధ్యక్షుడు బెర్న్ న్యూడ్రాఫ్‌లు ఫిఫా నిర్ణయంపై తీవ్రనిరసన వ్యక్తంచేసారు.



## స్టేడియంలో చెత్తను ఏరిపారేసిన జపాన్‌ఫాన్స్

### ఫిఫా ఆతిథ్యదేశంలో జపనీయులకు ప్రశంసలు

**దోహా:** ఖతార్ వేదికగాజరుగుతున్న ఫిఫా ప్రపంచకప్ టోర్నీలో జపాన్ ఫ్యాన్స్ తమ పనితో అందరినీ ఆకర్షించారు. చెత్తగాళ్ల చెంప చెళ్లుమనిపించారు. పరిశుభ్రతకు ఎక్కువ ప్రాధాన్యం ఇచ్చే జపానీయులు ఫిఫా ప్రపంచకప్‌లోభాగంగా ఖతార్ ఈక్వెడార్ మ్యాచ్‌జరిగినతర్వాత చిందరవందరగా చెత్తతో నిండిన స్టేడియం చూసి తట్టుకోలేకపోయారు.

తమపనికాకపోయినా చెత్తను ఏరిశుభ్రంచేసారు. ఫిఫాప్రారంభం అయిన 20వతేదీ వేడుకలు ముగిసాక ఖతార్ ఈక్వెడార్‌మ్యాచ్‌జరిగింది. ఫ్యాన్స్ రచ్చరచ్చచేసారు. తినుబండారాలు, కూల్‌డ్రింక్స్ వాటర్‌బాటిళ్లు చెత్తడబ్బాల్లో వేయకుండా అక్కడేపడేసారు. దాంతో జపాన్‌కు చెందిన ఫుట్‌బాల్‌ఫ్యాన్స్ కొంతమంది స్టేడియంలో కలియతిరుగుతూ ఇతర దేశాల ఫ్యాన్స్ పడేసిన చెత్త నంతా సంచుల్లోకి ఎత్తుతూ కనిపించారు. ఖతార్‌లోని యూట్యూబర్ ఈ దృశ్యాలను తన సోషల్‌మీడియాలో పంచాడు. తమ దేశం కాకపోయినా చూడటానికి వచ్చినసజపనీయులు తమచుట్టూపరిసరాలను శుభ్రంచేయడంపట్ల ఖతార్‌వాసులు కూడా వేనోళ్లప్రశంసించారు. జపాన్‌లో చాక్లెట్‌తిన్నా పేపరు జేబులో పెట్టుకుని చెత్తడబ్బా కనిపిస్తే అందులో వేస్తారు. అదే మనదేశంలో ఏంచేస్తారో ప్రత్యేకించి చెప్పనవసరం లేదు.

## మార్టిన్ గప్తిల్‌ను రిలీజ్‌చేసిన కివీస్ క్రికెట్ బోర్డు!

**వెల్లింగ్టన్:** కివీస్ సీనియర్ ఆటగాడు మార్టిన్ గప్తిల్‌ను న్యూజిలాండ్‌క్రికెట్‌బోర్డు సెంట్రల్ కాంట్రాక్టునుంచి విడుదలచేసింది. 36ఏళ్ల గప్తిలక్ష్ తనను కాంట్రాక్టునుంచి తప్పించాలని గతంలోనే కోరడంతో ఈనిర్ణయం తీసుకున్నట్లు బోర్డుప్రకటించింది. సెంట్రల్ కాంట్రాక్టునుంచి తప్పుకోవడంతో గప్తిల్ ఇకపై ఐపిఎల్ వంటి టోర్నీల్లో



ప్రపంచంలో ఎక్కడైనా ఆడేందుకు వీలు కలుగుతోంది. గప్తిల్ అభ్యర్థనను సమ్మతించడంతోపాటు వెంటనే విడుదలచేసామని న్యూజిలాండ్‌క్రికెట్‌బోర్డు ప్రకటించింది. కివీస్ తరపున టి20ల్లో ఎక్కువ పరుగులుచేసిన ఆటగాడిగా గుర్తింపు పొందిన గప్తిల్ వన్డేల్లో కివీస్‌తరపున మూడో గరిష్ఠ స్కోరరుగా నిలిచాడు. ఇటీవల ముగిసిన టి20 ప్రపంచకప్‌జట్టులో గప్తిల్‌సభ్యుడిగా ఉన్నప్పటికీ ఒక్క మ్యాచ్‌లోకూడా ఆతడికి ఆడే అవకాశం లభించలేదు. గప్తిల్ బదులు టాప్ ఆర్డర్‌లో ఫిన్ అలెన్‌ను ఆడించేందుకు మేనేజ్‌మెంట్ ఆసక్తిచూపించింది. ప్రస్తుతం భారత్‌తోజరుగుతున్న సిరీస్‌కు గప్తిల్‌ను కివీస్‌బోర్డు ఎంపికచేయలేదు. కివీస్‌బోర్డును కాంట్రాక్టునుంచి విడుదలచేయాలనికోరడం ఈ ఏడాదిలో ఇది మూడోసారి. ట్రెంట్ బౌల్ట్, కాలిన్ డి గ్రాండ్‌హోం సైతం ఇదే విధంగా కోరారు. కాంట్రాక్టునుంచి విడుదలయినా తాను టి20లనుంచి రిటైర్‌కావడంలేదని, అందుబాటులో ఉంటే ఎంపికకకు పరిగణనలోనికి తసీఉకోవాలని కోరుతున్నట్లు గప్తిల్ తెలిపాడు. గప్తిల్‌స్థానంలో ఎవరిని తీసుకునేది తర్వాతప్రకటిస్తామని న్యూజిలాండ్ బోర్డుప్రకటించింది. మార్టిన్ మాకు అద్భుతబ్యాట్స్‌మాన్ అని వేరే అవకాశాలు అన్వేషించాలనుకుంటున్నపుడు అడ్డుకోవాలని భావించడంలేదని, కివీస్‌క్రికెట్‌చీఫ్ ఎగ్జిక్యూటివ్ డేవిడ్ వైట్ అన్నాడు. గప్తిల్‌నిర్ణయాన్ని గౌరవిస్తామని తెలిపాడు.

## మాంచెస్టర్ యునైటెడ్‌కు రొనాల్డో గుడ్‌బై



**దోహా:** క్రిస్టియానో రొనాల్డో ఇపుడు తాను ప్రాతినిధ్యం వహిస్తున్న మాంచెస్టర్ యునైటెడ్‌నుంచి తక్షణమే వైదొలిగాడు. ఇపుడు తదుపరి చర్యలేమిటన్న అంశంపైపే సాకర్ ఫాన్స్‌లో ఉత్కంఠగా ఉంది. పోర్చుగల్ స్టార్ తన కాంట్రాక్టును మాంచెస్టర్‌తో ముగిసినట్లు వెల్లడించారు. 37 ఏళ్ల రొనాల్డో ఇప్పటికీ తన సమర్థతను శక్తి సామర్థ్యాలను నిరూపించుకోగలనని చెపుతున్నాడు. రొనాల్డోకు మాంచెస్టర్ క్లబ్‌నుంచి వారానికి 5.94 లక్షల డాలర్లు ఫీజురూపంలో అందేది. ఇపుడు చాంపియన్స్ లీగ్ క్లబ్‌కు సంతకంచేసేందుకు రొనాల్డో ఆసక్తితోఉన్నట్లు తెలుస్తోంది.యునైటెడ్ క్లబ్‌మేనేజర్ ఎరిక్ టెన్ హాగ్,క్లబ్ యాజమాన్యంపై ఇటీవలే రొనాల్డో విమర్శలు చేసాడు. ఇంచుమించు 50 లక్షలమంది ఇన్‌స్టా ఫాలోవర్లు ఉన్న రొనాల్డో ఎక్కువగా ఇతర ఆఫర్లు వస్తున్నా చాంపియన్స్ లీగ్ క్లబ్‌తరపునే ఆడేందుకు ఆసక్తితో ఉన్నట్లు తెలుస్తోంది.

# వాణిజ్యం

# హెచ్‌పిలోనూ ఉద్యోగుల కోత

**న్యూఢిల్లీ, నవంబరు 23:** ప్రస్తుతం ఉన్న వ్యాపార వాతావరణంలో ఎదురవుతున్న సవాళ్లకు ఉద్యోగుల తొలగింపే ఏకైక సమాధానం అన్నట్లుగా కంపెనీలు వ్యవహరిస్తున్నాయి. ఈ క్రమంలో ఒకటి తర్వాత మరొక కంపెనీ తన ఉద్యోగుల తొలగింపు ప్రణాళికలను ప్రారంభించాయి. తాజాగా ఇందులో కంప్యూటర్ల తయారీ కంపెనీ హెచ్‌పి కూడా చేరిపోయింది. హెచ్‌పి ఇది చిన్నప్పటి నుంచి మనలో చాలా మందికి పరిచయం ఉన్న కంప్యూటర్ల తయారీ సంస్థ. ప్రపంచవ్యాప్తంగా విస్తరించిన దీని వ్యాపారాన్ని కూడా ప్రస్తుత మాంద్యం అతలాకుతలం చేస్తోంది. దీంతో ఫేస్‌బుక్, అమెజాన్, ట్విట్టర్ వంటి దిగ్గజాల తర్వాత హ్యూలెట్ ప్యాకర్డ్ ఉద్యోగుల తొలగింపునకు సిద్ధమైంది. తన ప్లాన్‌లో భాగంగా కంపెనీ సుమారు 6వేల మందిని తొలగించేందుకు సిద్ధంగా ఉంది. మాంద్యం ఆవరించిన వేళ చాలా మంది ప్రజలు కొత్త వస్తువులను కొనేందుకు విముఖత చూపుతున్నారు. దీంతో పర్సనల్ కంప్యూటర్లకు




భారీగా డిమాండ్ తగ్గింది. ఇది కంపెనీ ఆదాయం, లాభదాయకతలపై పెద్ద ప్రభావాన్నిచూపింది. రానున్న మూడేళ్లలో మొత్తంగా 10శాతం ఉద్యోగులను తొలగించాలని హెచ్‌పి యాజమాన్యం నిర్ణయంతీసుకుంది. గతంలో అమెరికాకు చెందిన చిప్ మేకర్ ఇంటెల్ కూడా ఇదే కారణంతో ఉద్యోగుల తొలగింపును ప్రకటించింది. ప్రస్తుతం కంపెనీకి ప్రపంచ వ్యాప్తంగా ఉన్న 61 వేల మందిలో 10 శాతం ఉద్యోగులను తొలగించాలని నిర్ణయించినట్లు కంపెనీ సిఇఒ ఎన్రిక్ లోర్స్ వెల్లడించారు. కంపెనీ పునర్వ్యవస్థీకరణ ఖర్చులు మొత్తం ఒక బిలియన్ డాలర్లుగా అంచనా వేసినట్లు చెప్పారు. ఆ ఖర్చుల్లో దాదాపు 60శాతం కొత్త ఆర్థిక సంవత్సరంలో 2023లో తగ్గతాయని వెల్లడించారు. ఈ ప్రణాళిక 2025 ఆర్థిక సంవత్సరం చివరినాటికి యేడాదికి 1.4బిలియన్ డాలర్లకు ఆదా చేస్తుందని స్పష్టం చేశారు. ప్రస్తుతంమూడవత్రైమాసికంలోప్రపంచ పిసి షిప్‌మెంట్‌లలో దాదాపు 20శాతం క్షీణత నమోదైందన్నారు.

## లాభాల్లో ముగిసిన స్టాక్ మార్కెట్లు

**ముంబై, నవంబరు 23:** దేశీయ స్టాక్ మార్కెట్లు బుధవారం లాభాల్లో ముగిసాయి. దీంతో వరుసగా రెండోరోజూ లాభాలు నమోదు చేసినట్లయింది. అయితే చివరి అరగంటలో అమ్మకాలు జోరందుకున్నాయి. దీంతో సూచీలు స్వల్ప లాభాలతో సరిపెట్టుకున్నాయి. త్వరలో ఫెడ్ నిర్ణయాలు వెలువడనున్న నేపథ్యంలో ఇన్వెస్టర్లు అప్రమత్తంగా వ్యవహరించారు. అయితే దేశీయంగా ఎలాంటి ప్రతికూల సంకేతాలు లేకపోవడంతో ఎట్టకేలకు సూచీలు లాభాలను నిలబెట్టుకోగలిగాయి. ఈ పరిణామాల నేపథ్యంలో చివరికి సెన్సెక్స్ 91.62 పాయింట్లు పెరిగి 61,510.58 పాయింట్ల వద్ద నిలిచింది. నిఫ్టీ కూడా 23.05 పాయింట్లు పెరిగి 18,267.25 పాయింట్ల వద్ద




నిలిచింది. ఎస్‌బిఐ, బజాజ్ ఫైనాన్స్, డాక్టర్ రెడ్డీస్, కోటక్ మహీంద్రా బ్యాంకు, సన్‌ఫార్మా, మారుతి సుజుకి, ఎన్‌టిపిసి, యాక్సిస్ బ్యాంకు, మహీంద్రా అండ్ మహీంద్రా, ఐసిఐసిఐ బ్యాంకు వంటి షేర్లు లాభాల్లో ముగిసాయి. పవర్‌గ్రిడ్ కార్పొరేషన్, టెక్ మహీంద్రా, భారతీ ఎయిర్‌టెల్, అల్ట్రాటెక్ సిమెంట్స్, హిందుస్థాన్ యూనిలీవర్, బజాజ్ ఫిన్‌సర్వ్, ఎల్‌అండ్‌టి, నెస్లే ఇండియా, రిలయన్స్ ఇండస్ట్రీస్, టిసిఎస్ వంటి షేర్లు నష్టాల్లో ముగిసాయి. కెపిఐటి షేరు బుధవారం 6.38 శాతం పెరిగి రూ.727 వద్ద ముగిసింది. డెలివరీ స్టాక్స్ వరుసగా ఆరో రోజూ నష్టాల్లోనే కొనసాగాయి. ఇంట్రాడేలో 5.3శాతం క్షీణించి రూ.317 వద్ద యేడాది కనిష్టానికి చేరింది. డాలరుతో మారకంలో రూపాయి విలువ రూ.81.81 వద్ద స్థిరపడింది.

## వేలానికి ల్యాంకో అమర్‌కంటక్ పవర్


**ముంబై, నవంబరు 23:** అప్పుల్లో కూరుకుపోయిన ల్యాంకో అమర్ కంటక్ పవర్ అమ్మకానికి సిద్ధమైంది. దీనిని వేలం పాటలో దక్కించుకునేందుకు రెండు ప్రధాన దిగ్గజ కంపెనీలు పోటీ పడనున్నాయి. దేశంలోని ఇద్దరు ధనవంతులైన గౌతమ్ అదానీ, ముఖేష్ అంబానీ ముఖాముఖి పోటీలో ఉన్నారు. కేంద్ర ప్రభుత్వ నిర్వహణలోని పవర్ ఫైనాన్స్ కార్పొరేషన్ (పిఎఫ్‌సి) కూడా ఆర్ఇసి లిమిటెడ్ భాగస్వామ్యంతో వేలంలో నిలబడింది. ప్రస్తుతం ముఖేష్ అంబానీ నేతృత్వంలోని రిలయన్స్ ఇండస్ట్రీస్ ఈ బొగ్గు ఆధారిత పవర్ ప్రాజెక్ట్ కొనుగోలు రేసులో ముందంజలో ఉన్నట్లు తెలుస్తోంది. దీని కోసం కంపెనీ ముందస్తుగా ఆఫర్ చేసింది. రిలయన్స్ ఈ బిడ్‌ను గెలిస్తే, దీని ద్వారా కంపెనీ తొలిసారిగా బొగ్గు ఆధారిత విద్యుత్ ఉత్పత్తిలోకి ప్రవేశిస్తుంది. నవంబరు 25న జరుగనున్న వేలంలో రిలయన్స్ ఇండస్ట్రీస్ లిమిటెడ్, అదాని పవర్ తలపడనున్నాయి. దేశంలోని రెండు అతిపెద్ద కార్పొరేట్ సంస్థలు ఒకరిపై ఒకరు నేరుగా పోటీపడడం ఇదే తొలిసారి. పవర్ ఫైనాన్స్ కార్ప్, రిలయన్స్ లిమిటెడ్ కన్సార్టియం కూడా ఈ బిడ్ ప్రక్రియలో పాల్గొంటుంది. ఈ బిడ్‌ను ఆర్ఐఎల్ దక్కించుకుంటే కంపెనీ తొలిసారిగా థర్మల్ విద్యుత్ రంగంలోకి ప్రవేశిస్తుంది. రిజల్యూషన్ ప్లాన్ సమర్పణలో మొదటి రౌండ్‌లో ఆర్ఐఎల్ అత్యధిక బిడ్డర్‌గా నిలవగా, రెండో రౌండ్‌లో అదానీ పవర్ అగ్రస్థానంలో ఉందని నివేదికలో నిపుణులు తెలిపారు. పిఎఫ్‌సి- ఆర్ఇసి కన్సార్టియం రెండు రౌండ్లలో మూడవ స్థానం లో ఉంది.




రెండో రౌండ్‌లో అదానీ రూ.2,950 కోట్లను బిడ్ చేసింది. అందులో 1800 కోట్ల రూపాయలు అడ్వాన్స్ పేమెంట్, మిగిలిన 1150 కోట్ల రూపాయలు ఐదేళ్లలో ఇవ్వనున్నారు. రిలయన్స్ రూ.2వేల కోట్లు ముందస్తు చెల్లింపు ప్రణాళికను రూపొందించింది. అయితే పిఎఫ్‌సి 10-12 సంవత్సరాలలో 3,870 కోట్ల రూపాయలు చెల్లించడానికి ఆఫర్ చేసింది. నవంబరు 25న నిర్వహించనున్న వేలానికి అత్యధిక ధర పలికిన అదానీ పవర్ ఆఫర్ చేసిన 2,950 కోట్ల రూపాయలు బేస్ ధర. ఐదు రోజుల పాటు జరిగిన 51వ కమిటీ ఆఫ్ క్రెడిటర్స్ సమావేశంలో వేలం పాటను నిర్వహించాలని నిర్ణయించారు. దీనిపై ఇప్పటి వరకు ఆర్ఐఎల్, అదానీ, పిఎఫ్‌సి నుంచి ఎలాంటి అధికారిక ప్రకటన వెలువడలేదు.

## ఐనాక్స్ గ్రీన్ లిస్టింగ్

**ముంబై, నవంబరు 23:** విండ్ పవర్ ఆపరేషన్ అండ్ మెయింటెనెన్స్ సర్వీస్ ప్రొవైడర్ అయిన ఐనాక్స్ గ్రీన్ ఎనర్జీ సర్వీసెస్ ఐపిఒ బుధవారం మార్కెట్లో లిస్టయింది. అయితే లిస్టింగ్ సమయంలో ఈ ఐపిఒ ఇష్యూ ధర కంటే తక్కువ ధరకు అంటే డిస్కౌంట్‌కు ఎక్ఛేంజీల్లోకి అరంగేట్రం చేసింది. ఎన్ఎస్ఇలో ఈస్టాక్ దాదాపు 8శాతం తగ్గింపుతో అంటే రూ.60.5, బిఎస్ఇలో దాదాపు రూ.60కి లిస్టయింది. స్టాక్ వాస్తవ ఇష్యూ బ్యాండ్ ధర రూ.61-65గా ఉంది. నవంబరు 11న ప్రారంభమైన ఈ ఐపిఒ ద్వారా కంపెనీ దాదాపు రూ.740కోట్లను సమీకరించింది. మార్కెట్లో స్టాక్ ఫ్లాట్‌గా లిస్టయింది. పునరుత్పాదక ఇంధన తయారీ రంగంలోని ఈ కంపెనీ ఐపిఒకు ఇన్వెస్టర్ల నుంచి మ్యూట్ రెస్పాన్స్ వచ్చిందని మార్కెట్ వర్గాలు అభిప్రాయపడుతున్నాయి.



అందుకే ఐపిఒ కేవలం 1.55 రెట్లు సబ్‌స్క్రైబ్ చేయబడింది. ఇదే క్రమంలో నాన్-ఇన్‌స్టిట్యూషనల్ ఇన్వెస్టర్లకు కేటాయించిన భాగం కేవలం 50 శాతం మాత్రమే సబ్‌స్క్రైబ్ చేయబడింది. రిటైల్ వ్యక్తిగత పెట్టుబడిదారులు 4.7 రెట్లుసబ్‌స్క్రైబ్ చేశారు. ఇష్యూలో రూ.370 కోట్ల విలువైన తాజా ఈక్విటీ విక్రయం మరియు దాని మాతృ సంస్థ ఐనాక్స్ విండ్ నుంచి అదే మొత్తంలో అమ్మకానికి ఆఫర్ ఉంది.

## వేదాంత మధ్యంతర డివిడెండ్ రూ.17.50

**న్యూఢిల్లీ, నవంబరు 23:** మైనింగ్ కంపెనీ వేదాంత లిమిటెడ్ మరోసారి భారీ డివిడెండ్‌ను వాటాదారులకు ప్రకటించింది. ఒక్కో షేరుకు రూ.17.50 చొప్పున 2022-23 సంవత్సరానికి మూడో మధ్యంతర డివిడెండ్ ఇవ్వాలని బోర్డు సమావేశంలో నిర్ణయించింది. ఈరూపంలో కంపెనీ రూ.6,505 కోట్లను చెల్లించనుంది. సెప్టెంబర్ 30 నాటికి కంపెనీ స్థూల రుణ భారం రూ.58,597కోట్లుగా ఉంది. రుణాలు తీర్చడానికి బదులు వాటాదారులకు భారీ మొత్తంలో డివిడెండ్ ఇవ్వడానికి కంపెనీ ప్రాధాన్యం ఇచ్చింది. ఎందుకంటే కంపెనీలో ప్రమోటర్లకు పెద్ద మొత్తంలో వాటా ఉంది. దీంతో డివిడెండ్ రూపంలో



ప్రమోటర్లకు పెద్దమొత్తంలో నిధులు సమకూరనున్నాయి. డివిడెండ్ చెల్లింపునకు రికార్డ్ తేదీగా నవంబరు 30ని ప్రకటించింది. వేదాంత లిమిటెడ్ ప్రస్తుత ఆర్థిక సంవత్సరానికి మొదటి మధ్యంతర డివిడెండ్ కింద రూ.31.50, రెండో మధ్యంతర డివిడెండ్ కింద రూ.19.50 చొప్పున ఇచ్చింది. ఈ మొత్తం కలిపి చూస్తే యేడాది కాలంలో 68.50 రూపాయల వరకు డివిడెండ్ కింద ఇచ్చింది.

## చైనా ఫాక్స్‌కాన్ ప్లాంట్‌లో ఉద్రిక్తత !

**బీజింగ్, నవంబరు 23:** చైనాలో కరోనా మరోసారి విజృంభిస్తోంది. రోజుకి దాదాపు 20వేలకుపైగా కేసులు నమోదవుతున్నట్లు అంతర్జాతీయంగా తెలిసింది. తాజాగా ఆపిల్ ప్రధాన తయారీ భాగస్వామి అయిన ఫాక్‌కాన్‌కు చెందిన యూనిట్లలో కార్మికులు బయటకు వెళ్లేందుకు ప్రయత్నించినట్లు సోషల్ మీడియాలో ప్రత్యక్షమవుతున్న విడియోలను ఉటంకిస్తూ బ్లూమ్‌బర్గ్‌తో పాటు పలు అంతర్జాతీయ మీడియా సంస్థలు పేర్కొన్నాయి. వీరిని నిలువరించేందుకు ప్రయత్నించిన సెక్యూరిటీ సిబ్బందితో వారు ఘర్షణకు దిగినట్లు తెలిసింది. దీంతో జెంగ్‌ఝౌలోని ఫాక్స్‌కాన్ ప్లాంట్‌లో ఉద్రిక్తత వాతావరణం నెలకొన్నట్లు తెలుస్తోంది. పరిస్థితిని




అదుపులోకి తెచ్చేందుకు నిరసనకారులపై బాష్పవాయువు కూడా ప్రయోగించినట్లు సోషల్ మీడియాతో విడియోలు చక్కర్లు కొడుతున్నాయి. తాత్కాలికంగా ఏర్పాటు చేసిన తమ వసతి గృహాల నుంచి బుధవారం వేకువజామున కార్మికులు ఒక్కసారిగా బయటకు వచ్చి నిరసనలు ప్రారంభించినట్లు తెలుస్తోంది. తప్పించుకొని పారిపోయేందుకు ప్రయత్నిస్తున్న కొంతమంది కార్మికులపై సెక్యూరిటీ సిబ్బంది చేయిచేసుకుంటున్న విడియోలు దర్శనమిస్తున్నాయి. అయితే ఈ విడియోలను ధ్రువీకరించడానికి ఎలాంటి అధికారిక ఆధారాలు లేకపోవడం విశేషం. దాదాపు నెలన్నర క్రితం కొవిడ్ లాక్‌డౌన్లకు భయపడి అనేక మంది సిబ్బంది జెంగ్‌ఝౌ ప్లాంట్ నుంచి పారిపోయినట్లు వార్తలు వచ్చిన విషయం విదితమే. ఈ ప్లాంటులో దాదాపు రెండు లక్షలకుపైగా కార్మికులు పనిచేస్తున్నారు. వీరిలో లక్ష మంది బయటకు వెళ్లిపోవడంతో కంపెనీ భారీ ఎత్తున కొత్త సిబ్బందిని నియమించుకుంది.

## డాక్టర్ రెడ్డీస్‌పై అమెరికాలో దావా

**వాషింగ్టన్, నవంబరు 23:** రెవ్‌లిమిడ్ ఔషధానికి సంబంధించి డాక్టర్ రెడ్డీస్ ల్యాబోరేటరీస్ (డిఆర్ఎల్)తో పాటు సెల్‌జీన్, బ్రిస్టల్ మయర్స్ స్క్విబ్ తదితర దేశీయ జనరిక్ ఔషధ కంపెనీలపై అమెరికాలో యాంటీ-ట్రస్ట్ దావా దాఖలైంది. రెవ్‌లిమిడ్ పేటెంట్ వివాద పరిష్కార విషయంలో ఆయా సంస్థలు వ్యవహరించిన తీరును తప్పుబడుతూ నవంబరు 18న ఈ దావా దాఖలైనట్లు డిఆర్ఎల్ వెల్లడించింది. తమపై ఆరోపణల్లో ఎలాంటి పస లేదని, లిటిగేషన్‌ను దీటుగా ఎదుర్కొంటామని డిఆర్ఎల్ స్పష్టం చేసింది.

Printed and Published by Gireesh Sanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., at D.No. 396, Lower Tankbund, Hyderabad - 500 080 Phone : 2764 4999. Fax: 040-27642512, RNI No. 62142/95, Editor : *Damerla Sai Baba, *Responsible for selection of News under the PRB Act. Regd.: No.HSD/337/21-22 Air Surcharge: Delhi : 40 Ps.